18-5Pg1exHMNWJQE.qxd:18-5Pg1exHMNWJQE.qxd 01/01/01 8:03 AM Page 1


సాహితి
గత వారం పుస్తకాలపై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు

: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-5-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 106 పేజీలు: 12 వెల: 8.00


తుర్కియే యాపిల్స్ బ్యాన్ చేయండి

ముంబయి ఎయిర్‌పోర్టులో ఇద్దరు ఉగ్రవాదుల అరెస్టు

9లో



పిఎస్ఎల్‌వి-సి61 రాకెట్

## రక్షణ ఉపగ్రహం నేడే నింగిలోకి

### ఉదయం 5.59 గం.కే ముహూర్తం

### షార్‌లో పర్యటిస్తున్న కేంద్రపార్లమెంటరీ బృందం సభ్యులు

**శ్రీహరికోట (తడ), మే 17 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ఆదివారం ఉదయం 5.59 గంటలకు రక్షణ ఉపగ్రహాన్ని పిఎస్ ఎల్‌వి-సి61 రాకెట్ నింగికి మోసుకెళ్ల నుంది. ఇందుకు సంబంధించి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్ వి.నారాయణన్‌తో పాటు సీనియర్ శాస్త్రవే త్తలు, షార్ అధికారులు ఏర్పాట్లు చేస్తు న్నారు. శనివారం ఉదయం 7.59 గంట లకు కౌంట్‌డౌన్ ప్రారంభించారు. రెండు, నాలుగవ దశలలో ఘన ఇంధనం నిం పడం కాకుండా రాకెట్‌లోని అన్ని ఎలక్ట్రి కల్, ఎలక్ట్రానిక్స్ పనితీరును కౌంట్‌డౌన్‌లో ఎప్పటికప్పుడు తెలుసుకుంటు న్నారు. శ్రీహరికోట మొదటి ప్రయో గ వేదిక నుంచి ఈ రాకెట్ నింగికి >>2

# ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు

### స్వాతంత్ర్య దినోత్సవ కానుక ప్రకటించిన సిఎం చంద్రబాబు

### ఆగస్టు నాటికి చెత్తలేని పరిశుభ్ర రాష్ట్రంగా ఎపి

### హరిత ఇంధన కేంద్రంగా సీమను తయారు చేస్తాం

### కర్నూలు స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి



శనివారం కర్నూలులో జరిగిన సభకు హాజరైన ప్రజానీకం



శనివారం కర్నూలు సభలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

**కర్నూలు, మే 17, ప్రభాతవార్త :** స్వచ్ఛాంధ్ర లక్ష్య య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పర్యావరణ పరిరక్షణకు కలిసికట్టుగా కృషి చేయాలని సీఎం చంద్రబాబు పిలుపు నిచ్చారు. తెలుగుదేశం హయాంలో రాయల సీమలో ఫ్యాక్షనిజాన్ని కూకటివేళ్లతో పెక లించివేశామని, భవిష్యత్తులోనూ సీమ గడ్డపై ఫ్యాక్షన్ మాట వినబడనివ్వమని స్పష్టం చేశారు. సీమకు పరిశ్రమలు తెచ్చి పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, హరిత ఇంధన కేంద్రంగా సీమను తయారుచేస్తామని అన్నారు. ఆగస్టు 15 నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. కర్నూలు నగరంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం పెట్టాను. పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరం. మన ఇల్లు, పరిసరాలు శుభ్రం చేసు కోవాలి. పల్లెలు, పట్టణాలు, చెరువులు, ప్రభు త్వ కార్యాలయాలు, పరిశ్రమలు, ఆస్పత్రులు, విద్యాలయాల్లో మూడో శనివారం స్వచ్ఛాంధ్ర నిర్వహించాలి. దుమ్ము దులిపి స్వచ్ఛమైన ఆలోచనలు చేయాలి. ఆధునిక ప్రపంచంలో చాలామంది అనారోగ్యం పాలవుతున్నారు. ప్రతిరోజూ అందరూ యోగా చేయాలి. వచ్చే నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని మోదీ విశాఖ వస్తున్నారు. ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకూ యోగా కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తాం. నెట్ జీరోకు రాష్ట్రంలో పర్యా వరణాన్ని తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకు న్నాం. గత ప్రభుత్వం పట్టణాల్లోనే 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వదిలేసిపోయింది. అక్టోబర్ 2నాటికి రాష్ట్రంలో చెత్తలేకుండా చేస్తాం. చెత్త నుంచి ఎనర్జీ తీసే ప్రాజెక్టులు ప్రస్తుతం రెండు పనిచేస్తున్నాయి. భవిష్యత్‌లో రాజమండ్రి, విజయవాడ, >>2

## కొన్ని ప్రాంతాలకు భారీ వర్ష సూచన

### పిడుగులు పడే అవకాశం

**విజయవాడ,మే 17,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో శనివారం పలు ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సగటు పగటి ఉష్ణోగ్రతలు 38డిగ్రీలు పలు జిల్లా నమో దయితే, ఇందుకు భిన్నంగా పలు చోట్ల మోస్తరు వర్షాలు కురిసాయి. రాష్ట్రంలో మరో 48గంటలుఅక్కడక్కడ భారీ వర్షాలు కురు స్తాయని విపత్తు నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో మోస్తరు వర్షాలు కురిసాయి విజయనగరం, మన్యం, ఏలూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో అక్క డక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపారు. కర్నూలు, నంద్యాల, వైఎస్సా ర్, అన్న మయ్య, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉంద న్నారు. పిడుగులు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున హోర్డింగ్స్, చెట్లక్రింద, శిథిలావస్థలో నున్న గోడలు, భవనాల వద్ద నిలబడవద్దని హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉం డాలని ఆయన సూచించారు. ఈదురు గాలులతో కూడిన భారీ >>2



శనివారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీని కలిసి మామిడి పండ్లను బహూకరిస్తున్న మంత్రి లోకేష్ దంపతులు

## ప్రధాని మోడీతో లోకేష్ భేటీ

### 'యువగళం' కాఫీటేబుల్ బుక్ ఆవిష్కరణ

### దేవాన్ష్‌తో ఆప్యాయంగా మాట్లాడిన పిఎం

**న్యూఢిల్లీ, మే 17:** ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీశాఖల మంత్రి నారా లోకేష్ , భార్య బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్‌తో కలిసి శనివారం న్యూఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రధాన మంత్రి ఖియువగళంఖి కాఫీ టేబుల్ బుక్‌ని ఆవి ష్కరించి, మొదటి ప్రతిని అందుకున్నారు. ప్రధానితో జరిగిన ఈ సమావేశం లోకేష్ కుటుం బానికి ముఖ్యమైన, మరపురాని భేటీగా కలకాలం నిలిచిపోతుంది. 2024 ఎన్నికలకు ముందు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన చారిత్రాత్మకమైన >>2

# మహిళలకు 'వర్క్ ఫ్రం హోం'

### ఆసక్తి కలిగిన వారిని ప్రోత్సహిస్తామన్న సిఎం చంద్రబాబు

### స్టెమ్ కోర్సుల పట్ల మహిళల్లో ఉత్సాహం

### ప్రతి నియోజకవర్గంలో స్పెషాలిటీ హాస్పిటల్

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మహిళలకు వర్క్ ఫ్రమ్ హోం విధానాన్ని ప్రారం భించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. మహిళలకు వివిధ రంగాల్లో ఉపాధి కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఒక కుటుంబానికి ఆదాయ వనరులను సృష్టించే దిశలో మహిళల పడే శ్రమ ప్రశంసనీయమన్నారు. వర్క్ ఫ్రమ్ హోం పట్ల ఆసక్తి ఉన్న వారిని ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహిస్తోందన్నారు, "ఎక్స్' వేదికగా వర్క్ ఫ్రం హోంతో సహా పలు అంశాలను సీఎం చంద్ర బాబు వివరించారు. సీఎం, సైన్స్ రంగంలో విజయాలు సాధిస్తున్న మహిళలకు అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో స్టెమ్ కోర్సుల పట్ల ఆసక్తి చూపించే మహిళలను ప్రోత్సాహిస్తామన్నామని స్పష్టం చేశారు. స్టెమ్ కోర్సులు చేస్తున్న మహిళలకు శుభాకాంక్షలు సీఎం తెలిపారు. కొవిడ్ అనంతర పరిణామాలు, అందుబాటులో ఉన్న సాంకేతికత వర్క్ ఫ్రమ్ హోమ్‌ఖి ప్రాముఖ్యతను పెంచాయని గుర్తు చేశారు.

రిమోట్ వర్క్, కోవర్కింగ్ స్పేస్, నైబర్ హుడ్ వర్క్ స్పేస్ వంటి కాన్సెప్ట్‌లు అనువైన ఉత్పాదక వాతావరణాన్ని సృష్టిస్తాయని అన్నారు. ఇవి వ్యా పారులు, ఉద్యోగులకు సమర్థవంతమైన ఫలి తాలు అందిస్తాయని అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాలు మెరుగైన పని, జీవిత సమ తుల్యతను సాధించడంలో సహాయపడతాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఐటీ, జీసీసీ పాలసీ 4.0 ఆ దిశగా గేమ్ ఛేంజర్ కానుందని చంద్రబాబు వెల్లడించారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభు త్వం ప్రైవేట్ పబ్లిక్ పీపుల్స్ పార్ట్‌నర్‌షిప్(పీ4) కార్యక్రమాన్ని ప్రారంభించింది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారిని గుర్తించి వారి అభ్యున్నతికి దాతల ద్వారా సహాయ సహకారాలు అందించే విధంగా చర్యలు తీసుకోనున్నారు. ఎంపిక చేసిన కుటుంబాల్లో పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం, ఉద్యోగ, ఉపాధి కోసం ప్రత్యేక శిక్షణ ఇప్పించడం, నివాస ప్రాంతాల్లో, ఇంటి ఆవరణలో జీవనానికి వీలుగా మౌలిక వసతులు కల్పించడం, ఆదాయ పరంగా నిలదొక్కుకునేం దుకు అవసరమైన ఆర్థిక సాయం అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. పేదలను ఆదుకునేందుకు ముందుకొచ్చే మార్గదర్శకులకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చే దిశగా ప్రతిపాదనలు తయారు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతి నగరం, పట్టణం, మండలంలో ఐటీ కార్యా లయాల ఏర్పాటుకు శ్రీకారం చుడుతున్నా మన్నారు. అందుకు తగ్గ ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు వివరించారు. ప్రతీ నియో జక వర్గంలో 300 పడకలతో స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేసే దిశగా ఆలోచన చేస్తున్నామని "ఎక్స్"లోనే సీఎం చంద్రబాబు వివరించారు. ఇంకా పేదలకు మెరుగైన పాలన అందించేందుకు ఉగాది నుంచి పీ4 మోడల్ విధానాన్ని సీఎం చంద్రబాబు ప్రకటించారు. మరో మూడు నెలల్లో అయిదులక్షల మందిని పీ-4 పరిధిలోకి తీసుకుని వస్తామన్నారు. వైద్య ఖర్చుల్ని తగ్గించాల్సిన అవసరం ఉంది. ప్రైవేట్ ఆసుపత్రులు పరీక్షల పేరిట ప్రజలను దోచుకుంటే సహించేది లేదు. త్వరలో ఆయుష్మాన్‌భవలో భాగస్వాముల వుతాం. నేచురల్ ఫుడ్‌లో రాష్ట్రాన్ని నెంబర్ వన్ చేస్తున్నామన్నారు. అందుకు వీలుగా అనేక కార్యక్రమాలు కార్యచరణలో ఎక్స్"లోనే సీఎం చంద్రబాబు పెట్టామన్నారు. దేశంలో ఉత్పత్తయ్యే గ్రీన్ ఎనర్జీలో 1/3 ఏపీలో చేయబోతున్నాం. ప్రతిఒక్కరూ ఎలక్ట్రిక్ వెహికిల్స్ వాడే రోజు రావాలి. కాలుష్యం, పారిశుద్ధం మెరుగు పడితే రోగాలు దూరమవుతాయి. >>2



## మార్కెట్లో నాసి విత్తనాల హల్‌చల్

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** వానలు పలకరించడంతో వాణిజ్య పంటల రైతులు సాగుకు సిద్ధమవుతున్నారు. దీంతో నాసిరకం పత్తి విత్తన విక్రయదారులు తమ మోసాలకు తెరదీసారు. కీలకంగా పత్తి నాసిరకం, జిన్నింగ్ విత్తనాలు మార్కె ట్లోకి జోరుగా విక్రయింప చేస్తున్నారు. పత్తిసాగు అధికంగా ఉండే తెల్లబంగారపు గనులు ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఈ విత్తనాలు ఎక్కువ సర్కులేషన్‌లో ఉన్నాయి. ఈ నాసిరకం ప్యాకింగ్ కేంద్రాలు గుంటూరు. ఎన్టీఆర్, కృష్ణా జిల్లా, తెలంగాణ రాష్ట్రం జిల్లా ఖమ్మం, నల్గొండ జిల్లాల సరిహద్దుల్లో కేంద్రీకరించి సాగుతున్నాయి. ఎన్టీఆర్ జిల్లా నందిగామ, కంచికచర్ల. మైలవరంల నుంచి నాసిరకం జిన్నింగ్ విత్తనాలు గుట్టు చప్పుడు కాకుండా ఇతర కేంద్రాలకు పంపి స్తున్నట్లు సమాచారం గత సంవత్సరం బాగా పంట దిగుబడి వచ్చిందంటూ ఆ విత్తనాలను పలు మండలాల్లో విక్రయి స్తున్నారు. 450 గ్రాముల ప్యాకెట్ ధర రూ.901గా ఉంది. కానీ ఒక >>2

# 'సేఫ్‌జోన్'గా తిరుమల ఘాట్ రోడ్లు!

### రెండో ఘాట్‌లో అధునాతన సిసికెమెరాలు

### మరింత పటిష్టంగా నిఘా వ్యవస్థ



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** భారత్-పాక్ దేశాల మధ్య తలెత్తిన యుద్ధ పరిణామాల నేపథ్యంలో ప్రపంచప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలను మరింత పూర్తిస్థాయిలో "సేఫ్ జోన్"గా ఉంచడానికి కేంద్రనిఘా వర్గాలు రాష్ట్రపోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. ఇందుకోసం తిరుపతి జిల్లా పోలీసువిభాగానికి ,టిటిడి నిఘాభద్రత విభాగం అవసరమైన భద్రత, నిఘా పరికరాలు సమ కూర్చుకునే దిశగా ఆదేశాలు జారీచేసింది. తిరుమ లకు ఉన్న రెండు ప్రధాన ఘాట్‌రోడ్లతోబాటు మూడు కాలినడక మార్గాలు, శేషాచలం అడవిలో 14 ప్రవేశద్వారాలు ఉండటం, ఇక్కడ భద్రతను మరింత పటిష్టం చేసేదిశగా కార్యాచరణ రూపొం దించారు. ఇప్పటికే తిరుమల ఆలయ భద్రత తోబాటు నిత్యంవస్తున్న లక్షమంది వరకు భక్తులకు పూర్తిస్థాయి రక్షణ కల్పించే దిశగా చర్యలు తీసు కుంటున్నారు. అన్ని మార్గాల్లో అధునాతన టెక్నా లజీ సాయంతో భద్రతను పటిష్టం చేయాలనే లక్ష్యం గా చకచకా పనులు ప్రారంభించారు. ఇందులో భాగంగా తిరుమల ఆలయం భద్రతపై పూర్తిస్థాయి లో అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, భద్రతా దళా లకు సదుపాయాలు, టెక్నాలజీతో కూడిన ఆయుధాలు, శిక్షణ అంశాలు సమకూర్చుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రధానంగా దేశం నలుమూలల నుండి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వాహనాల్లో వచ్చే యాత్రికులు తిరుపతి అలిపిరి మార్గంలో సప్తగిరి తనిఖీకేంద్రం మీదుగా రెండోఘాట్‌లో తిరుమలకు చేరుకుంటారు. ఇక్కడ మూడంచెల తనిఖీలు కోసం 24గంటలూ టిటిడి విజిలెన్స్, ఎస్‌పిఎఫ్, హోంగార్డులు, ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు విధుల్లో ఉంటారు. క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాత తిరుమలకు అనుమతిస్తారు. అయితే ఇక్కడ వస్తున్న భక్తులు ఎవరు, ఎక్కడ నుండి వచ్చారు, వారెవరు, తీవ్రవా దులా, నేరస్థులా, దొంగలు అనేది కనిపెట్టేవ్యవస్థ లేకపోయింది. అంతేగాక ఘాట్‌లో తిరుమలకు చేరుకునే సమయంలో వాహనాల వేగం, యాత్రికుల కదలికలపై మరింత నిఘా ఉంచేందుకు వీలుగా తిరుపతి జిల్లా ఎస్పీ ,టిటిడి సివిఎస్‌ఒ వి.హర్షవ ర్ధన్‌రాజు పర్యవేక్షణలో అధునాతన సిసి కెమెరాలు, సోలార్ సిసికెమెరాలు ఏర్పాటవుతున్నాయి. ఇప్పటికే అలిపిరి తనిఖీ కేంద్రందాటిన తరువాత వినాయకుడి గుడి సమీపంలోంచి ఘాట్‌లో హరిణివిశ్రాంతి కేంద్రం, లింకురోడ్డు వరకు సోలార్ సిసికెమెరాలు అమర్చారు. వీటికి విద్యుత్‌తో అవసరం లేకుండా పూర్తిగా సౌరశక్తితో పనిచేసేలా సాంకేతికత ఉంది. వీటిని తిరుపతిలోని కమాండ్ కంట్రోల్ కేంద్రానికి, జిల్లా ఎస్పీ చరవాణికి(మొబైల్‌ఫోన్)కు అనుసం ధానం చేశారు. ఈ సోలార్ సిసికెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు ఎస్పీనే స్వయంగా పరిశీలించే అవకాశం ఉంది.

తిరుపతి నుండి తిరుమలకు వచ్చేరెండోఘాట్‌లో ఇప్పటికే నాలుగు ప్రధాన చోట్ల సోలార్‌తో పనిచేసే సిసికెమెరాలు ఐదుచోట్ల ఏర్పాటుచేశారు. ఘాట్‌లో 18కిలోమీటర్ల దూరం. ఈ మధ్యలో ఎన్నో మలు పులు ఉన్నాయి. ఇక్కడ వాహనాలు అదుపుతప్పినా, చిరుతపులులు సంచరించినా వెంటనే గుర్తించి భద్రత సిబ్బందిని అప్రమత్తం చేసే వీలుంటుంది. ఘాట్‌లో భద్రతను మరింత పటిష్టంచేసేందుకు రెండు రోజుల క్రిందట అనంతపురం డిఐజి >>2



## హైదరాబాద్-విశాఖ ఇక 8 గంటలే!

### గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌హైవే ప్రారంభానికి సిద్ధం

### విజయవాడకు రాకుండా నేరుగా విశాఖకే

### తగ్గనున్న 125 కి.మీ దూరం

**విజయవాడ.మే17,ప్రభాతవార్తప్రతినిధి:** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాల నడుమ దూ రాభారం తగ్గనుంది. ఇప్పటి వరకు ఆంధ్రనుంచి కీలక నగరాలకు వెళ్ళాంటే విజయవాడ నగరం నడిబొడ్డు నుంచి వెళ్ళాల్సి వచ్చేది. ఇక ముందు ఆ అవసరం లేకుండా నగర శివారులు. ఇంకా ఎగువ నుంచి వాహనాలు వెళ్ళే విధంగా జాతీయరహదారులు, ఏపీ రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో జరుగుతున్నాయి. ఆంధ్ర -తెలంగాణలను కలుపుతూ కేంద్రం నిర్మిస్తోన్న గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే 365 బిజి ప్రారంభానికి సిద్ధమవుతోంది. ఇప్పటికే నిర్మాణం పూర్తవ్వాల్సి ఉన్నా భూ సేకరణలో జాప్యం, అధిక వర్షాలతో నిర్మాణం పూర్తి కాలేదు. ఖమ్మం దేవరపల్లి మధ్య 162 కిలోమీటర్ల మేర నిర్మి తతస్తోన్న ఈ రహదారి మిగతా వాటికంటే పూర్తి భిన్నమైనది. పచ్చని పొలాల మధ్యలోంచి, ప్రకృతిని ఆస్వాదిస్తూ ప్రయాణం సాగించవచ్చు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ విశాఖ మధ్య విజయవాడ వెళ్లకుండానే వేగంగా వెళ్ళిపోవచ్చు హైదరాబాద్ నుంచి విశాఖ మధ్య 125 కిలోమీటర్ల దూరం తగ్గించడానికి మూడేళ్ల క్రితం ఖమ్మం నుంచి ప్రస్తుత తూర్పు గోదావరి జిల్లా పూర్వపు పశ్చిమ గోదావరి జిల్లా దేవరపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ జాతీయ రహదారి నిర్మాణం చేపట్టారు. దేవరపల్లితల్లాడ జాతీయ రహదారి డైమండ్ జంక్షన్ కు రెండు కిలోమీటర్ల దూరంలో గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రారంభమవుతుంది. 162 కిలోమీటర్ల దూరం ఉన్న నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ హైవే365 ను పచ్చని పొలాల మధ్య ఏర్పాటు చేస్తున్నారు. సుమారు 4,609 కోట్ల రూపాయలతో నిర్మించే ఈ రోడ్డుకు >>2





## నీట్ ఫలితాలపై మద్రాస్ హైకోర్టు స్టే

**చెన్నై, మే 17:** నీట్ ఫలితాల విడుదలకు సంబంధించి మద్రాస్ హైకోర్టుకీలక నిర్ణయం తీసుకుంది. ఫలితాలను విడుదల చేయొద్దని హైకోర్టు ఆదేశాలు జారీచేస్తూ తదుపరి విచారణ జూన్ 2వ తేదీకి వాయి దావేసింది. కాగా ఇప్పటికే నీట్ ఫలితాలపై మధ్యప్రదేశ్ హైకోర్టుకూడా స్టేవిదించింది. తమ ఎగ్జామ్ కేంద్రంలో విద్యుత్ అంత రాయం కారణంగా పరీక్ష సరిగ్గారాయ లేకపోయామని కొంతమంది విద్యార్థులు పిటిషన్ దాఖలుచేసారు. పరీక్ష కేంద్రంలో విద్యుత్ అంతరాయం >>2








## 'సీజ్‌ఫైర్' నేటితో పూర్తి

### కొద్ది రోజుల్లో మళ్లీ చర్చలు: పాక్ డిప్యూటీ ప్రధాని

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** భారత్ పాకిస్తాన్‌లమధ్య కాల్పుల విరమణ ప్రతిపాదనలు ఆదివారంతో ముగుస్తున్నాయి. మరోసారి డిజిఎంలు సమావేశం అయి సరి హద్దుల వెంబడి నెలకొన్న పరిస్థితులను సమీక్షిస్తారని అంచనా. వాస్తవాధీన రేఖవెంబడి ఉద్రిక్తతలు తగ్గించి, కాల్పులు నిలిపివేసి శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు భారత్ పాకిస్తాన్‌లు రెండూ కూడా >>2



ఇఓఎస్09 ఉపగ్రహం సోలార్ ప్యానళ్లు

# రక్షణ ఉపగ్రహం నేడే నింగిలోకి

>> నిచ్చెన వేయనుండగా, రక్షణ ఉపగ్రహం ఇఓఎస్09 దీని ద్వారా ప్రయోగిస్తున్నారు. ప్రయోగ సమయంలో రాకెట్ బరువు 321 టన్నులు కాగా, ఉపగ్రహం బరువు 1696.24 కిలోల బరువుగా ఉంది. అంతరిక్షంలోని 534 కిలోమీటర్ల దూరంలో 18 నిమిషాలలోపే ఇఓఎస్9ను నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టేలా ఈ ప్రయోగం జరుపుతున్నారు. ఇఓఎస్09 భారత రక్షణ దళానికి ఎంతో ఉపయోగపడుతుందని ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటికే పేర్కొన్నారు. ఈ కీలక ఉపగ్రహ ప్రయోగ వేళ పార్లమెంటరీ కమిటీ బృందం షార్‌లో పర్యటన చేస్తోంది. శనివారం కూడా సుమారు 18 మందితో కూడిన ఎంపీలు, ఇతర ముఖ్య అధికారులు శ్రీహరికోటలోని వివిధ అంతరిక్ష కేంద్రాలను పరిశీలించారు. రాకెట్ అనుసంధాన భవనాలు, ప్రయోగ వేదికలు, మిషన్ కంట్రోల్ సెంటర్ తదితర ప్రాంతాల పర్యటన అనంతరం స్థానిక నక్షత్ర హోటల్‌లో ఇస్రో పెద్దలతో కీలక సమావేశాలు జరిపారు. ఈ పర్యటన కేవలం రాకెట్ ప్రయోగ వీక్షణ కోసమే కాకుండా శ్రీహరికోట అభివృద్ధికి సంబంధించి విస్తృతమైన చర్చలు జరిపినట్లు తెలిసింది. భవిష్యత్‌లో నిర్మాణం జరుపుకోనున్న మూడవ ప్రయోగ వేదిక లాంటివి ఇందులో ఉన్నాయి. శ్రీహరికోటలో రాకెట్ ప్రయోగాలు కొత్త కొకపోయినా ఇప్పటికి వంద పూర్తి చేసుకుని, ప్రస్తుతం 101 ప్రయోగం జరుగుతున్నప్పటికీ గతంలో ఎన్నడూ లేని విధంగా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. కేంద్ర పారిశ్రామిక భద్రత దళాలు, తిరుపతి జిల్లా పోలీసులు, ఇంటలిజెన్స్, నావికా దళ సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# 'సీజ్‌ఫైర్' నేటితో పూర్తి

>> తాత్కాలిక కాల్పుల విరమణకు అంగీకారం తెలిపాయి. ఇందులోభాగంగానే సరిహద్దులవెంబడి పాక్ చొరబాట్లు, రెచ్చగొట్టే కాల్పులు కూడాజరగలేదు. అయితే ఈ కాల్పుల విరమణ ఒప్పందం ఆదివారంతోముగుస్తున్నది. స్వయంగా పాకిస్థాన్ ఉపప్రధాని ఇషాక్‌ధర్ ఆదేశ ఎగువసభలోనే ప్రకటించారు. డెడ్‌లైన్‌ను మరింత పొడిగించే అవకాశం ఉందని, దశలవారీగా చర్చలు కూడా జరుపుతామన్నారు. డైరెక్టర్‌జనరల్స్ మిలిటరీ ఆపరేషన్ల చర్చల్లో ముందు కాల్పులు విరమణకు అంగీకారం కుదిరిందని, 12వ తేదీవరకూ ఉన్న గడువును 14వ తేదీవరకూ పొడిగించారు. ఆతర్వాత 18వ తేదీవరకూ పొడిగించినట్లు చెప్పారు. భారత్ ఈ వివాదంపై చర్చలకు అంగీకరించవచ్చని ఇషాక్‌ధర్ అన్నారు. పిపిపి చీఫ్ బిలావల్ భుట్టో తీవ్రస్థాయి వ్యాఖ్యలతో కొంతమేర చర్చలకు విఘాతం జరిగినా డిజిఎంఒల స్థాయిలో చర్చలుజరిగాయి. పాక్ ఆక్రమిత కాశ్మీర్; సరిహద్దుల్లో చొరబాట్లు, కాల్పులు, ఉగ్రవాదం నిర్మూలన మినహా మరేమీ ఇతరచర్చలుండబోవని ఇప్పటికే భారత్ స్పష్టంచేసింది. ఈ క్రమంలో మరోసారి డిజిఎంఒల చర్చలకు స్పష్టమైన తేదీ అనేది ఖరారుకాలేదు.



# భారీ అగ్నిప్రమాదం:త్రుటిలో తప్పిన ప్రాణనష్టం

**కోవూరు (నెల్లూరు), మే 17, ప్రభాతవార్త :** అందరూ గాఢనిద్రలో ఉన్నారు.. ఉన్నట్టుండి. ఆ ప్రాంతంలో పొగలతో కూడిన మంట రావడం జరిగింది. హుటాహుటిన ఆ ప్రాంత వాసులు లేచేసరికే మంటలు గువ్వెత్తున ఎగసాయి. ఈ సంఘటన కోవూరు పంచాయతీ పరిధిలోని పెళ్లకూరు కాలనీ ప్రాంతంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది ఈ ప్రాంతంలో సుభహాన్ అనే వ్యాపారి చిత్తు కాగితాలు పేపర్లు రబ్బర్ టైర్లు ఖాళీ సిలిండర్లు ఫ్రిజ్లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు కొనుగోలు చేస్తూ స్టాక్ పెట్టి ఉన్నాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం అర్ధరాత్రి ఒక్కసారిగా ఆ ప్రాంతంలో పొగలతో కూడిన మంటలురావడం జరిగింది. ఈమెకు సమాచారం అందుకున్న కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ సుభాష్ సేవా సంఘం అధ్యక్షులు దేవి రెడ్డి సురేష్ రెడ్డి మండల పార్టీ సీనియర్ నాయకులు ఇంత మల్లారెడ్డి సాయిరెడ్డి తదితరులు ఆ ప్రాంతానికి చేరుకుని ఫైర్ ఇంజన్ రావడంతో సహాయ చర్యలు చేపట్టారు మంటలు చుట్టుపక్కల ఉన్న ఇళ్లకు వ్యాపించకుండా ఫైర్ ఆఫీసర్ వేణుగోపాల్ బృందం ఆధ్వర్యంలో ఫైర్ ఇంజన్ ద్వారా రాత్రి మూడు గంటల వరకు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు మొత్తం మీద ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ట్రాన్స్కో సిబ్బంది అధికారులు సంఘటన స్థలానికి వచ్చి విద్యుత్ సరఫరా నిలిపియడంలో కీలక పాత్ర పోషించారు దాదాపు మూడు గంటల వరకు మంటలు తీవ్రంగా వ్యాపించడంతో చుట్టుపక్కల గృహాల వాళ్ళు భయాందోళనలకు గురయ్యారు.

# కొన్ని ప్రాంతాలకు భారీ వర్ష సూచన

>> వర్షం అనంతపురం జిల్లా ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండల్లాలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షం దాటికి వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. బూఏదగవి వంక ఏరు పారుతోంది. పెంచలపాడు-పొలికి గ్రామాల మధ్య ఉన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో రాత్రి నుండి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీనివలన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అమిద్యాల గ్రామంలో పిడుగుపాటుకు నరసింహులు అనే రైతుకు చెందిన రెండు ఎద్దులు మృతిచెందాయి. లక్షన్నర నష్టం వాటిల్లిందని రైతు నరసింహులు వాపోయాడు. చాయపురం వద్ద హంద్రీనీవా కాలువ వర్షపు నీటితో నిండిపోయింది. అల్లూరి జిల్లాలో మోస్తరు నుండి భారీ వర్షాలకు అవకాశం ఉంది. పిడుగులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడనున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. విజయనగరం, మన్యం, ఏలూరు, కర్నేలు, నంద్యాల జిల్లాలకు కూడ హెచ్చరికలు జారీ చేశారుతూర్పు గోదావరి, ప్రకాశం, వైఎస్సార్, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. మన్యం-5, అల్లూరి-2, విజయనగరం-2, తూర్పు గోదావరి-1 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని చెప్పింది. పలు ప్రాంతాల్లో పిడుగులు, గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. చెటల క్రింద, శిథిల గోడలు, భవనాల వద్ద ఉండొద్దని అధికారులు సూచించారు. ఏపీలో మిగితా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# రక్షణరంగ కొనుగోళ్లకు రూ.40 వేలకోట్లు ఆమోదం

## రక్షణశాఖ కొనుగోళ్ల కమిటీ గ్రీన్‌సిగ్నల్

**న్యూఢిల్లీ, మే 17:** భారత్‌పాక్ ఉద్రిక్తతల వేళ రక్షణ దళాలకు మరింత బలాన్ని ఇచ్చేలా భారీ ప్రోత్సాన్ని అందించనున్నారు. పరిశోధన, ఆయుధాలు, మందుగుండు, యుద్ధ సామాగ్రిని కొనుగోలు కోసం రూ.40 వేల కోట్లకు రక్షణ శాఖ ఆమోదం తెలిపింది. అత్యవసర అధికారాల కింద ఈ కొనుగోళ్లకు ఇటీవల రక్షణ మంత్రిత్వ శాఖ, సైనిక ఉన్నతాధికారుల సమావేశంలో ఆమోదం తెలిపినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. అత్యవసర అధికారాల కింద, రక్షణ దళాలు నిఘా డ్రోన్లు, కమికజ్ డ్రోన్లు, లాంగ్ రేంజ్ లూటరింగ్ క్షిపణులు, రాకెట్లు వంటి సామగ్రిని కొనుగోలు చేయడంపై రక్షణ శాఖ దృష్టి సారిస్తుంది. అత్యవసర అధికారాల కింద ఒప్పందాలు కుదుర్చుకుంటున్న పరికరాలను నిర్ణీత వ్యవధిలోపు బలగాలను అందిచాలని నిర్ణయించారు. గత ఐదు సంవత్సరాల్లో ఇలా కోనుగోలు కోసం కేటాయించడం ఇది ఐదోసారి. రక్షణ ఆర్థిక విభాగం, ఆర్థిక సలహాదారులతో కలిసి ఈ కొనుగోళ్లను చేస్తాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. పాక్‌స్థావరాలపై దాడి చేయడానికి ఉపయోగించిన రాంపేజ్ మిసైల్ కూడా కూడా అత్యవసర కొనుగోలు అధికారాల కింద రక్షణ దళాలు కొనుగోలు చేశాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రత్యక్ష కార్యకలాపాలను పర్యవేక్షించడానికి ఉపయోగించిన హెరాన్ మార్క్2 డ్రోన్‌లను కూడా భారత్ ఇలానే కొనుగోలు చేసింది.

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో రక్షణ రంగానికి రూ.50వేల కోట్ల మేర బడ్జెట్‌లో అదనపు కేటాయింపులు చేపట్టవచ్చని సంబందిత వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వం ఆ దిశగా సన్నాహాలు చేస్తుందని తెలిపాయి. ఈ ఏడాది రక్షణశాఖ కేటాయింపులు రూ.6.81 లక్షల కోట్లుగా ఉన్నాయి. తాజాగా పెంపునకు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం విధిగా లభిస్తుంది. దీంతో డిఫెన్స్‌కు కేటాయించిన నిధులు రూ. 7లక్షల కోట్లు దాటేస్తాయి.

# మహిళలకు ఉచిత బస్సు

>> నెల్లూరు, కడపలో అందుబాటులోకి వస్తాయి. వీటి వల్ల 90 శాతం పట్టణ ప్రాంతాల్లో ఉండే చెత్త ఎనర్జీగా తయారవుతుంది. పల్లె పుష్కరిణి అనే కార్యక్రమం ద్వారా గ్రామాల్లో చెరువులు శుభ్రం చేయబోతున్నాం. చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్స్ వేస్తాము. 123 మున్సిపాలిటీ మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్లు పెట్టాం. అనంతపురం, సత్యసాయి జిల్లాలు ఓడీఎఫ్ ప్లస్ గా నిలిచాయి. 15, 995 గ్రామాలను ఓడీఎఫ్ ప్లస్ గా చేయాలని నిర్ణయించాం. 2026 మార్చి నాటికి వందశాతం ఓడీఎఫ్ ప్లస్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మరికొన్ని రైతు బజార్ల ఏర్పాటు .....రైతులకు గిట్టుబాటు ధర రావాలి, వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన కూరగాయలు అందాలనే లక్ష్యంతో 1998లో నేను రైతు బజార్ లు ప్రారంభించాను. పల్లె వెలుగు పేరుతో ఆర్టీసీ బస్సులు ప్రారంభించాం. బస్సు వెనుక సీట్లు ఖాళీ చేయించి అందులో కూరగాయలు వేసి రైతు బజార్లకు రైతులు తరలించేలా ఏర్పాట్లు చేశాం. దీనివల్ల దళారీ బెడద తగ్గించాం. రూ.6 కోట్లు కేటాయించి కర్నూలులోని రైతుబజార్ ని ఆధునికీకరిస్తాం. ప్రస్తుతమున్న 125 రైతు బజార్ల సంఖ్యను పెంచుతాం. ఒకప్పుడు మొబైల్ రైతు బజార్లు కూడా విజయవంతంగా నడిపించాం. సీమ అభివృద్ధి నా బాధ్యత...... నేను సీమ బిడ్డను సీమ అభివృద్ధి నా బాధ్యత. ఒకప్పుడు రాయలసీమ అంటే కరువు, ఫ్యాక్షన్ అనేవారు. నేను వచ్చాక సీమలో ఫ్యాక్షనిజం మాటే వినబడకుండా చేశాను. కరువు రక్కసి నుంచి సీమ ప్రజలను కాపాడాము. సీమను హార్టికల్చర్ హబ్ గా తయారుచేస్తాం. ప్రస్తుతం సీమలో 18 లక్షల హెక్టార్లలో హార్టికల్చర్ ఉంది. రాబోయే ఐదేళ్లలో 36 లక్షల హెక్టార్లలో హార్టికల్చర్ పెడతాం. 16 లక్షల ఎకరాలకు డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. గత ప్రభుత్వంలో ఐదేళ్లూ వారు పట్టించుకోలేదు. మైక్రో ఇరిగేషన్ కింద ప్రతి రైతుకు 10 ఎకరాల వరకూ 90 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. సీమ నాలుగు జిల్లాలకూ నాలుగు ఎయిర్ పోర్టులు (తిరుపతి, కడప, పుట్టపర్తి, ఓర్వకల్లు) ఉన్నాయి. టీడీపీ చొరవతో ఈ జిల్లాలకు జాతీయ రహదారులు అనుసంధానమయ్యాయి. రాబోయే రోజుల్లో సీమ గ్రీన్ ఎనర్జీకి హబ్ గా తయారవుతుంది. సోలార్ ఇక్కడి నుంచే ఉత్పత్తవుతుంది. విండ్ ఎనర్జీ ఇక్కడి నుంచే వస్తుంది. దేశంలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి సీమ కేంద్రంగా పనిచేస్తుంది. ఓవైపు సంక్షేమం మరోవైపు పెట్టుబడులుఎన్డీఏ ప్రజా ప్రభుత్వం. అర్హులకు సంక్షేమం అందిస్తూనే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తెస్తున్నాము. ఇప్పటికే 76 ప్రాజెక్టులు తెచ్చాం. రూ.4.96 లక్షల పెట్టుబడులు వస్తున్నాయి. తద్వారా రాష్ట్రంలో 4.51 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రాబోతున్నాయి. ఆగస్టు 15 నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాము. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 4 వేలు మొదలు రూ. 15 వేల వరకూ పింఛను అందిస్తున్నాము. అన్న క్యాంటీన్లతో పేదల ఆకలి తీరుస్తున్నాము. దీపం 2 కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాము. స్కూళ్లు తెరిచేలోగా డీఎస్సీ ద్వారా టీచరు పోస్టులు భర్తీ చేస్తాం. స్కూళ్లు తెరిచే నాటికి తల్లికి వందనం కింద రూ. 15 వేలు జమ చేస్తాం. రైతులకు గిట్టుబాటు ధర ఇస్తాం. వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం. సోలార్ వెలుగులు తెస్తాం. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఇంటిపై కరెంటు తయారీ సౌకర్యం కల్పిస్తాం. అందరం కలిసి పేదలకు అండగా ఉందాం. 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా రూపుదిద్దుకుందాం. అవసరమైన సంక్షేమ పథకాలన్నీ అందజేస్తాం. ఆదాయాన్ని పెంచే మార్గం చూపిస్తాం. పేదల జీవితాల్లో వెలుగు తేవడానికి పని చేస్తా. నేను పడే కష్టం నా కోసం, ధనవంతుల కోసం కాదు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉండే నిర్భాగ్యులు తృప్తిగా ఉండాలని ఆలోచిస్తున్నాను. పేదలను ఆదుకునేందుకు ముందుకొచ్చిన పారిశ్రామిక వేత్తలను అభినందిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు, నంద్యాల జిల్లాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హైదరాబాద్-విశాఖ ఇక 8 గంటలే!

>> 31 గ్రామాల్లో 19వందల 96 ఎకరాలను కేంద్ర ప్రభుత్వం సేకరించింది. తూర్పు గోదావరి జిల్లా పరిధిలో 56.7 కిలోమీటర్ల మేర ఈ రహదారి విస్తరించింది. దీనిని రెండు ప్రాజెక్టులుగా చేపట్టారు. గత ఏడాది డిసెంబర్ నాటికి నిర్మాణం పూర్తి కావాల్సి ఉంది. మొదటి ప్రాజెక్ట్‌లో 90 శాతం పనులు పూర్తవ్వగా రెండో ప్రాజెక్ట్ లో 70 శాతం మాత్రమే చేశారు. ఇంకా మూడు కిలోమీటర్ల మేర అసలు రహదారి పనులు మొదలు పెట్టలేదు. భూ సేకరణ అంశం కొలిక్కి రాకపోవడంతో మూడు కిలోమీటర్లు పనులు నిలిచిపోయాయి. ఖమ్మందేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారిని హైదరాబాద్ విశాఖ మధ్య దూరం తగ్గించేందుకు ప్రధానంగా నిర్మిస్తున్నారు. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లాలంటే 676 కిలోమీటర్లు 12 గంటలపాటు ప్రయాణించాలి. ప్రధానంగా విజయవాడ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. ఈ నూతన రహదారి పూర్తయితే విజయవాడ వెళ్లకుండానే సుమారు 125 కిలోమీటర్ల మేర దూరం తగ్గుతుంది. 8 గంటల్లోనే విశాఖ నుంచి హైదరాబాద్ చేరుకోవచ్చు. నాలుగు లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ జాతీయ రహదారి 162 కిలోమీటర్ల దూరంలో కేవలం 8 చోట్ల మాత్రమే దీనిపై ప్రవేశించడానికి వీలుంది. తెలంగాణాలోని ఖమ్మం, వైరా, కల్లూరు, సత్తుపల్లి ఏపీలో తిరువూరు, జంగారెడ్డిగూడెం, గురవాయిగూడెం, దేవరపల్లి వద్ద మాత్రమే ఈ రహదారిపైకి రావడానికి అనుసంధాన రహదారులు ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ పరిధిలో నాలుగు చోట్ల టోల్ ప్లాజాలు, విశ్రాంతి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. మూడు కిలోమీటర్ల పరిధిలో భూ సేకరణ అంశం కొలిక్కి వస్తే అక్కడ కూడా నిర్మాణం చేపట్టి రహదారిని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై కేంద్రం దృష్టిని కేంద్రీకరించింది. ఏపీ, తెలంగాణకు సంబంధించిన పలు అంశాలపై ఆయా శాఖలకు కేంద్ర హోంశాఖకు ఆదేశాలిచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సర్కార్‌ల ప్రతిపాదనలతో పాటు విభజన చట్టం ప్రకారం ఉన్న పెండింగ్ అంశాలపై చర్చించారు. ఆ భేటీకి సంబంధించిన మినిట్స్‌ను ఇటీవల ఏపీ, తెలంగాణ సీఎస్‌లకు కేంద్ర హోంశాఖ పంపించింది. ఈ సమీక్ష సమావేశంలో అమరావతిహైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు డీపీఆర్ రూపకల్పనకు చర్యలు ప్రారంభించాలని కేంద్ర రోడ్లు, ఉపరితల రవాణాశాఖకు హోంశాఖ ఆదేశాలిచ్చింది. తెలంగాణలో రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి అనుమతుల ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చింది. ఆంధ్రప్రదేశ్ లో మరో రిఫైనరీ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలని ఏపీ ప్రభుత్వం అభ్యర్థించింది. ఈ నేపథ్యంలో ఆ మేరకు పెట్రోలియం శాఖకు హోంశాఖ సూచనలు చేసింది. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ పనులు ముమ్మరంగా కొనసాగించాలని రెండు సంవత్సరాల్లో అక్కడి నుంచి కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని రైల్వేశాఖకు ఆదేశాలు జారీ చేసింది. విశాఖ, అమరావతి, కర్నూలు, హైదరాబాద్ కారిడార్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయని దానిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని హోంశాఖ సూచించింది. గతంలో ఆంధ్రప్రదేశ్ లోని వెనకబడిన ప్రాంతాలకు ఇవ్వాల్సిన నిధులు పెండింగ్‌లో ఉన్నందున విడుదలకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలిచ్చింది. తెలంగాణకు ఆ నిధుల విషయంపై నీతిఆయోగ్‌తో చర్చించాలని అధికారులకు హోంశాఖ సూచనలు చేసింది.

# మార్కెట్లో నాసి విత్తనాల హల్‌చల్

>> ప్యాకెట్‌ను రూ.1800 నుంచి రూ.2000లకు అమ్ముతున్నారు. వీటిపై తమకెలాంటి ఫిర్యాదులు రాలేదని వస్తే చర్యలు తీసుకుంటామని అధికారులే సర్దుబాబు చేసే ప్రయత్నం చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కొన్ని హైబ్రీడ్, బ్రాండెడ్ కంపెనీల పత్తి విత్తనాలను కొనుగోలు చేసేందుకు వెళ్తున్న అన్నదాతలకు షరతులు విధిస్తున్నారు. కొంత మేరకు ఇతర కంపెనీల పత్తి విత్తనాలు కొనుగోలు చేస్తేనే ఇస్తామని డీలర్లు షరతులు పెట్టారు. 6 ప్యాకెట్లు బ్రాండెడ్ కంపెనీలవి, మరో 4 సాధారణ పత్తి రకాల ప్యాకెట్లను విక్రయిస్తున్నారు.

విత్తనాలు కొనుగోలు చేసిన అన్నదాతలకు మాత్రం రూ.901కే రసీదు ఇస్తున్నారు. కానీ అధిక ధరలకు అమ్ముతున్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో ఎమ్మార్పీ కంటే రెట్టింపు ధరకు అమ్ముతుండటం గమనార్హం. రాయలసీమ ప్రాంతాల్లోను పత్తి నాసిరకం జోరు అధికంగా ఉంది. తెలంగాణ, కర్ణాటక ప్రాంతాల నుంచి లూజు విత్తనాలు తీసుకొచ్చి విక్రయాలు జరుపుతున్నారు. బహిరంగ మార్కెట్లో పత్తి విత్తన ప్యాకెట్ (450 గ్రాములు) ధర రూ.901 ఉంది. అదే లూజు విత్తనాలు కిలో రూ.1000 నుంచి రూ.1200లు తీసుకుంటున్నారు. కర్నూలు, నందికొట్కూరు, గూడూరు, కల్లూరు, కోసిగి మండలాల పరిధిలో అన్నదాతలు వీటినే ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు.

హాలహర్వి, హొళగుంద ప్రాంతాల్లోని అన్నదాతలు కర్ణాటక రాష్ట్రం బళ్లారి, శిరుగుప్ప ప్రాంతాల్లో పత్తి విత్తనాలను కొనుగోలు చేస్తున్నారు. అక్కడ ఒక ప్యాకెట్ రూ.680 నుంచి రూ.840కే లభిస్తుండటంతో వాటినే కొనుగోలు చేస్తున్నారు. పల్లెల్లో బహిరంగంగా కిలోల చొప్పున పత్తి విత్తనాలు విక్రయిస్తున్నారు. కానీ అధికారులు ఇప్పటి వరకు ఒక్కచోట కూడా తనిఖీలు చేయకపోవడం విమర్శలు తావిస్తోంది. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో అధికార, విపక్షాలకు చెందిన కొందరు చోటా, మోటా నాయకులు స్వయంగా రాజకీయాలకతీతంగా ఈ విత్తనాల దందా నిర్వహిస్తున్నారనే విమర్శలున్నాయి.

# తుర్కియేకు భారీ షాక్:

## డెస్టినేషన్ వెడ్డింగ్ మార్కెట్‌కు రూ.770 కోట్ల రాబడి నష్టం

**ఇస్తాంబుల్, మే 17:** పాకిస్థాన్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్న తుర్కియేకి భారత్ నుంచి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ఇరు దేశాల మధ్య నెలకొన్న దౌత్యపరమైన ఉద్రిక్తతల నేపథ్యంలో భారతీయులు బాయ్‌కాట్ తుర్కియే పిలుపునిచ్చారు. ఈ ప్రభావం ఆదేశ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా డెస్టినేషన్ వెడ్డింగ్స్ ద్వారా ఆ దేశం ఆర్జించే ఆదాయంపై తీవ్ర ప్రభావంచూపింది. ఈ పరిణామాల వల్ల టర్కీ దాదాపు 90 మిలియన్ డాలర్లకు పైగా ఆదాయాన్ని నష్టపోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. కొంతకాలంగా విదేశాల్లో వివాహాలు చేసుకోవాలనుకునే భారతీయ సంపన్నులకు తుర్కియే ఒక ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఇస్తాంబుల్‌లోని చారిత్రక రాజభవనాలు, అందమైన సముద్ర తీర ప్రాంతాలు నూతన వధూవరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దీంతో 2018లో కేవలం 13 భారతీయ జంటలు తుర్కియేలో పెళ్లి చేసుకోగా, గత ఏడాది నాటికి ఈ సంఖ్య ఏకంగా 50కి చేరింది. ప్రముఖ వెడ్డింగ్ ప్లానింగ్ సంస్థ కెస్టోన్ ఉత్సవ్ సీనియర్ ప్రతినిధి నిఖిల్ మహాజన్ మాట్లాడుతూ భారత్ నుంచి డెస్టినేషన్ వెడ్డింగ్‌ల కోసం తుర్కియేకి వెళ్లే వారి ద్వారా ఆ దేశ పర్యాటక రంగానికి ఏటా సగటున 140 మిలియన్ డాలర్ల ఆదాయం లభిస్తోందన్నారు. సాధారణంగా ఒక్కో వివాహానికి సగటున 3 మిలియన్ డాలర్లు అంటే సుమారు రూ. 25 కోట్లు వరకు ఖర్చవుతుందని, కొన్ని సందర్భాల్లో ఇది 8 మిలియన్ డాలర్లు మన కరెన్సీలో సుమారు రూ. 68 కోట్లు వరకు కూడా ఉంటుందని అక్కడి గణాంకాలు తెలియజేస్తున్నాయి. పెళ్లికి హాజరయ్యే అతిథులు స్థానికంగా పర్యటించడం వల్ల కూడా టర్కీకి అదనపు ఆదాయం సమకూరుతోంది. అయితే సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు ఆపరేషన్ సిందూర్ సమయంలో ఆదేశం బహిరంగంగా మద్దతు ప్రకటించడం భారతీయులతీవ్ర ఆగ్రహానికి కారణమైంది. దీంతో దేశవ్యాప్తంగా బాయ్‌కాట్ తుర్కియే నినాదం ఊపందుకుంది. ఇప్పటికే దాదాపు 2,000 మంది భారతీయ పర్యాటకులు తమ తుర్కియే పర్యటనలను రద్దు చేసుకున్నారు. ఈ ఏడాది ఆదేశంలో వివాహం చేసుకోవడానికి సుమారు 30 భారతీయ జంటలు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయి. కానీ ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో వీరంతా ప్రత్యామ్నాయ వివాహ వేదికలను ఎంచుకునే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీనివల్ల తుర్కియే సుమారు 90 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ. 770 కోట్లు ఆదాయాన్ని కోల్పోతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నిరసన పర్యాటకం, వివాహాలకే పరిమితం కాలేదు. ఆదేశంతో వ్యాపార సంబంధాలను కూడా భారతీయులు క్రమంగా తగ్గించుకుంటున్నారు. పండ్లు, ఆభరణాల వ్యాపారులు అక్కడినుంచి దిగుమతులను నిలిపివేయాలని నిర్ణయించుకున్నారు. అఖిల భారత వ్యాపారుల సమాఖ్య (కెయిట్) కూడా తుర్కియే కంపెనీలతో ఎలాంటి వ్యాపార సంబంధాలు పెట్టుకోవద్దని పిలుపునిచ్చింది.



శనివారం న్యూఢిల్లీలో మంత్రి లోకేష్ తనయుడు దేవాన్ష్‌ను ఆప్యాయంగా పలుకరిస్తున్న ప్రధాని మోడీ

# ప్రధాని మోడీతో లోకేష్ భేటీ

>> 3,132 కిలోమీటర్ల పాదయాత్ర విశేషాలను ఈ కాఫీ టేబుల్ బుక్ లో పొందుపరిచారు. యువగళం పాదయాత్ర ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి చారిత్రాత్మక విజయానికి బాటలు వేసింది. పుస్తకాన్ని ఆవిష్కరించిన ప్రధాన మంత్రి, పుస్తకంపై సంతకం చేసి లోకేష్‌కు మరపురాని జ్ఞాపకంగా అందించారు. ఈ సందర్భంగా లోకేష్ కుటుంబాన్ని ప్రధాని ఆశీర్వదించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రధాని ఆశీస్సులు, మార్గదర్శకత్వం కావాలని లోకేష్ కోరారు. రాష్ట్ర పురోగతికి ప్రధానమంత్రి అందించిన నిరంతర మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా, జాతీయ భద్రత, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ప్రధానమంత్రి బలమైన నిర్ణయాత్మక నాయకత్వానికి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యానికి చేరుకోవడంలో ఆంధ్రప్రదేశ్ తమ వంతు సహకారం అందించేందుకు దిశా నిర్దేశం చేయాల్సిందిగా ప్రధానిని లోకేష్ కోరారు

# మహిళలకు 'వర్క్ ఫ్రం హోం'

>> పేదలకు అందుబాటులో మెరుగైన పాలన ఇచ్చేలా ముందుకెళ్తున్నాం అన్నారు. ఇటీవలే రాష్ట్రానికి ఆదాయ వనరులను పెంచే దిశలో ఆలోచన చేసామన్నారు. ఏపీలో ఎర్రచందనం నిల్వలను అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించేలా కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ఎక్స్'లోనే సీఎం చంద్రబాబుతెలిపారు. రూ.వేలకోట్ల విలువైన ఎర్రచందనం మన రాష్ట్రానికి మాత్రమే సొంతమని దీనిని విక్రయించడం ద్వారాపెద్దఎత్తున ఆదాయం ఆర్జించవచ్చన్నారు.

# 'సేఫ్‌జోన్'గా తిరుమల ఘాట్‌రోడ్లు!

>> షిమోషి ఆధ్వర్యంలో గ్రేహౌండ్స్ కమాండర్ ఎస్పీ డాక్టర్ గరుడ్‌సుమిత్‌సునీల్, ఐఎస్‌డబ్ల్యూ ఎస్పీ అరిఫ్‌హాఫీజ్, తిరుపతి జిల్లా ఎస్పీ ,టిటిడి సివిఎస్‌ఒ వి.హర్షవర్ధన్‌రాజు, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్, డిఎఫ్‌ఒ వివేక్‌ఆనంద్, వివిధ భద్రత దళ అధికారులు కీలక సమావేశం నిర్వహించారు. తిరుమలలో, తిరుపతిలో భద్రత సిబ్బందికి రసాయన, జీవ, కిరణ, అణు ముప్పులపై శిక్షణ ఇచ్చే ప్రతిపాదనలు చేశారు. ఏపిఎస్‌పి, ఏఆర్, ఎస్‌పిఎఫ్, హోం గార్డులు, సివిల్ పోలీసు, టిటిడి భద్రత సిబ్బంది అన్ని భద్రత దళాలను సమన్వయ పరిచి ప్రతి దళానికి స్టాండింగ్ ఆపరేటింగ్ ప్రొసైటీజర్స్ రూపొందించారు. ఇంకా ఇప్పటికే తిరుమల ఘాట్‌లో అడవివైపు 30అడుగుల వరకు ఫోకస్‌లైట్లు ,500ట్రాఫ్ సిసికెమెరాలు కూడా పని చేస్తున్నాయి. భద్రత విషయంలో ఇంకా పూర్తి స్థాయి అధునాతన సాంకేతిక పరికరాలు ఏర్పాటుతో భక్తులు మరింత ప్రశాంతంగా తిరుమలకు చేరుకుని పూర్తిస్థాయి రక్షణలో దేవదేవుని దర్శనం చేసుకునే వీలుకల్పిస్తున్నారు.

# నీట్ ఫలితాలపై మద్రాస్ హైకోర్టు స్టే

>> కలిగినపుడు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదని వారన్నారు. దీనితో హైకోర్టు ఫలితాలను నిలిపివేయాలని ఆదేశించింది. ఫలితాలు ప్రస్తుతానికి వాయిదా పడ్డాయి. కాగా ఫలి తాల విడుదలకు సంబంధించిన తేదీపై ప్రభుత్వ అధికారిక ప్రకటన ఇంకా వెలువడ లేదు. 2024-25 సంవత్సరానికి దేశవ్యాప్తంగా ఉన్న వైద్యకళాశాలల్లోప్రవేశాలకోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మే 4న పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్షకు 23 లక్షలమంది దరఖాస్తుచేసుకోగా 20.8 లక్షలమంది పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్షల ఫలితాలను వెల్లడించాల్సి ఉంది.

## వారం - వర్జ్యం

తేది : 18-05-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
పంచమి ఉ.5.57
ఉత్తరాషాఢ సా.6.49
వర్జ్యం రా.10.55-12.33
దు.సా.4.45-5.37
శుభసమయం :ఉ.7.30-8.40
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. వస్తులాభం. దైవదర్శనాలు.

**వృషభం:** నూతన ఉద్యోగయోగం. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. ప్రయాణాలు లాభిస్తాయి.

**మిథునం:** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం కొంత ఊరట చెందుతారు. బంధువులను కలుస్తారు.

**కర్కాటకం :** పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఋణ బాధలు తప్పవు. వాహనసౌఖ్యం.

**సింహం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**కన్య :** ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. దూర ప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**తుల:** కుటుంబంలో సమస్యలు ఎదురై చికాకులు పెట్టినా అధిగమించి ముందుకు సాగుతారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**వృశ్చికం:** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. విందు, వినోదాలు.

**ధనుస్సు:** దూరపు బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** పాత మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. నూతన వస్తు, వస్త్రాల లాభాలు పొందుతారు.

**కుంభం:** పెట్టుబడులలో తొందరపాటు వద్దు. ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**మీనం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## మెగా డీఎస్సీకి రాష్ట్ర వ్యాప్తంగా 3,35,401 మంది అభ్యర్థులు దరఖాస్తు

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** మెగా డీఎస్సీకి రాష్ట్రవ్యాప్తంగా 3,35,401 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. దరఖాస్తుల గడువు ఈ నెల 15 అర్ధరాత్రితో ముగిసింది. దాంతో అన్ని పోస్టులకు కలిపి 5,77,417 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా 39,997 మంది అభ్యర్థులు ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి దరఖాస్తు చేయగా అత్యల్పంగా కడప జిల్లా నుంచి 15,812 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు 7,159 మంది దరఖాస్తు చేశారు. ఈ నెల 30 నుంచి హాల్‌టికెట్ల జారీకి పాఠశాల విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. ఈ మెగా డీఎస్సీలో మొత్తం 16,347 పోస్టులు భర్తీ చేయనున్నారు. కంప్యూటర్ ఆధారిత పరీక్షలు జూన్ 6వ నుంచి జులై 6వ తేదీ వరకు నిర్వహించనున్నారు.

## రెండ్రోజుల పాటు రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే,మే 17,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వేలో జరుగుతున్న రైల్వే నిర్వహణ పనుల కారణంగా రెండ్రోజుల పాటు రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఆది, సోమవారాల్లో సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో తిరిగే 30రైలు సర్వీసులతో పాటు జంట నగరాల్లో తిరిగే 13ఎంఎంటిఎస్ రైలు సర్వీసులను, హైదరాబాద్ డివిజన్‌లో తిరిగే 10రైలు సర్వీసులను, విజయవాడ డివిజన్‌లో తిరిగే 8రైలు సర్వీసులను, నాందేడ్ డివిజన్‌లో తిరిగే 6రైలు సర్వీసులను కలిపి మొత్తం 67రైలు సర్వీసులను ఆది,సోమ వారాల్లో రద్దు చేశారు.



## తిరుమల మఠాల్లో భద్రతపై నిశిత తనిఖీలు

**తిరుమల,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** జమ్మూ కాశ్మీర్‌లో గతంలో జరిగిన ఉగ్రదాడితో ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలలో పోలీసు వర్గాలు భద్రతను కట్టుదిట్టంచేస్తున్నాయి. ఇందులో భాగంగా తిరుమలలో స్థానికులు నివాసముంటున్న బాలాజీనగర్‌తోబాటు తిరుమలలోని మఠాలు, గోగర్భమ్‌డ్యామ్‌వద్ద మఠాలను శనివారం ఉదయం తిరుమల పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది, బాంబుడిస్పోజల్ టీమ్, పోలీసుజాగిలాలతో తనిఖీలు చేశారు. మఠాల్లోని గదుల్లో ఉన్న భక్తులు ఎవరు, ఎక్కడ నుండి వచ్చారు, శ్రీవారి దర్శనం టిక్కెట్లు ,ఆధార్‌కార్డులు పూర్తిస్థాయిలో తనిఖీ చేసి వారికి భద్రతకు సంబంధించి,అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు పై అవగాహన కల్పించారు. తిరుమలలో ఇప్పటికే భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేశారు. టిటిడి సివిఎస్‌ఒ హర్షవర్ధన్‌రాజు ఆదేశాలతో శనివారం ఉదయం ఆయా ప్రాంతాల్లో అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, సిఐలు విజయకుమార్, రాముడు, విజిలెన్స్ సిబ్బంది భక్తులను ,వారి ఆధార్‌కార్డులను, దర్శన టిక్కెట్లను తనిఖీ చేశారు. ఇదివరకే అలిపిరి వద్దనుండే భద్రతను కట్టుదిట్టం చేసిన పోలీసులు తిరుమలకొండపై డేగకళ్ళతో పహరాకాస్తున్నారు. ఆలయం పరిసరాలు, ఆలయ మాఢవీధులుల్లో పోలీసులు, విజిలెన్స్ నిఘాతో బాటు ఆక్టోపస్ బలగాలు మొహరించి పర్యవేక్షిస్తున్నారు.

# దేశం కోసం సైనికులు చేస్తున్న త్యాగాలకు సెల్యూట్,

## మన సైనికులకు అండగా ఉందాం

### - రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, సత్య కుమార్ యాదవ్



అనంతపురంలో నిర్వహిస్తున్న తిరంగ ర్యాలీ, పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు

**అనంతపురము, మే 17 ప్రభాతవార్త బ్యూరో** భారతదేశ సైనికుల శక్తి సామర్థ్యాలకు బాసటగా నిలుద్దామని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆపరేషన్ సింధూర్ కార్యక్రమంతో మన సైనికులు ఉగ్రవాదులను మట్టుపెట్టారని, మన సైనికులకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రులు పిలుపునిచ్చారు. ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం సందర్భంగా త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా తెలుపుతూ తిరంగా యాత్ర నిర్వహించారు. శనివారం అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న గ్రౌండ్ నుండి ప్రారంభమై టవర్ క్లాక్ మీదుగా.. సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న జాతీయ జెండా స్తంభం వరకు నిర్వహించిన తిరంగా యాత్రను రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, వై.సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. మంత్రులతో పాటు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మినారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివనారాయన్ శర్మ, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మాజీ సైనికులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, అన్ని వర్గాల నగర ప్రజలు, మహిళలు, యువత, విద్యార్థులు, ఎన్జీఓలు, సామాజిక సంస్థలు, విద్యావేత్తలు, డాక్టర్లు, లాయర్లు, ప్రొఫెషనల్స్, వ్యాపార సంస్థలు, టీచర్లు, పోలీసులు, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ క్యాడెట్స్, తదితరులు పాల్గొన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. సరిహద్దుల్లో ప్రాణాలను అడ్డేసి నిలిచిన సైనికులకు, సైనిక శక్తి సామర్థ్యాలకు బాసటగా నిలుస్తూ దేశం మొత్తం మీద జరుగుతున్నటువంటి తిరంగా యాత్రలో భాగంగా ఈరోజు నా అనంతపురం జిల్లాలో హాజరైన వేలాదిమందికి హృదయపూర్వక నమస్కారాలు తెలుపుతున్నామన్నారు. దేశం ఒక్కటే అన్నటు వంటిది మన గుండెచప్పుడని ఈ రోజు అర్థం అవుతుందన్నారు. ఇంత ఉదయాన్నే వేలమంది ఇక్కడ హాజర య్యారంటే దేశభక్తి ప్రతి గుండె చప్పుడుగా మారింది అనడానికి ఇంతకన్నా నిదర్శనం అవసరంలేదన్నారు. మొన్నటి దాకా సైన్యంలో పనిచేసిన ఉమ్మడి అనంతపురం జిల్లా వాసి అయిన ఎం.మురళినాయక్ ప్రాణాలు పోగొట్టుకోవడం జరిగిందని, వారు మన రక్షణ కోసం చేసినటువంటి త్యాగాలకు బాసటగా నిలవాలన్నారు. త్రివిధ దళాలకు సంబంధించిన సైన్యానికి మద్దతుగా ఈ దేశం మీ వెనకాలే ఉందని, దేశం కోసం మీరు చేస్తున్న త్యాగాలకు దేశం గుర్తిస్తుందని మేము మీకోసం సెల్యూట్ చేస్తున్నామన్నారు.

## అభయా యాప్ ద్వారా రోగులకు వైద్యసేవలు

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆస్పత్రులకు వెళ్ళే అవకాశంలేకుండానే అత్యావసర సమయాల్లో వైద్యసేవలు అందించేందుకు ప్రత్యేకమైన యాప్ అందుబాటులోకి వచ్చింది.ప్రభుత్వాసుపత్రులకు వెళ్ళినపుడు గతంలో రోగికి ఉన్న అనారోగ్య సమస్యలను వైద్యులు అడిగి తెలుసు కుం టుంటారు. దీని కోసం మనం పాత రికార్డులు తీసుకెళ్తుంటాం. ఒక్కోసారి అవి కనిపించకపోతే ఇబ్బందే. ఇప్పుడు ఆ అవసరం లేకుండా రోగి ఆరోగ్య చరిత్ర డిజిటలీకరణ చేస్తున్నారు. దీవల్ల సమయంతో పాటు వైద్య పరీక్షల ఖర్చులు తగ్గనున్నాయి. ప్రస్తుతం నమోదు ప్రక్రియ జరుగుతోంది.రోజుకి 50కి తక్కువ కాకుండా: ప్రస్తుతం ప్రభుత్వాసుపత్రిలో ఈ ప్రక్రియ కొనసాగుతోంది. రోజుకు 50 మంది రోగుల వివరాలు చొప్పున ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషనరీ(ఏబీడీఎం) యాప్‌లో నమోదు చేస్తున్నారు. దీని కోసం ఒక్కో ఆస్పత్రిలో ఒక్కో వ్యక్తిని నియమించారు. రోగి ఆధార్‌కార్డుకు అనుసంధానమైన చరవాణి సంఖ్య నమోదు చేసి,14 అంకెలతో ఉన్న ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య డిజిటల్ కార్డు జారీ చేస్తున్నారు.సెల్‌ఫోన్‌లో యాప్‌ను పెట్టుకునే అవకాశం కల్పించారు.

వైద్య సిబ్బంది రోగి ఆరోగ్య చరిత్ర ఏబీడీఎం యాప్‌లో నమోదు చేశాక రోగుల స్మార్ట్‌ఫోన్‌లోనే వారితోనే అభాయాప్‌ను డౌన్‌లోడ్ చేయిస్తున్నారు. ఈ యాప్ కలిగిన రోగి,

ఓపీ కేంద్రం వద్ద క్యూలైన్‌లో నిల్చోవాల్సిన అవసరం లేదు. ఓపీ చీటీలు ఇచ్చే చోట క్యూఆర్ కోడ్ స్కానర్‌ను ఏర్పాటు చేశారు. చరవాణిలో ఉన్న యాప్ సాయంతో స్కాన్ చేయగానే కొన్ని వివరాలు నమోదు చేయనమి చూపిస్తుంది. ఆ విధంగా నమోదు చేస్తే ఓపీ నెంబరు వస్తుంది. ఇందులోనే రోగికి అవసరమైన వైద్యుడి వివరాలు కూడ కనిపిస్తాయి.

దాని ఆధారంగా వైద్యుడిని సంప్రదిస్తే చాలు వైద్యసేవలు సులువుగా పొందవచ్చు.

## రూపాయికే సారవంతమైన మట్టి

### -రైతుల ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.రసాయన ఎరువుల వాడకంతో చప్పగా ఉన్న నేలలను సారవంతంగా మార్చుకోడానికి బహుళత ప్రయోజనాలను సర్కార్ కల్పిస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా స్వంత గ్రామాల పరిసరాల్లో ఉన్న చెరువు,జలాశయాల్లో మట్టిని పొలాల్లోకి తీసుకెళ్ళడానికి సర్కార్ అనుమతినిచ్చింది. మట్టిని పొలాల్లో కలపడం వల్ల పంట దిగుబడి రెట్టింపు స్థాయిలో వస్తుందన్న ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా మోతాదుకు మించి వాడుతున్న రసాయన మందులు, ఎరువులకు చెక్ పెట్టడానికి ఇదొక మంచి సదుపాయంగా ప్రభుత్వం తెలిపింది. మీటర్ లోతు దాకా: చెరువు,జలాశయాల్లోని ఒండ్రు మట్టిని అన్నదాతలు తమ పొలాల్లో తీసుకెళ్ళడానికి కూటమి ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఎక్కడికక్కడ జలవరనురల శాక (ఎంఐ) డివిజన్ల ఈఈలకు అర్జీ చేసుకోవాలి.నిర్ధేశిత ప్రాంతాల్లోని జలాశయాలు, చెరువు పరిస్థితిని బట్టి అనుమతిస్తారు. క్యూబిక్ మీటర్ ఒండ్రు మట్టిని తవ్వుకొని తీసుకెళ్ళడానికి రూపాయి చెల్లించాలి.,ఎప్పటికప్పుడు మట్టిని తీసుకెళ్ళాలి. గుట్టగా ఉంచకూడదు. ఒక మీటర్ లోతు దాకా మాత్రమే తవ్వుకోవాలి. జలాశయం/చెరువు కట్ట పక్కనే త్వకూడదని అధికారులు పేర్కొన్నారు. మండలాల ఏఈల ద్వారా ఈఈలకు ధరఖాస్తు చేసుకుంటే సత్తరమే అనుమతిస్తామని చెప్పారు.



## ఐ ఫోన్‌లోనూ ఎస్పీడిసిఎల్ మొబైల్‌యాప్

**తిరుపతి,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుజిల్లాల పరిధిలోని ఎస్‌పిడిసిఎల్ వినియోగదారుల సౌకర్యార్థం ఐఫోన్‌లో మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ వ్యవస్థ సిఎండి కె.సంతోషరావు తెలిపారు. గతంలో ఆండ్రాయిడ్ మొబైల్స్‌లో మాత్రమే ఎస్‌పిడిసిఎల్ యాప్ వినియోగదారులకు అందుబాటులో ఉండేదన్నారు. అయితే యాపిల్ ఐఫోన్ వినియోగదారులకు కూడా యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సంస్థ ఐటి విభాగం ఆధ్వర్యంలో ఇన్వెన్సిస్ సహకారంతో యాపిల్ ఐఒఎస్ మొబైల్‌యాప్‌ను రూపొందించామని వివరించారు. ఈ యాప్ ద్వారా ఇకపై యాపిల్ ఐఫోన్ వినియోగదారులు కూడా ఎస్‌పిడిసిఎల్ మొబైల్ యాప్‌సేవలను పొందవచ్చని సిఎండి తెలిపారు. వినియోగదారులు ఈ యాప్‌ను యాపిల్‌స్టోర్‌నుండి గానీ ఏపిఎస్‌పిడిసిఎల్ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. యాండ్రాయిడ్ యాప్ తరహాలోనే ఐఒఎస్ మొబైల్ యాప్‌లో కూడా సర్వీస్ నంబర్ నమోదు/తొలగింపు ,విద్యుత్ బిల్లు చెల్లింపు, మొబైల్ నంబర్ అనుసంధానం, చెల్లింపుల వివరాలు, వినియోగదారుని వివరాలు ,బిల్లు గణింపు తదితర సేవలు వినియోగించుకోవచ్చన్నారు.

## బెజవాడలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ భారీ మోసం

### - నిరుద్యోగుల నుండి లక్ష రూపాయలు దోచేసిన కేటుగాళ్లు

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:**నిరుద్యోగులకు ఉద్యోగం పేరుతో తెలివిగా ఎర వేసి,దండిగా దోచుకుని పరాయ్యారు,బెజవాడలో ఉద్యోగాలిప్పిస్తామని లక్షల రూపాయలు దోచేశారు. .ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగాలను ఇస్తామనే పేరుతో విజయవాడ మొగల్రాజపురం లోని నాగరాజు ట్రైనింగ్ అండ్ కన్సల్టెన్సీ సంస్థ మోసం చేసింది.ఒక్కొక్కరి వద్ద రూ.రెండు లక్షల నుండి రూ.మూడు లక్షల వరకు వసూలు చేసి బోర్డు తిప్పేశ్ళారు నాగరాజు ట్రైనింగ్ అండ్ కన్సల్టెన్సీ సంస్థ నిర్వాహకులు.,..మాచవరం పోలీసు స్టేషన్‌లో కంప్లయింట్ ఇచ్చినా న్యాయం జరగలేదని విజయవాడ పోలీసు కమీషనర్‌ను కలిసేందుకు వెళ్ళారు భాధితులు.రాష్ట్ర వ్యాప్తంగా వందలాది మంది భాధితులు ఉన్నారని అంటున్నారు భాధిత నిరుద్యోగులు.ఫిర్యాదు చేసి నెలరోజుల గడిచినా ఇప్పటి వరకు అరెస్ట్ చేయలేదని భాధితులు ఆరోపిస్తున్నారు. సంస్థ ప్రతినిథులు నాగరాజు అండ్ అండ్ హెచ్‌ఆర్ శిరీషను అరెస్ట్ చేయకుంబా మాచవరం పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు.మోసపోయిన వాళ్ళందరూ ఒకేసారి వచ్చి ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వాపోయారు. వారిపై చర్యలు తీసుకునే సరికి పది సంవత్సరాలైనా సమయం పట్టవచ్చు అని హేళనగా సమాధానం చెబుతున్నారని వాపోతున్నారు. దీంతో...చేసేది లేక విజయవాడ సీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేసేందుకు వెళ్ళిన భాధితులు తమకు న్యాయం చేయాలని సీపీ రాజశేఖర్ బాబు వేడుకుంటున్నారు.

## శ్రీశైలం ప్రాజెక్టు రక్షణ పనులకు రు.25.65 కోట్లతో టెండర్లు



**రాజంపేట అర్బన్, మే17 ప్రభాతవార్త** జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్ డి ఎస్ ఎ) హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు శ్రీశైలం ప్రాజెక్టు రక్షణ పనులపై దృష్టి సారించింది. శ్రీశైలం ప్రాజెక్టు సమగ్రతకే ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించిన తర్వాత జలవనరుల శాఖ స్పందించి వెంటనే రక్షణ పనులు ఈ సీజన్లోనే చేపట్టేందుకు 25.65 కోట్ల నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో శనివారం రక్షణ పనులు చేపట్టేందుకు టెండర్ ఉత్తర్వులు జారీ అయ్యాయి. శ్రీశైలం ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున వరద ఉధృతి ఏటా పెరుగుతుండడంతో డ్యామ్ రక్షణకు నిర్మాణాత్మక చర్యలు చేపట్టాల్సిన పరిస్థితి అనివార్యమని ఇప్పటికే నిపుణులు హెచ్చరించారు. ఈ హెచ్చరికల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం డ్యాన్స్ సేఫ్టీ అథారిటీ కి ఓ లేఖ రాసింది. శ్రీశైలం ప్రాజెక్టును పరిశీలించి సలహాలు, నివేదిక ఇవ్వాలని కోరింది. ఈ మేరకు ఎన్ డి ఎస్ ఏ చైర్మన్ అనిల్ జైన్ గత నెల 29న శ్రీశైలం ప్రాజెక్టును పరిశీలించారు. కేంద్ర జల సంఘం (సి డబ్ల్యూ సి) సహాయాన్ని కూడా తీసుకొని డ్యామ్ రక్షణకు తీసుకోవాల్సిన చర్యలను ఎన్డిఎస్ఏ సిఫార్సు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం దిగువ కుడిగట్టు పటిష్టపరిచేందుకు నిర్ణయం తీసుకుంది. అలాగే 780 అడుగుల నుంచి 550 అడుగుల వరకు కూడా అప్రోచ్ రోడ్డు నిర్మించాలని నిర్ణయం తీసుకుంది. ఇందుకు 20.93 కోట్లతో టెండర్లను పిలిచారు. అలాగే కుడి, ఎడమ కొండగట్టులకు 904 అడుగుల పైన గల భాగంలో షాట్ క్రీటింగ్ చేపట్టాలని కూడా నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు 4. 72 కోట్లు కేటాయించారు. ఈ మేరకు ఈ రెండు పనులకు టెండర్లను ఆహ్వానిస్తూ శ్రీశైలం ప్రాజెక్టు ఎస్.ఇ. టెండర్ ఉత్తర్వులు జారీ చేశారు. టెండర్లు దాఖలు చేసేందుకు జూన్ 2 చివరి గడువుగా పేర్కొన్నారు.

## పోలవరంపై కేంద్రానిది సవతి తల్లి ప్రేమ - పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**విజయవాడ,మే 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును ఉద్ధరిస్తున్నామని చెప్తున్నవన్నీ పచ్చి అబద్ధాలని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి ఆరోపించారు.రాష్ట్రానికి జీవనాడి లాంటి పోలవరంలో జీవం తీసి కుట్రపూరితంగా జీరో చేశారన్నారు."ఎక్స్" వేదికగా ప్రాజెక్ట్ లో నీటి నిల్వ ఎత్తు 45.7 మీటర్ల నుంచి 41.15కు తగ్గించి విధ్వంసం చేశారు. నీటి నిల్వ సామర్థం 119.4 గిలీదిలకు కుదించి బహుళార్ధ సాధక ప్రాజెక్టు కాస్త బ్యారేజీగా మార్చారు. ఆర్‌ఆర్ ప్యాకేజీని ఎగ్గొట్టేందుకు పోలవరాన్ని మొత్తంగా చంపేశారు. కేవలం రూ.22వేల కోట్ల మిగులు కోసం రాష్ట్ర ప్రయోజనాలను బీజేపీ ఘోరంగా దెబ్బతీస్తుంది. గ్రావిటీ బేస్డ్ ప్రాజెక్ట్ ఎత్తు తగ్గించి ఎత్తిపోతల పథకంగా మారుస్తున్నారు. 41.15 మీటర్ల ఎత్తులో నీటిని నిల్వ చేస్తే కుడి, ఎడమ కాలువలకు సహజంగా నీరు పారదనే నిపుణుల హెచ్చరికలు బేఖాతర్ చేస్తున్నారు. ఎత్తు తగ్గింపుతో ప్రాజెక్టుకు తీవ్ర నష్టం జరుగుతుంటే కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రయోజనాల కన్నా మోడీ గారి ప్రయోజనాలే మిన్న అన్నారు. నీటి నిల్వ ఎత్తు తగ్గింపుపై చంద్రబాబు గారి తీరు చూస్తుంటే "జంకు లేని బొంకు తత్వం" అన్నట్లు ఉంది. బనకచర్ల మీదున్న ప్రేమ బాబు గారికి పోలవరం మీద లేదు. అనుసంధానం అనుమతుల మీద పెట్టిన శ్రద్ధ .. పోలవరానికి పూర్తిస్థాయి నిధుల సాధన మీద పెట్టడం లేదు.పార్లమెంట్ వేదికగా 41.15 మీటర్ల నీటి నిల్వ ఎత్తు వరకే నిధులు పరిమితం చేస్తామని బీజేపీ చెబుతుంటే నిలదీసే దమ్ము కూటమిలోని టీడీపీ, జనసేన సభ్యులకు లేదు. పోలవరానికి శుభవార్త చెప్తామంటూ ఈ నెల 28న సమీక్ష చేస్తున్న ప్రధాని మోడీకి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. జాతీయ ప్రాజెక్టుగా పోలవరం బాధ్యత పూర్తిగా కేంద్రానిదే. ప్రాజెక్ట్ నిర్మాణంలో ఫేజ్ 1, ఫేజ్ 2లు మాకొద్దు అన్నారు. మొదటి దీశిళి ప్రకారం నీటి నిల్వ సామర్థం 45.7 మీటర్ల ఎత్తుకు ప్రాజెక్ట్ నిర్మాణం ఇప్పుడు జరగాల్సిందే. ప్రాజెక్ట్ గరిష్ట నీటిమట్టం 194.6 టీఎంసీలుగా ఉండాల్సిందేనన్నారు. పోలవరం ద్వారా 30 లక్షల ఎకరాలకు సాగునీరు, 28.50లక్షల మందికి తాగునీరు ఇవ్వాల్సిందే. 45.7 మీటర్ల ఎత్తు ప్రకారం ఆ ఆ ప్యాకేజీలో మిగిలిన 94వేల కుటుంబాలకు 100శాతం పరిహారం ఇవ్వాలన్నారు. మీ స్వార్థ రాజకీయాలను పక్కన పెట్టి, పోలవరం ప్రయోజనాలను కాపాడాలని రాష్ట్ర ప్రజలు, రైతాంగం పక్షాన చేతులు జోడించి వేడుకుంటున్నామన్నారు.

# తిరుమల సమాచారం

## తిరుమల పరిశుభ్రత మనందరి బాధ్యత

### - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో అదనపు ఇఒ చౌదరి



**తిరుమల,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధిచెందిన పుణ్యక్షేత్రం తిరుమల పరిశుభ్రత మనందరిపై ఉందని, ఇక్కడకు వచ్చే యాత్రికులు కూడా స్వచ్ఛతిరుమలకు సహకరించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. తిరుమల క్షేత్రానికి లక్షమంది భక్తులు వస్తున్నారని, పరిశుభ్రత కాపాడుకోవాల్సిన అవసరం స్థానికులపై కూడా ఉందన్నారు.స్వచ్ఛతకు తిలోదకాలు ఇవ్వకుండా భక్తులకు పరిశుభ్రమైన ఆహారం అందించాలన్నారు.వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకుని భక్తులకు దుకాణాల వద్ద మంచినీరు అందించి పరోపకారం చేయాలన్నారు. స్వచ్ఛాంధ్రలో భాగంగా శనివారం ఉదయం తిరుమలలోని బాలాజీనగర్‌లో స్వచ్ఛతిరుమల కార్యక్రమం చేపట్టారు. డిప్యూటీ ఇఒ సోమన్‌నారాయణన్,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఆరోగ్యఅధికారి మధుసూదన్,విఎస్ఒ సురేంద్ర,ఆరోగ్యవిభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవారి ఆశీస్సుల కోసం తిరుమలలో కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి



**తిరుమల,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి శనివారం మధ్యాహ్నం తిరుమలకు చేరుకున్నారు. పద్మావతివిశ్రాంతి భవనం సముదాయంలోని శ్రీకృష్ణ అతిధిగృహం వద్ద కేంద్రమంత్రికి డిప్యూటీ ఇఒ (ఆర్1)భాస్కర్, ఓఎస్‌డి సత్రానాయక్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. రాత్రికి ఇక్కడే బసచేసి ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకుంటారు.

## శ్రీవారి దర్శనంతో ఆనందం:మహారాష్ట్ర మంత్రి రాధాకృష్ణ



**తిరుమల,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉందని, స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని మహారాష్ట్ర మంత్రి రాధాకృష్ణ తెలిపారు.తిరుమలలో భక్తులకు దర్శన ఏర్పాట్లు బావున్నాయని, భక్తులు సంతోషంగా స్వామివారిని దర్శనం చేసుకోగలుగుతున్నారన్నారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన కుటుంబంతో కలసి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవాణి ట్రస్ట్ నిధులతో పక్కాగా ఆలయాల నిర్వహణ

### - నిరాదరణకు గురైన ఆలయాల్లో ధూపదీపనైవేద్యాలకు సహకారం :టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,మే 17 ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన హిందూ ధర్మాన్ని మరింత విస్తృతంగా జనబాహుళ్యంలోనికి తీసుకెళ్ళేందుకు ఆలయాల నిర్మాణాలు పక్కాగా నిర్వ హించేందుకు శ్రీవాణి ట్రస్ట్ నిధులు దోహదపడుతాయని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. నిరాదరణకు గురైన ఆలయాల ధూపదీపనైవేద్యాల నిర్వహణకు ప్రణాళికలు,వెనుకబడిన ప్రాంతాల్లో నిర్మించిన ఆలయాల నిర్వహణకోసం ప్రత్యేకంగా యంత్రాంగాన్ని రూపొందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. శనివారం సాయంత్రం టిటిడి పరిపాలనభవనంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, ఎఫ్ఎసిఎఒ బాలాజీ. సిఇ సత్యనారాయణతో కలసి ఇఒ శ్యామలరావు సమీక్షించారు. శ్రీవాణి ట్రస్ట్‌లో ప్రస్తుతం ఉన్న నిబంధనలను పున:సమీక్షించుకుని మరింత మెరుగ్గా, పారదర్శకంగా ఉండేలా ప్రణాళికలు తయారుచేయాలని ఇఒ ఆదేశించారు. సనాతనధర్మాన్ని జనంలోకి తీసుకెళ్ళేందుకు ఆలయాల నిర్మాణాలు పునాదుల్లాంటివని, ఆలయాల నిర్మాణాలతో దైవచింతన,ఆధ్యాత్మికత, సేవాభావం సమభావంతో మానవ సంబంధాలు పెరుగుతాయన్నారు. ఇప్పటికే సమరసత సేవాఫౌండేషన్, దేవాదాయశాఖ సంయుక్తంగా నిర్మితమవుతున్న ఆలయాల ప్రస్తుత స్థితి, జీర్ణోద్ధారణ పనులు ఏ దశలో ఉన్నాయో నివేదిక తయారుచేయాలన్నారు. ఆలయాల నిర్మాణం జరుగుతున్నపుడు, పూర్తయిన తరువాత ఆలయాల నిర్వహణను టిటిడి తరచూ తనిఖీలు చేపట్టాలని ఇఒ సూచించారు.


## వేసవిసెలవులు.. వారాంతం - భక్తులతో కొండ కిటకిట

### - వెంకన్న సర్వదర్శనానికి 20గంటలు



**తిరుమల,మే 17 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమంది భక్తులు తిరుమలకు చేరుకోవడంతో కొండ కిటకిటలాడుతోంది. వేసవి సెలవులు.. ఆపై వారాంతం శని,ఆదివారాలు కలసి రావడంతో శనివారం ఉదయం 6గంటలకే తిరుమలలో భక్తులు పోటెత్తారు. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపలకు చేరాయి. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 18గంటలు సమయం పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో ఐదుగంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. దీంతో టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. అసలే వేసవిసెలవులు....ఆపై తమతమ మొక్కుబడులు తీర్చుకునేందుకు సామాన్యభక్తులు పెద్ద సంఖ్యలో ఏడుకొండలకు చేరుకుంటుండటంతో తిరుమల కిటకిటలాడుతోంది. వైకుంఠం కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. శనివారం సాయంత్రం వరకు 49వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా 20వేలమంది భక్తులు అర్థరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. శని,ఆదివారాలు భక్తులు భారీగా తిరుమలకు రావడం పరిపాటి.

## తిరుమలను పలకరించిన 'నైరుతి' - మోస్తరు వర్షంతో భక్తులకు ఉపశమనం



**తిరుమల,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతిరుతుపవనాలు సకాలంలో ప్రభావం చూపడంతో శనివారం సాయంత్రం కొంతసమయం మోస్తరుగా వర్షం కురిసింది. మధ్యాహ్నం ఆకాశం మేఘావృతమై చల్లటిగాలులు వీచినా సాయంత్రం 4.30గంటల ప్రాంతంలో వర్షం మొదలైంది. బలమైన గాలులు, వర్షంతో తిరుమలకొండ సేదదీరింది. వేసవిలో ఎండవేడికి తట్టుకోలేని భక్తులకు కాస్త వర్షం ఉపశమనం కలిగించింది.

ఇటీవల మాజీ మంత్రి హరీష్‌రావు ప్రభుత్వం ధాన్యంసేకరణలో వైఫల్యాన్ని ఎండగడుతున్నారు. రైతులు చనిపోతుంటే పట్టించుకోకుండా అందాల పోటీల మీద రివ్యూలు పెడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి తీరు.. రోమ్ నగరం తగులబడుతుంటే నీరో చక్రవర్తిఫిడేల్ వాయించినట్టుగా ఉన్నదని ఎద్దేవా చేశారు. తెలంగాణలో వచ్చే పదిరోజుల్లో నైరుతి రుతుపవనాలు ప్రవేశించనున్నాయి. రైతులు సాగు స్నాహాలు చేసుకోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే పడిగాపు కాస్తున్నారు. ధాన్యం ఎప్పుడు మిల్లుకు తరలిస్తారో కొందరు ఎదురు చూస్తుంటే, మరికొందరు నగదు ఎప్పుడు బ్యాంకు ఖాతాలో చేరుతుందో అని ఎదురు చూస్తున్నారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన దొడ్డు,సన్నరకం ధాన్యానికి సంబంధించిన కనీస మద్దతు ధరకు మొత్తంరూ.3328.36 కోట్లు రైతులకు చెల్లించలేదు. కొనుగోలు చేసిన 48 గంటల్లోనే చెల్లిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా ఉంది. పౌర సరఫరాల సంస్థకు చెందిన ఓపీఎంఎస్ సాఫ్ట్‌వేర్ పోర్టల్లో ధాన్యం కొనుగోళ్ల వివరాలు నమోదు చేశాకే రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతాయి. ఇంకా తెలంగాణలో 19 లక్ష మె.ట.పైగా వివరాల నమోదు చేయాల్సి ఉంది.సివిల్ సప్లయ్ సన్నాలకు చెల్లించాల్సిన బోనస్ బకాయిలు ఖరీఫ్‌కు చెందినవి రూ.250 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉంది. రబీ సీజన్ సన్నాలకు సంబంధించి రూ.767కోట్ల బోనస్ చెల్లింపులు ఇంకా చేపట్టలేదు. ధాన్యం కొనుగోలు కేంద్రా ల్లో కనీస వసతులు లేక వడదెబ్బతో ధాన్యం రాశులపైనే రైతులు ప్రాణాలు వదులుతున్నా రని, ఇవి ముమ్మాటికీ కాంగ్రెస్ నిర్లక్ష్యంతో జరిగిన హత్యలేనని, రేవంత్‌రెడ్డి బాధ్యత వహించాలని హరీష్ డిమాండ్ చేశారు. చనిపోయిన రైతు కుటుంబాలకు రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ బిఆర్ఎస్ డిమాండ్ చేస్తే రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని బిజెపి డిమాండ్ చేస్తున్నది.

# మబ్బులు ముసురుతున్నా రైతుకు వెతలే!

**భాగ్యనగర్ భాస్కర్ కుమార్**

'నాదని భూమిని నమ్మేవాడికి నాగలిపట్టి దున్నేవాడికి ఉన్నది ఎంతో సంతృప్తి ఉందిరా సుఖ సంపత్తి' -1971లో వచ్చిన రైతుబిడ్డ సినిమాలో కొసరాజు రాసిన పాటకు భిన్నంగా ప్రపంచీకరణతో వచ్చిన మార్పులతో రైతుబతుకు తల్లకిందై 'అన్నదాత జీవితమల్లా అశాంతేరా' అని పాడుకోనేలా తయారైంది. ప్రకృతి ప్రకోపంతో ఓవైపు తెలంగాణ రైతు తల్లడిల్లుతుంటే మరోవైపు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులు తాలు, తరుగు, చేట, సడెం అంటూ కొల్లగొడుతున్నారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలో జెట్టిరాజు అనే రైతుక్వింటాకు 10కిలోల తరుగుతీస్తున్నారని ఆత్మహత్య చేసుకున్నారు. ముగిసిన వ్యవసాయ సంవత్సరంలో ఖరీఫ్, రబీ సీజన్‌లు కలిపి రైతుల నుంచి రూ.6283 కోట్లు మార్కెట్‌లో దళారులు దోచుకున్నారు. రబీ సీజన్‌లోనే ఇప్పటి వరకు 13లక్షల టన్నుల ధాన్యం తరుగు, తాలు రూపంలో దళారుల గిడ్డంగుల్లోకి చేరుతోన్నది. టన్ను ధాన్యానికి 22వేల చొప్పున ధర కడితే సుమారు రూ.2860 కోట్లు. ఈ సీజన్ రైతు కష్టాన్ని దోచుకున్నారు. ఖరీఫ్,రబీ సీజన్‌లో 281లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి తెలంగాణలో జరిగింది. యాసంగి సీజన్‌లోనే 127లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి కాగా అందులో 70.13 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు కేంద్రాలకు విక్రయానికి వస్తాయని అంచనా వేశారు. శుక్రవారం నాటికి 44.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. 40కిలోల గన్నీ బ్యాగు 850 గ్రాముల బరువు వుంటుంది. ధాన్యం తూకం వేసేప్పుడు 40.850 గ్రాములు మాత్రమే తూకం వేయాలి. కొనుగోలు కేంద్రాల్లో తరుగు, తాలు, తేమ అంటూ పేచిపెడుతూ నాలుగున్నర కిలోలు అధికంగా తూకం వేస్తున్నారు. క్వింటాల్‌కు పది కిలోలు తరుగు దళారుల జేబుల్లో నింపుకొంటుంటే రైతు కళ్లలో కన్నీళ్లు నింపుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. ధాన్యం సేకరణలో కూడా జాప్యం జరుగుతుండటంతో రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో ఇద్దరు మహిళా రైతులతో పాటు పదకొండు మంది రైతులు ఎండదెబ్బతో మృతి చెందారు. ఒక రైతు తాను అమ్మకాని తీసుకొచ్చిన వరిధాన్యం కుప్పపైనే మృతి చెందిన హృదయవిదారకమైన దృశ్యం ఈ రబీసీజన్‌లో ఆవిష్కృతమైంది. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని కుమ్మరికుంట్లకు చెందిన ఎండీ యాకూబ్ 38 రోజుల క్రితం వరి కోసి గ్రామంలోని ప్రాథమిక సహకార సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లు పోశాడు. పూర్తిస్థాయిలో ఆరబెట్టిన తరువాత తేమశాతం వచ్చినా తన వడ్లు కాంటాలు పెట్టకుండా తాత్సారం చేస్తుండటంతో సోమవారం ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యా



యత్నం చేశాడు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్మడానికి అన్నదాతలు ఆపసోపాలు పడుతున్నారు.సాయంత్రం ఆకాశం మేఘావృతం వుతుండటంతోపాటు కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ల కొరత ఉండటంతో ధాన్యం తడిసిపోతుందని అన్నదాత ఆందోళన చెందుతున్నారు. దాదాపు 60 శాతం కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు దుబాటులో లేవు. కేంద్రాలకు ఊహించిన దానికంటే ఎక్కువ ధాన్యం రావడంతో జాప్యం భగుతోంది. దీనికితోడు తేమ పేరుతో కేంద్రాల నిర్వాహకులు అధిక తూకం వేస్తుండటంతో కర్షకులు నష్టపోతున్నారు. తెలంగాణలో ఆర్థిక సంక్షోభం పెరిగిపోతుండటంతో అనంతకోటి దరిద్రాలకు శతకోటి ఉపాయాలు అన్నట్లుధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దొంగలు కూడా పెరిగిపోతున్నారు. రాళ్లతో రైతులపై దాడులు చేసి ధాన్యం ఎత్తుకుపోయే ముఠా కూడా ఇటీవల తయారైంది. రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు కొందరు తమ అక్రమార్జనకు అనువుగా మలచుకుంటున్నారు. అరికట్టాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహించటంతో అన్నదాతలు నిలువు దోపిడీకి గురవుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు వర్షానికి తడవకుండా కాపాడుకోవడానికి వారు నానా తంటాలు పడుతున్నారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టడానికి కుటుంబ సభ్యులందరూ శ్రమిస్తున్నారు. తెలంగాణలో యాసంగిలో 54.89లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. రైతులకు మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 8381ఇందిరా క్రాంతి, పీఏసీఎస్. మార్కెట్యార్డు, డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. దొడ్డురకం ధాన్యం క్వింటాలుకు రూ.2,320,సన్నరకానికి రూ.2,320, బోనస్ రూ.500లను ప్రభుత్వం ప్రకటించింది. వరికోతలు పూర్తిచేసి నెలరోజులు గడిచింది. 127 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రబీలో పంట దిగుబడిగా వస్తుందనీ అంచనా వేయగా 100లక్షల మెట్రిక్ టన్నులలోపే దిగుబడి అయింది 70లక్షల మె.ట ధాన్యం కొంటామనీ ప్రభుత్వం ప్రకటించినా కొనుగోలు కేంద్రాల్లో గోనె సంచులు లేక తేమ యంత్రాలు పనిచేయక అకాల వర్షంతో కొనుగోళ్ల జాప్యం చేయడంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు పేరుకుపోయాయి. తూకాల్లో జాప్యం, లారీల కొరత రైతులకు తీవ్ర మానసిక ఇబ్బందిగా మారింది. అకాల వర్షాలతో పలుకొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దవుతోంది. భారీ ఈదురుగాలు లకు టార్పాలిన్లు ఎగిరిపోతున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో దోపిడి మాత్రం ఆగడంలేదు. తుంగతుర్తి మండలంలోని కేంద్రాల నిర్వాహకులు కొందరు రైతుల నుంచి వంద బస్తాలకు ఒక డబ్బా, ఆపైన బస్తాలకు బస్తా వడ్లు వసూలు చేస్తున్నారు. తామేమీ తక్కువ కాదన్నట్లు హమాలీలు కూడా అదనంగా వడ్లుకాదంటే నగదు వసూలు చేస్తున్నారు.వాస్తవానికి ధాన్యం బస్తా 41కిలోలు తూకం వేయాల్సి ఉండగా 41,200 కిలోలు తూకం వేస్తున్నారు. ఈ లెక్కన క్వింటాకు అరకిలో దగాచేస్తున్నారు. దీనికితోడు లారీ డ్రైవర్ మామూలు పేరుతో బస్తా ఒక్కంటికి రూ.2చొప్పున వసూలు చేస్తున్నారు. నిర్వాహకులు ఇప్పటికే ఒక్కో కేంద్రం నుంచి 30 క్వింటాళ్ల వరకు రైతుల పేరునలారీల్లో తరలించినట్లు తెలుస్తోంది. కొనుగోళ్ల పూర్తయ్యే నాటికి నిర్వాహకులు, హమాలీలు కలిసి ఇంకెంత సమకూర్చుకుంటారోనని రైతులు వాపోతున్నారు.ఖమ్మం జిల్లాలోని కూసుమంచి, నేలకొండపల్లి, వైరా, తల్లాడ, ఏన్కూరు, కల్లూరు, పెనుబల్లి, వేంసూర్ మండలాల్లో నిజామాబాద్ జిల్లా లోని ధర్పల్లి.ఇందల్వాయి, నందిపేట,రెంజల్ మండలాల్లో రైతుల నుంచి లారీ డ్రైవర్లు డబ్బులు వసూలు చేస్తున్నారు. కామారెడ్డి జిల్లాలో లింగంపల్లి, నిజాంసాగర్ తదితర మండలాల్లోనూ ఇదే సమస్య. మహబూబా బాద్ జిల్లాలోని పెద్దవంగర, నర్సింహుల పేట, ఇనుగుర్తి మండలాల్లోని కొన్ని సహకార సంఘాల కొనుగోలు కేంద్రాలు, మరికొన్ని ఐకేపీ కేంద్రాల వద్ద ఎంతో కొంత ఇవ్వకపోతే ధాన్యం తరలించడం లేదని రైతులు వాపోతున్నారు.వరంగల్ జిల్లాలో బస్తాకు ఇంత అని కాకుండా ధాన్యం అమ్మిన రైతు నుంచి రూ.300వసూలు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి పడిగాపులు కాయలేని పరిస్థితుల్లో డబ్బులు ఇవ్వక తప్పటంలేదని రైతులు వాపోతున్నారు.



తూకం వేసిన ధాన్యం మిల్లుకు చేరేవరకు వారం పదిరోజుల అవుతుండటంతో ఎండిపోయి బరువు తగ్గుతోందని బరువుతగ్గిందని కోత పెడుతున్నారని రైతుల అంటున్నారు. లారీ డ్రైవరు కూడా బస్తాకు రూ.2 చొప్పున ఎన్ని బస్తాలుతెస్తే అన్ని రూపాయలు ముడుపులు చెల్లించుకుంటున్నారు రైతులు. కొనుగోళ్లు చివరి దశకు చేరుకున్న ఈక్రమంలో అన్నదాతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మిల్లు వద్ద క్వింటాకు రూ.5 ఇస్తుంటే కొనుగోలు కేంద్రం వద్దక్వింటా లారీలోకి ఎక్కిస్తే రూ.14నుంచి రూ.15 ఇస్తుంటారు. దీంతో హమాలీలు.. పక్క జిల్లాల్లో కొనుగోళ్ల వద్దకు వెళ్తున్నారు. దీంతో లారీల్లోంచి ధాన్యం మిల్లుల వద్ద ఆన్ లోడింగ్ ఆలస్యమవుతోంది. ఇది సదరు మిల్లరు ట్రక్ తయారీపై పడుతోంది. కాంటా వేశాక మిల్లుకు తరలించటంలో ఆలస్యం ఆన్లోడింగ్లో జాప్యంతో వడ్లు ఎండిపోతున్నాయి. కాంటాలు వేసిన చోట తూకానికి.. మిల్లరు ఇచ్చే ట్రక్లో తూకానికి వ్యత్యాసాలుంటున్నాయి. దీంతో వివాదాలు తలెత్తుతున్నాయి. తాము అమ్మిన సరకు తక్కువగా చూపారంటూ రైతులు ఫిర్యాదులు చేస్తున్నారు. ఇప్పటికైనా రైతు క్షేమం కోసం ప్రభుత్వం సమాజం కదలిరావాలి. ●

# మళ్లీ పేర్ల కయ్యం!

**ఎ.వి.వి ప్రసాద్**

అరుణాచల్ ప్రదేశ్

గిల్లికజ్జాలు పెట్టుకోవడంలో పాకిస్థాన్ కంటె రెండాకులుఎక్కువే చదివింది చైనా. కానీ పాక్ మాదిరిగా ఏ ఉగ్రవాదం మీదో ఆధారపడి ప్రత్యక్ష దాడికిప్రయత్నించదు. మూలాల నుంచి మొక్కను పెకలించే దౌత్యవివాదాల ద్వారా ఆక్రమణలకు ప్రయత్నిస్తూంటుంది. కాశ్మీర్ విషయంలో పాక్ తగాదా పడుతున్నట్లే, అరుణాచల్ ప్రదేశ్ విషయంలో చైనా మనమీద పెత్తనం చెలాయించాలని చూస్తోంది. ఈ తగాదా ఇప్పటిది కాకపోయినా, అప్పుడప్పుడు గుర్తుచేస్తూ భారత్‌కు శిరోభారం పెంచుతోంది. పహల్గాంలో ఉగ్రదాడి తర్వాత పాక్‌లోని కొన్ని ఉగ్రశిబిరాలపై మన సైన్యం దాడులు జరపడంతో యుద్ధం దిశగా పరిస్థితులు పరిణమిస్తున్న వేళ.. చైనా కూడా భారత్‌ను ఇరుకున పెట్టే ప్రయత్నాలు మరోసారి మొదలు పెట్టింది. దానిలో ఒక భాగమే అరుణాచల్‌లోని కొన్ని ప్రాంతాలకు పేర్లు మార్చి చైనా తాను భావించిన పేర్లు పెట్టడం. పొరిగింటిలోని వారి పిల్లలకు పేర్లుమార్చాలని ఎవరైనా అనుకుంటారా! అనుకుంటే మాత్రం మార్చగలరా? ఆ మాత్రం ఇంగిత జ్ఞానం లేక కాదు.. కానీ ఏదో విధంగా కయ్యానికి కాలు దువ్వాలన్నదే చైనా సంకల్పం. దాదాపు పదేళ్లుగా ఈ ' పేర్ల మార్పిడి' ప్రక్రియతో చైనా వృథా ప్రయత్నం చేస్తూనే ఉంది. భారత్ ఎన్ని రకాలుగా నిరసనలు ప్రకటించినా, దౌత్య పరంగా ఎన్ని చర్చలు జరిపినా ' అబ్బే! అదేం లేదు.. ఊరికేనే' అంటూనే అరుణాచల్ పై అధికారం చెలాయించడానికి చైనా ఏదో ఒక కుట్ర పన్నుతూనే ఉంది. అరుణాచల్ తమదే అని చెప్తూ రాష్ట్రం పేరునే 'జంగ్నాన్' గా గతంలోనే మార్చేసింది.అనేక ప్రాంతాలు,గ్రామాల పేర్లను ఇప్పటికి అయిదు మార్లు మార్పులు చేసి సొంత పేర్లతో పిలుస్తోంది. అరుణాచల్‌ను చైనాలో అంతర్భాగంగా భావిస్తూ తానుమార్చిన పేర్లతో మ్యాప్‌ను కూడా తయారు చేసి ప్రపంచానికి చూపుతోంది. ఈ దుందుడుకు చర్యలన్నిటిని భారత్ ఎప్పటికప్పుడు ఖండిస్తూ 'అరుణాచల్ భారత్‌లో అంతర్భాగం. చైనా వాదాన్ని తిరస్కరిస్తున్నాం' అంటూ ప్రపంచ వేదికలపై ఎన్నోమార్లు ప్రకటించింది కూడా. అయినా చైనా వక్రబుద్ధిలో మార్పు రాకపోవడమే విచిత్రం. ఒక వంక పాక్‌తో తాజా ఉద్రిక్తతలు పూర్తిగా చల్లారకుండానే గతవారం చైనా కొత్త మంట పెట్టింది. టిబెట్‌కు దక్షిణ ప్రాంతంగా అరుణాచల్‌ను చైనా భావిస్తోంది కానీ భారత్ అంతర్భాగంగా మాత్రం గుర్తించడం లేదు. ఇది ప్రాదేశిక హద్దులు తెలియకపోవడం వల్ల కాదు, చైనా దురహంకార, దురాక్రమణ ధోరణి వల్లనే. భారత్ చుట్టూ ఇప్పటికే అనేక రకాలుగా, చాలా వ్యూహాత్మకంగా చైనా దురాక్రమణలకు పాల్పడుతున్నట్లే కనిపిస్తుంది. భారత్ చుట్టూ సముద్ర తీర ప్రాంతాల్లో వ్యూహాత్మకంగా తన ప్రాబల్యం పెంచుకుంటోంది. పాక్‌లో గ్వాదర్ పోర్ట్, శ్రీలంకలో హంబంటోటా పోర్ట్,బంగ్లాదేశ్‌లో చిట్టగాంగ్ పోర్ట్, మయన్మార్‌లో కయాక్ప్యూ పోర్ట్‌లపై పెత్తనం సాగిస్తూతద్వారా భారత్‌కు తరచుగా ఇబ్బందులను సృష్టించే యత్నాలు చేస్తోంది.



డ్రాగన్


చైనా హ్యాకర్ల ద్వారా భారత్‌లోని కీలక సంస్థలపై సైబర్‌దాడులు కూడా పెంచుతోంది. ఈ చర్యలన్నీ భారత్‌కు నిరంతరం నిద్ర పట్టకుండా చేయాలనే. కొద్ది రోజులుగా చైనా గూఢచారి నౌక ఒకటి భారత్ సముద్ర జలాల్లో సంచరించడం కూడా అటువంటిదే. భారతీయ నౌకల కదలికలు, నిఘా,ప్రతిస్పందనసామర్థ్యం, జలాంతర్గాముల కదలికలను హైడ్రోగ్రాఫిక్ పరికరాల సాయంతో చైనా నౌక పసిగడుతోందని నిపుణులు అంటున్నారు.'ఆపరేషన్ సిందూర్' తర్వాత మన నౌకాదళం అరేబియా సముద్రం, హిందూ మహాసముద్రం ఉత్తరతీరం వైపు చాలా అప్రమత్తంగా ఉంటోంది. ఎందుకంటే పాక్‌తో తాజాగా జరిగిన పోరు తాటాకు చప్పుళ్ల వంటిది కాదు. మరికొంచెం ముందుకు వెళ్లి ఉంటే,రెండు దేశాలకు జరిగే నష్టాన్ని అంచనా వేయలేం.కానీ బెడద పాక్‌తో తప్పినంత మాత్రాన సరిపోదు కదా! అదే సమయంలో చైనా కవ్వింపులు మొదలయ్యాయి. చైనా గూఢచారి నౌకలో అత్యంత అధునాతన సెన్సర్లుకూడా ఉన్నాయనిఅంటున్నారు. వాటివల్ల మన ఐఎన్ఎస్ విక్రాంత్ సహా, యుద్ధ నౌకల కదలికలను చైనా పసిగట్టి ఏదైనా ముప్పు తేవడానికి ప్రయత్నించవచ్చు. బెల్ట్‌అండ్ రోడ్ ఇనీషియేటివ్ కింద చైనా పాక్ ఎకనమిక్ కారిడార్ నిర్మాణం జరుగుతోంది. పాక్ ఆక్రమిత కాశ్మీర్ గుండా సీపెక్ ప్రాజెక్టును నిర్మించడంపై భారత్ మొదటి నుంచి అభ్యంతరం చెబుతూనే ఉంది. అయినా చైనా ఈ ప్రాజెక్టును కొనసాగిస్తూనే ఉంది. ప్రాజెక్టు పనులు పూర్తి కావాలంటే పాక్‌లో రాజకీయంగా, ఆర్థికంగా స్థిరమైన పరిస్థితులుండాలి. చైనా నిఘా పెట్టడానికి ఇదికూడా ఒక కారణం కావొచ్చని తెలుస్తోంది. ఇలా ఏదో ఒక రకంగా భారత్‌కు 'స్థిమితం' లేకుండా చేయడమే చైనా వ్యూహం. డ్రాగన్ దేశం ఎప్పుడు ఏం చేస్తుందోననే అంశంపై భారత్ తన దృష్టిని కేంద్రీకరించవలసిరావడంతో ప్రాధమ్యాలు కూడా మారిపోతుంటాయి. పాక్ వైపు కంటె చైనా వైపు ఎక్కువ దృష్టి పెట్టిన సమయంలో దాయాది దేశం మళ్లీ ఏ కుట్రకైనా పాల్పడవచ్చు. పేర్ల మార్పు వ్యూహం కూడా అటువంటిదే. అరుణాచల్‌లోని 27 ప్రాంతాలకు తాజాగా చైనా తాననుకున్న పేర్లను పెట్టింది. చైనా ఇలాపేర్లుమార్చడం ఇది ఐదోసారి. ఇంతకు ముందు 2017, 21, 23, 24 లో నాలుగుసార్లు చాలా గ్రామాలకు కొత్త పేర్లుపెట్టింది. దాదాపు 90 ప్రాంతాలు, గ్రామాల పేర్లను ఇప్పటిదాకా మార్చేసింది. గత సంవత్సరం నాలుగో విడతలో 30 ప్రాంతాల పేర్లు మార్చినప్పుడు భారత్ చాలా తీవ్రంగానే ప్రతిస్పందించింది.అయినా వక్రబుద్ధిమార్చుకోని చైనా గత బుధవారం (14,మే ) మరో 27 ప్రాంతాల పేర్లు మార్చినట్లు ప్రకటించింది. ఇది పైకి చిన్నదిగా కనిపించినా చాలా ప్రమాదకరమైన అంశమే. పాక్ చేసే ప్రత్యక్ష దాడి కంటే ఎక్కువ ప్రమాదకరం. భారత్ తగిన విధంగా వ్యూహం రూపొందించకపోతే ముందు ముందు మరిన్ని సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ●

# మరో కొత్త 'సుంకం'!

**గన్ని మోహన్**

అమెరికా

ప్రపంచంలో ఎన్నడూ వినని, చూడని కొత్త చట్టాలు, బిల్లులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచ దేశాలు చూస్తున్నాయి. డోజ్ వ్యవస్థను స్థాపించి ప్రభుత్వ ఉద్యోగుల్లో కోత విధించడం, ఖజానాకు భారం అనిపిస్తే చాలు ఎలాంటి చర్యనైనా చేపట్టేందుకు ట్రంప్ వెనకాడటంలేదు. ఈక్రమంలో దేశ అత్యున్నత న్యాయవ్యవస్థ నుంచి చీవాట్లు ఎదురవుతున్నా కూడా ట్రంప్ తనదారిలో తాను వెళ్లడం అలవాటుగా మార్చేసుకున్నారు. మనం మళ్లీగ్రేట్ అమెరికాను నిర్మిద్దాం, అమెరికా ఫస్ట్, అమెరికన్ ఫస్ట్‌నినాదమే లక్ష్యంగా వెళుతున్న ట్రంప్‌ముందు వలసదారులపై వేటువేసారు. ఫలితంగాసుమారు ఆరులక్షలమందికిపైగా స్వదేశాలకు పలాయనం చిత్తగించారు. ఉక్రెయిన్ యుద్ధం ముగించేస్తామంటూ పుతిన్‌తో తానుమాట్లాడితే తప్ప సంధి కుదరదని చెపుతున్న ట్రంప్ పాకిస్థాన్ భారత్‌ల మధ్య నేనే మధ్యవర్తిత్వం చేసామని, ఒత్తిడి చేయడంతో రెండుదేశాలు అంగీకరించాయని అందువల్లనే అతిపెద్ద అణ్వస్త్రదాడి ముప్పు తప్పిందంటూ విదేశాల్లో సైతం ఆయన చెప్పుకుంటున్నారు. ఈ విధానాల్లో ఎలాంటి మార్పు లేకపోయినా అదేదారి అదే పద్ధతి ఎంతమాత్రం తీరుమార్చుకోని ట్రంప్‌ఇప్పుడు అమెరికా ఖజానా పరిపుష్టం చేసే పనిలో పడినట్లుంది. గోల్డ్‌కార్డ్ వీసానుప్రవేశపెట్టి 10 మిలియన్ డాలర్లు రుసుం విధించారు.తనకంటూ సొంతంగా ఒకకొత్త క్రిప్టో కరెన్సీని ప్రవేశపెట్టారు. అక్కడితో ఆగకుండా ఇప్పుడు ఖజానా సమృద్ధిగా ఉండాలంటే కొంత మేర కఠిన కార్యాచరణ తప్పదంటూ ఇప్పుడు ట్రంప్ వలసదారులపై మరో భారం మోపారు. అమెరికాలో నివసిస్తున్న విదేశీయులంతా తమ స్వదేశానికి సొమ్ములు పంపించుకుంటేఐదుశాతం సుంకం విధిగా చెల్లించాలి. ఇందుకోసంఅమెరికా ఉభయసభల్లో ప్రత్యేక బిల్లును తెస్తోంది. ఈనెల 12వ తేదీనే ప్రతినిధుల సభలో ఈబిల్లు ప్రతిపాదించారు. బిల్లు అమలుకు వస్తే అంతర్జాతీయ నగదు బదిలీలపై ఐదుశాతం పన్ను విధిస్తారు. అలాగే ప్రామాణిక తగ్గింపును పెంచడం, చిన్న పిల్లలపై పన్ను క్రెడిట్ 2028 వరకూ, 2500 డాలర్లకు పెంచడం ద్వారా 2017 పన్నుకోతలు, ఉద్యోగాల చట్టాన్ని శాశ్వతం చేయాలనే లక్ష్యంతోనే ఈ బిల్లును ప్రవేశపెట్టారు.రెండోసారి అధికారంలోకి వచ్చిన రిపబ్లికన్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బాహాటంగానే ఈ చట్టాన్ని 'గ్రేట్' అని వర్ణించారు. ఈనెల 26వ తేదీ మెమోరియల్ డే ఉన్నందున ఈలోపే ఈ బిల్లు ఆమోదింప చేసుకోవాలని ట్రంప్ యోచనచేస్తుండటం చూస్తే అమెరికాలో నివసించే ప్రతి విదేశీయుడు తన కుటుంబానికి సొమ్ములు పంపిస్తే ఐదుశాతం పన్నులు రూపంలో చెల్లించుకోవాలి.



ట్రంప్

కష్టపడి సంపాదించుకున్న సొమ్ములపై మళ్లీ పన్నులేమిటని ఇప్పటికే ప్రవాసులంతా పెదవి విరుస్తున్నా ట్రంప్ మాత్రం ట్రెజరీ పరిపుష్టం కావాలంటే పన్నులుతప్ప వన్న భావనతోనే ఉన్నారు. ఒక్క భారత్‌కే విదేశాలనుంచి ఏటా 8300 కోట్ల డాలర్లు జమలు వస్తున్నాయి. అందులో అత్యధికభాగం అమెరికానుంచే కావడం విశేషం. ఇపుడు కొత్త బిల్లు అమలుకు వస్తే ప్రతి లక్ష రూపాయలకు ఎన్నారైలు ఐదువేల రూపాయలు పన్ను రూపంలో చెల్లించుకోవాలి. భారతీయ రిజర్వు బ్యాంకు నివేదికల ప్రకారం2011 సంవత్సరంలో 55.6బిలియన్ డాలర్ల జమలు భారత్‌కు వచ్చేవి. అదే 2024 నాటికి 118.7 బిలియన్ డాలర్లకు పెరిగాయి.అంటే గత ఏడాది భారత్ అందుకున్న మొత్తం జమలలో అమెరికా నుంచే అత్యధికంగా ఉన్నాయి.అంటే27.7శాతం వాటాతోఉంది. అంటే మొత్తం 32.9 బిలియన్ డాలర్ల జమలకు ఈ 27.7శాతం వాటా సమానంగా ఉంటుంది. అంటే ఐదుశాతం చొప్పున పన్నులు విధిస్తే సుమారు 1.64 బిలియన్ డాలర్లు ప్రవాసులంతా చెల్లించుకోవాలి.గడచిన రెండు దశాబ్దాల నుంచి భారత్ అత్యధిక విదేశీ జమలు రాబట్టుకునే దేశాల్లో మొదటిదిగా ఉంది. ప్రపంచ బ్యాంకు అంచనాల ప్రకారం ప్రపంచ స్థాయి చెల్లింపుల్లో భారత్‌కు అత్యధిక వాటా ఉంది. 14శాతం ఉన్నట్లు అంచనావేసింది. గత ఏడాది ఈ జమలు భారత్‌కు 129 బిలియన్ డాలర్లవరకూ వచ్చాయి. ఆతర్వాత మెక్సికో 68 బిలియన్ డాలర్లు, చైనా 48 బిలియన్‌డాలర్లు, ఫిలిప్పీన్స్ 40 బిలియన్ డాలర్లు, పాకిస్థాన్‌కు 33 బిలియన్ డాలర్లు విదేశీ జమలరూపంలో అందాయి. ట్రంప్ ప్రతిపాదించిన ఐదుశాతం సుంకం అమలుకువస్తే ఈ దేశాలకు వెళ్లే జమలన్నింటిపైనా అదనపు భారం పడుతుంది. నిజానికి అమెరికా అంటేనే వలసదార్ల రాజ్యం అన్న పేరుంది. ప్రపంచంలోనే అత్యధిక వలసజనాభా ఉన్నదేశంగా అమెరికా నిలిచింది. ప్రపంచదేశాల నుంచి 53.3 మిలియన్ల మంది నివాసితులు అమెరికాలో ఉపాధి పొందేందుకు వచ్చినవారు, స్థిరనివాసాలు ఏర్పాటుచేసుకుని జీవిస్తున్నవారున్నారు.మొత్తం అమెరికా జనాభాలో వీరు 15.8 శాతం వాటాతోఉన్నారు. అమెరికాలో విదేశీ సంతతి జనాభా 47.78 మిలియన్లకు చేరిందని అమెరికా లెక్కలే చెపుతున్నాయి.అంతకుముందు సం॥ కంటే 1.6 మిలియన్లు పెరిగారు. ఇక ఇతరదేశాలకంటే భారత్‌నుంచి అమెరికాకు వెళ్లి నివసిస్తున్న పౌరులు 5.4మిలియన్లమంది ఉన్నారు. అమెరికా జనాభాలో వీరివాటా 1.6 శాతంగా ఉంది.ట్రంప్ ప్రతిపాదించిన ఐదుశాతం సుంకం అమలుకు వస్తే ప్రతి లక్షకు ఐదువేలు భారత కరెన్సీలో ఎన్నారైలు చెల్లించుకోవాలి.ఈ రూపేణా ట్రంప్ అమెరికా ట్రెజరీని పరిపుష్టం చేయాలన్న బలమైన లక్ష్యంతోఉన్నారు. ప్రవాసుల కారణంగానే అమెరికన్లకు ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయన్న భావనఅక్కడి అమెరికన్లలో నెలకొన్న తరుణంలోట్రంప్ విధానాలువారికి ఎంతో ఆమోదయోగ్యంగా కనిపిస్తున్నాయి. కానీ ట్రంప్ వలసదారులపై మరిన్నిఅస్త్రాలు ఎక్కుపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్లిష్టకాలంలో భారత్ తనకున్న సంబంధాలను అమెరికావద్ద ప్రస్తావిస్తేతప్ప ప్రవాసులకు ఎదురయ్యే ముప్పు నుంచి తప్పుకోలేని పరిస్థితి ఎదురవుతుంది. ●

# తుర్కియే, అజర్‌బైజాన్‌ల పర్యాటకం కుదేలు



యేచన్ చంద్రశేఖర్

పాకిస్థాన్ ప్రేరేపిత లష్కర్ ఏ తోయిషిబా అనుబంధ సంస్థగా చెప్పబడుతున్నది రెజిస్టెంట్ ఫ్రంట్ పహల్గామ్‌లో జరిపిన ఉగ్రదాడిలో 26 మంది అమాయక పర్యాటకుల ప్రాణాలు పొట్టనబెట్టుకున్న తరువాత భారతదేశం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్" నేపథ్యంలో తుర్కియే అజర్‌బైజాన్‌లు పాకిస్థాన్‌కు బాహాటంగా మద్దతు ప్రకటించాయి. అంతేకాదు, తుర్కియేఅందించిన మూడు నుండి నాలుగు వందల డ్రోన్‌లను భారతదేశంలోని సైనిక పౌర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ ప్రయోగించింది. లడఖ్‌లోని లేహ్ నుండి గుజరాత్‌లోని సర్ క్రీక్‌వరకు మొత్తం పశ్చిమ సరిహద్దులో 36ప్రదేశాలలో భారత గగనతలంలోకి చొరబడి డ్రోన్‌లను ప్రయోగించారని భారత ప్రభుత్వం ప్రత్యేక పత్రికా సమావేశంలో తెలిపింది. పాకిస్థాన్ పంపిన దాదాపు 400 డ్రోన్లలో, చాలా వాటిని భారత సైన్యం సమర్థవంతంగా కూల్చివేసినట్లు ప్రభుత్వం తెలిపింది. ఫోరెన్సిక్ నిపుణుల ప్రాథమిక అధ్యయనం ప్రకారం ఇవి తుర్కియేకి చెందిన 'సిస్ గార్డ్ సోంగర్" డ్రోన్లుగా తేలింది. ఇటీవలి ఘర్షణలలో అజర్‌బైజాన్ పాకిస్థాన్‌కు సైనిక సహాయం అందించినట్లు ప్రత్యక్ష ఆధారాలు లేనప్పటికీ, దౌత్యపరంగా కాశ్మీర్ సమస్యపై ఆ దేశం వైఖరిని బహిరంగంగా సమర్థించింది.భారతదేశం దాడికి పూనుకోక ముందే తుర్కియే వైమానిక దళం విమానం నగరంలో దిగిన కొద్ది రోజులకే తుర్కియే నావికాదళం యుద్ధనౌక కరాచీ ఓడరేవుకు చేరుకుంది. ఇది భారతదేశానికి తీవ్ర ఆగ్రహం తెప్పించింది. తుర్కియే రాష్ట్ర ప్రసారకర్త టిఆర్‌టి వరల్డ్ భారత వ్యతిరేక కథనాలను విస్తృతం చేస్తోందని, ముఖ్యంగా కాశ్మీర్ పరిస్థితికి సంబంధించి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తోందని ఆరోపిస్తూ మే 14, 2025న టిఆర్‌టి వరల్డ్ అధికారిక ఎక్స్ ఖాతాను భారతదేశం బ్లాక్ చేసింది. ఆగస్టు 2019లో ఆర్టికల్ 370 రద్దు సమయంలో తరువాత కూడా అంతర్జాతీయ వేదికలపై, ముఖ్యంగా ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగన్ పదే పదే కాశ్మీర్ సమస్యను లేవనెత్తిన విషయం మనకు తెలుసు. ఇదిలా ఉంటే, గత ఐదు సంవత్సరాలలో భారత్ తుర్కియే దేశాల మధ్య వాణిజ్యం గణనీయంగా వృద్ధి చెందడంతో పాటు 2022-23లో ద్వైపాక్షిక వాణిజ్యం 13.8 బిలియన్ డాలర్లకు చేరింది. భారత్ నుండి ఎగుమతులు 6.65 బిలియన్ డాలర్లకు తుర్కియే నుండి దిగుమతులు 3.78 బిలియన్ డాలర్లకు చేరుకున్న పరిస్థితులలో భారత్‌కు వ్యతిరేకంగా తుర్కియే పాకిస్థాన్‌తో అంటకాగడాన్ని భారతీయులు జీర్ణించుకోలేకపోయారు. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పూర్తిస్థాయి యుద్ధానికి దారితీసే ప్రమాదముందని తుర్కియే విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొనడంతోపాటు పాకిస్థాన్‌కు సైనిక మద్దతు అందించడం, అజర్‌బైజాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ కూడా ఇస్లామాబాద్‌కు మద్దతుగా పాకిస్థాన్ ప్రజలతో సంఘీభావంగా ఉంటూ, అమాయక బాధితుల కుటుంబాలకు మేము సంతాపం తెలియజేస్తున్నాము,గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాము" అని ఒక ప్రకటన విడుదల చేయడం భారతీయులను తీవ్ర అసహనానికి గురిచేసింది. భారతదేశం,పాకిస్థాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో వ్యాపారులు టర్కిష్ ఆపిల్‌లను బహిష్కరించడంతో తుర్కియేని నిషేధించాలనే ధోరణి ఊపందుకుంది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్‌పాక్ మధ్య ఇటీవల తలెత్తిన ఉద్రిక్తతల నడుమ తుర్కియే పాకిస్థాన్‌కు బహిరంగంగా మద్దతు అందించిన నేపథ్యంలో, దేశవ్యాప్తంగా తుర్కియేని నిషేధించు" అన్న ఉద్యమం తీవ్రరూపం దాలుస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత్ 11.76 టన్నుల ఆపిల్‌లను దిగుమతి చేసుకుంది. ఇందులో పూణే మార్కెట్‌కు రూ.1,000 నుండి 1,200 కోట్ల వరకు దిగుమతి అయ్యాయి. కాగా తుర్కియే పాకిస్థాన్‌కు మద్దతు అందించిన నేపథ్యంలో పూణేలో వ్యాపారులు తుర్కియే ఆపిల్‌లను బహిష్కరించడం ద్వారా నిర్ణయాత్మక చర్య తీసుకు




న్నారు. దీంతో స్థానిక మార్కెట్ల నుండి తుర్కియే ఆపిల్‌లు ఒక్కసారిగా అదృశ్యమయ్యాయి. కేవలం వ్యాపారులే కాదు పౌరులు కూడా ఈ ఉద్యమంలో చేరడం గమనార్హం. ఈ బహిష్కరణ నగర పండ్ల మార్కెట్‌ను గణనీయంగా ప్రభావితం చేస్తుందని భావిస్తున్నారు. అంతేకాదు, పూణేలోని వ్యవసాయ ఉత్పత్తి మార్కెట్ కమిటీ మార్కెట్‌లో ఆపిల్ వ్యాపారి సుయోగ్ జెండే ఇటీవలి రోజుల్లో తుర్కియే ఆపిల్‌లకు డిమాండ్ గణనీయంగా తగ్గిందని ధృవీకరించారు. తుర్కియే దిగుమతులకు బదులుగా హిమాచల్,ఉత్తరాఖండ్, ఇరాన్ మరియు ఇతర ప్రాంతాల నుండి ఉత్పత్తులను స్వీకరిస్తున్నామని ఈ నిర్ణయం తమ దేశభక్తికి నిదర్శనం అని ఆయన అన్నారు. స్థానిక వినియోగదారులు కూడా ఈ బహిష్కరణకు మద్దతు తెలుపుతూ మన దగ్గర ఎంచుకోవడానికి చాలా ఆపిల్ రకాలు ఉండగా మన శత్రుదేశానికి మద్దతు అందించే దేశం నుండి మనం ఎందుకు కొనుగోలు చేయాలి?" అని అంటున్నారు. పూణేతో పాటు ముంబై ఇతర ప్రధాన నగరాల్లోని వ్యాపారులు తుర్కియే ఆపిల్స్ నిల్వచేయడం మానేసి, వాటి స్థానంలో ఇరాన్, వాషింగ్టన్, న్యూజిలాండ్ సహా హిమాచల్‌ఉత్తరాఖండ్ వంటి భారతీయ రాష్ట్రాల నుండి ఉత్పత్తులను సేకరిస్తున్నారని టైమ్ ఆఫ్ ఇండియా నివేదిక ఏజెన్సీలను ఉటంకిస్తూతెలిపింది. తుర్కియే ఆపిల్స్ బహిష్కరణ ముమ్మరం కావడంతో, రిటైల్ ఆపిల్ ధరలు కిలోకు రూ. 20నుండి30 దాకా పెరిగినట్లు మరియు 10 కిలోల కార్టన్ల హోల్‌సేల్ ధరలు రూ. 200 నుండి 300 వరకు పెరిగినట్లు తెలుస్తోంది. తుర్కియేను బహిష్కరించండి" అనే హ్యాష్‌ట్యాగ్ తరహా పిలుపు కేవలం సామాజిక మాధ్యమాల ఆగ్రహానికి మాత్రమే పరిమితం కాలేదు. పూణేలోని పండ్ల మార్కెట్లతోపాటు ఇది ఉదయపూర్‌లోని పాలరాయి యార్డుల వరకు దావానలంలా వ్యాపించింది. భారతదేశ పాలరాయి కేంద్రమైన ఉదయపూర్ నుండి తుర్కియే దిగుమతుల పట్ల తీవ్ర వ్యతిరేకత వెల్లువెత్తుతోంది. ఉదయపూర్ మార్బుల్ ప్రాసెసర్స్ అసోసియేషన్, భారతదేశానికి అతిపెద్ద పాలరాయి సరఫరాదారు అయిన టర్కీ నుండి దిగుమతులను పూర్తిగా నిలిపివేయాలని పిలుపునిచ్చిందని ప్రముఖ వార్తా సంస్థ ఏఎన్ఐ నివేదించింది. తుర్కియే పాలరాయిపై నిషేధం కోరుతూ తాము ప్రధానమంత్రికి లేఖ రాసినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు కపిల్ సురానా ఏఎన్ఐకి తెలిపారు.ప్రతిసంవత్సరం భారతదేశం దిగుమతి చేసుకునే పాలరాయిలో దాదాపు 70శాతం అంటే రూ. 2,500 నుండి 3,000కోట్లకు పైగా విలువైన 14 నుండి 18 లక్షల టన్నుల పాలరాయిని తుర్కియే నుండే సరఫరా అవుతుందని మనలో ఎంతమందికి తెలుసు? ఇటీవలి సంవత్సరాలలో తుర్కియే అజర్‌బైజాన్ రాజధాని బాకుకు భారత పర్యాటకుల తాకిడి బాగా పెరిగింది. తుర్కియే సాంస్కృతిక పర్యాటక మంత్రిత్వ శాఖ ప్రకారం, 2014లో 119,503 మంది భారతీయ పర్యాటకులు ఆ దేశాన్ని సందర్శించగా, గత సంవత్సరం దాదాపు 62.2మిలియన్ల విదేశీ పర్యాటకులు సందర్శించారని అందులో 3,30,000 మంది భారతీయులు అని,ఇది గత సంవత్సరంతో పోలిస్తే 20.7 శాతం అధికమని తెలిపింది. తమ దేశ పర్యాటకరంగ ఆదాయం 2024లో ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయి 61.1బిలియన్ డాలర్లకు చేరుకుందని, ఇది అంతకు ముందు సంవత్సరం కంటే 8.3శాతం అధికమని తుర్కియే పర్యాటక బోర్డుతెలిపింది. ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం, గత సంవత్సరం తుర్కియే సందర్శించిన భారతీయ సగటు సందర్శకుల ఖర్చు 972 డాలర్లుగా నమోదైంది. ఈ లెక్కన భారత పర్యాటకులు తుర్కియేని బహిష్కరిస్తే, ఆదేశానికి దాదాపు 291.6మిలియన్ డాలర్ల ప్రత్యక్ష నష్టంతో పాటు భారతీయ వివాహాలు, కార్పొరేట్ కార్యక్రమాలు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను రద్దు చేసుకుంటే పరోక్షంగా మరింత ఆర్థిక నష్టం వాటిల్లుతుంది. మరో పక్క, భారతదేశం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' సైనిక చర్యను ఖండిస్తూ తుర్కియే అజర్‌బైజాన్ దేశాల విదేశాంగమంత్రిత్వ శాఖలు చేసిన ప్రకటనలను తప్పుబడుతూ, భారతదేశం నుండి తుర్కియే అజర్‌బైజాన్‌లకు ప్రయాణాన్ని బహిష్కరించాలని విస్తృతంగా ఆన్‌లైన్లో ప్రచారం చేపట్టగా అది ఆశించిన ప్రభావాన్ని చూపింది. దేశవ్యాప్తంగా వేలాది మంది తుర్కియే అజర్‌బైజాన్ దేశాలకు తమ ప్రయాణ ప్రణాళికలను రద్దుచేసుకోగా, టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫారమ్‌లు ట్రావెల్ ఆపరేటర్లు ఈ దేశాలకు బుకింగ్‌లను నిలిపివేశారు. ●

ప్రకాశం

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త



# భూసేకరణలో ఆలస్యం...

## - పదిహేను ఏళ్లు అయిన పూర్తి కాని రైల్వే లైన్లు

**ఒంగోలు, ప్రభాతవార్త**

రాష్ట్రంలో కీలకమైన నడికుడి- శ్రీకాళహస్తి లైన్‌కు ఇంకా 615 ఎకరాల భూమి అవసరం. సేకరిస్తేనే మిగిలిన 219 కిలోమీటర్లు పూర్తవుతుంది. భూసేకరణ పనులు కొలిక్కి వస్తేనే రైల్వే లైన్ నిర్మాణానికి అడ్డంకులు తొలగుతాయి. అందులో చిక్కులు కోర్టు కేసుల కారణంగా ఈ ప్రాజెక్టు నిర్మాణం నానాటికి జాప్యం అవుతుంది. ఈ కొత్త లైన్ ఏర్పాటు చేసి పదిహేనేళ్ల కిందట అయినప్పటికి ఇప్పటికి పూర్తి కాలేదు. నడికుడి - శ్రీకాళహస్తి లైను 89 కిలోమీటర్ల వరకు నిర్మాణ పనులు చేపట్టారు. నడికుడి- శ్రీకాళహస్తి మధ్య 308.70 కి.మీ కొత్త లైను ఏర్పాటుకు 2010-2011 లో మంజూరైంది. ఇది ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, గుంటూరు జిల్లాల మీదుగావెళ్తుంది. గుంటూరు జిల్లాలో పూర్తిగా నిర్మాణం జరగ్గా, ప్రకాశం జిల్లాలో కొంత పూర్తయింది. నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో పనులు మొదలు కాలేదు. మొత్తంగా ఈ ప్రాజెక్టుకు 2190,93 హెక్టార్ల భూమి అవసరం. ఇందులో ప్రభుత్వ భూమి 1.102.41 హెక్టార్లు, ప్రైవేటు భూములు 1.080.82 హెక్టార్ల మేర అవసరం. ఇందులో 773.99 హెక్టార్ల ప్రభుత్వ భూమిని రైల్వే శాఖకు అప్పగించారు. ప్రైవేటు భూముల్లో 793.04 హెక్టార్లు రైల్వేకు అందజేశారు. ఇంకా 287.48 హెక్టార్లు అప్పగించాల్సి ఉంది. మొత్తం 615.90 హెక్టార్లు రైల్వే శాఖకు అందజేస్తే ఈ నడికుడి- శ్రీకాళహస్తి లైను కొలిక్కి వస్తుంది. ఇంకా సేకరించాల్సిన భూముల్లో అత్యధికంగా నెల్లూరు, తిరుపతి జిల్లాలోనే ఉన్నాయి. ఈ ప్రాజెక్టులలో భూసేకరణ వ్యయం అంతా రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి ఉంది. ఇంకా సేకరించాల్సిన భూమికి 176.46 కోట్లు అవసరమని తేలింది. రైల్వే శాఖ నిధులు మంజూరు చేసి త్వరితగతిన నడికుడి- కాళహస్తి రైలు మార్గం వస్తే వరదులు, తుఫాన్ ప్రాంతాల్లో సముద్ర తీరం నుంచి రైలు మార్గం కలకత్తా, చెన్నై మార్గం ఉంది. అందుకోసం ప్రత్యామ్నాయంగా నడికుడి- కాళహస్తి మార్గాన్ని రైల్వే శాఖ ఎంచుకుని అయితే 15 సంవత్సరాలుగా ఈ ప్రాజెక్టు నత్తనడకన సాగుతుంది. తొలుత 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం కేంద్ర ప్రభుత్వం చెల్లించాల్సి ఉండగా అది కేంద్ర ప్రభుత్వం మొత్తం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని అనడంతో కొంత మేర రైలు మార్గానికి నత్తనడకన సాగుతుంది. ముఖ్యమంత్రి పని చేసిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉన్న సమయంలో నడికుడి- కాళహస్తి ప్రాజెక్టు నిర్మాణ పనులు మొదలు పెట్టారు. కొన్ని అనివార్య కారణాల వల్ల నడికుడి- కాళహస్తి పనులు నత్తనడక సాగుతున్నాయి. ప్రకాశం, గుంటూరు జిల్లాలో ఎంతో వేగవంతంగా రైల్వే పనులు జరిగినా నెల్లూరు, తిరుపతి జిల్లాలో భూసేకరణ చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్య వైఖరి ఆరోపిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఎంతో ప్రతిష్టాత్మకంగా నడికుడి- కాళహస్తి రైల్వే మార్గాన్ని చేపట్టిన పనులు నత్తనడకన సాగడంతో ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడికుడి - శ్రీకాళహస్తి రైలు మార్గానికి భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని పలువురు కోరుకుంటున్నారు.

# ఇకపై రేషన్ డోర్ డెలివరి వాహనాలు ఉండవా..?

## - వచ్చే నెల నుంచి రద్దు..?

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఏపీలో రేషన్ డోర్ డెలివరి వాహనాల వ్యవస్థ కొనసాగింపుపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పున:పరిశీలన చేస్తుంది. ఈ సేవలను కొనసాగించాలా లేదా అనే అంశంపై మంత్రి నాదెండ్ల మనోహర్ ఇటీవల రేషన్ డీలర్లు ఎండీయూ ఆపరేటర్లతో సమావేశం అవ్వగా వేర్వేరు అభిప్రాయాలు చెప్పినట్లు తెలిసింది. దీంతో తుది నిర్ణయం వారం రోజుల్లో తీసుకుంటామని ఆయన తెలిపినట్లు సమాచారం. గత వైసీపీ ప్రభుత్వం ఒప్పందం ప్రకారం ఈ సేవలు 2027 జనవరి వరకు కొనసాగించాలని ఎండీయూ ఆపరేటర్లు డిమాండ్ చేసినట్లు సమాచారం. గత వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ విధానం వల్ల పౌరసరఫరాల సంస్థకు రూ.1500 కోట్ల ఆర్థిక భారం పడినట్లు నివేదికలు చూపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవస్థను కొనసాగించాలా.. లేదా నిలిపి వేయాలా అనే అంశంపై ప్రభుత్వం సమగ్ర చర్చలు జరుపుతుంది. ఈ సమావేశంలో విధానం యొక్క ప్రయోజనాలు, అపోహలపై విస్తృతంగా చర్చ జరుగుతుంది. రేషన్ డోర్ డెలివరి వాహనాల వ్యవస్థను కొనసాగించాలని ఎండీయూ ఆపరేటర్లు కోరుతున్నారు. ఒప్పందం ప్రకారం ఈ వాహన సేవలు 2025 జనవరి వరకు కొనసాగాలని వారు వాదిస్తున్నారు. అయితే మంత్రి నాదెండ్ల మనోహర్ గతంలో ఈ వాహనాల వల్ల ఎలాంటి ఘనీయమైన ప్రయోజనం లేదని రాష్ట్ర వ్యాప్తంగా ఈ విధానం సమర్థవంతంగా అమలు కాలేదని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం రేషన్ డోర్ డెలివరి కోసం రాష్ట్ర వ్యాప్తంగా 9260వాహనాలను కొనుగోలు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ వాహనాల కొనుగోలు నిర్వహణ ఖర్చుల వల్ల పౌరసరఫర కార్పొరేషన్‌పై భారీ ఆర్థిక ఒత్తిడి పడిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఈ విధానాన్ని రద్దు చేసి రేషన్ షాపుల ద్వారా సాంప్రదాయ పద్ధతిలో పంపిణీని పునరుద్ధరించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# మోషేన్ రాజుపై అవిశ్వాసం..

## కూటమి సంచలన నిర్ణయం..!

**ఒంగోలు, ప్రభాతవార్త**

రాష్ట్ర శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజుపై కూటమి ప్రభుత్వం తీవ్ర ఆందోళనతో ఉంది. ఇప్పటికే వైసీపీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. వీరిలో పోతుల సునీత, బల్లి కళ్యాణ్‌చక్రవర్తి, జయమంగళ రమణ, పద్మశ్రీలు ఉన్నారు. ఇటీవల రెండు రోజుల కిందట రాజీనామా జకియఖాన్ వంటి వారు ఉన్నారు. అయితే మైనార్టీ నాయకురాలు, డిప్యూటీ చైర్‌పర్‌పర్సన్ జకియఖాన్‌ను పక్కన పెట్టిన మిగిలిన వారు రాజీనామా చేసి ఆరు నెలలు దాటి పోయింది. అయినా కూడా ఇప్పటి వరకు మోషన్ రాజు వారి రాజీనామాలను ఆమోదించలేదు. పైగా వాటిపై ఎలాంటి సమాధానం కూడా చెప్పడం లేదు. వారి రాజీనామాల వ్యవహారం ఏమైందని మండల సచివాలయ సెక్రటరీని ప్రశ్నిస్తే ఆయన కూడా సమాధానం చెప్పడం లేదు. వైసీపీ ఎమ్మెల్సీలు రాజీనామా చేసిన వారు మోషేన్ రాజు ఛాంబర్ దగ్గరకు వెళ్లి ప్లకార్డులు ధరించి తాము చేసిన రాజీనామాలను ఆమోదించాలని కోరినప్పటికి ఇంత వరకు ఆ ఊసే లేదు. ఇదిలా ఉంటే తమ రాజీనామాలు ఆమోదించాలని కోరుతూ నాయకులు పదే పదే మండలి చైర్మన్ దృష్టికి కూడా తీసుకువస్తున్నారు. మోషేన్ రాజు మాత్రం అందుకు అంగీకరించడం లేదు. దీంతో సదరు రాజీనామా చేసిన నాయకులు త్రిసంఖస్వర్గంలో ఉండిపోయారు. వారు ఇతర పార్టీలో వెళ్ళలేక, రాజకీయంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేక పలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. మండలి వర్గాల సమాచారం మేరకు మోషేన్ రాజుపై అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. దీనిపై సీరియస్‌గానే కూటమి సర్కారు దృష్టి పెట్టినట్లు అమరావతి రాజకీయ వర్గాలు సైతం చెప్తున్నారు. వ్యక్తిగతంగా మోషేన్‌రాజుపై ఎలాంటి విమర్శలు లేకపోయినా సభ్యుల రాజీనామాలను తొక్కిపెట్టే విషయంపై మాత్రం సర్కారు సీరియస్‌గా ఉందని తెలుస్తోంది. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదని, అయితే అవుననాలి, లేదంటే కాదని చెప్తే సభ్యులకు ఇబ్బంది ఉండదని, సీఎం చంద్రబాబు నాయుడు కూడా తాజాగా నిర్వహించిన పొలిట్ బ్యూరో సమావేశంలో పేర్కొన్నట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ క్రమంలో మనం చేయాల్సింది మనం చేద్దామని సీఎం వ్యాఖ్యానించినట్లు సమాచారం. దీనిని బట్టి వచ్చే సమావేశాల్లో మండలి చైర్మన్‌పై అవిశ్వాసం ప్రకటించే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం. ఇదే జరిగితే ఏపీ చరిత్రలో తొలిసారి మండలి చైర్మన్‌పై అవిశ్వాసం ప్రకటించినట్లు అవుతుందని పలువురు విశ్లేషకులు అంటున్నారు. ప్రస్తుతం వైసీపీదే మండలిలో పై చెయ్యిగా ఉంది. కాబట్టి అవిశ్వాసం వీగిపోయిన వీగిపోవచ్చని మరో టాక్ నడుస్తున్నట్లు సమాచారం. అవిశ్వాసం అంటూ ప్రవేశపెడితే అప్పుడు మండలి చైర్మన్‌గా మోషేన్ రాజు వ్యవహార శైలిపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు వస్తుందని తద్వారా ఆయనపై వ్యతిరేకత పెంచవచ్చని అంటున్నట్లు సమాచారం. మరి ఏమి చేస్తారో వేచి చూడాల్సిందే.

# నాణ్యమైన విద్యుత్‌ను అందించాలంటూ వినతి



**చీరాల, మే17, ప్రభాతవార్త**

లోడ్ ఎక్కువై తరచూ విద్యుత్ కోతలు జరుగుతుందని, నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని పందిళ్ళపల్లి గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ఎంఎం కొండయ్యను శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 15 సంవత్సరాల క్రితం 33 కేవీ సబ్ స్టేషన్ ఏర్పాటు చేశారని, అప్పటి నుండి మాకు కరెంటు చాలా నాణ్యతగా సరఫరా జరుగుతుందని, అయితే గత ఎనిమిది నెలల నుంచి ఈ సబ్ స్టేషన్ రిపేరు అవడం వలన సదరు సబ్ స్టేషన్‌ను నిరూపయోగంగా ఉంచి మా పక్క గ్రామమైన రామన్నపేట సబ్ స్టేషన్ నుంచి మా గ్రామానికి కరెంటు సప్లై ఇస్తున్నారు, దాని వలన ఆ సబ్ స్టేషన్‌పై లోడ్ విపరీతంగా పెరిగిపోవడం వలన తరచూ కరెంటు పోవడం గంటలు గంటలు రాకపోవడం వలన మేము చాలా ఇబ్బందులు పడుతున్నామని విన్నవించారు. సమస్య పరిష్కరించానలి కోరారు.

# వేసవి కాలంలో వడదెబ్బకు గురికాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా





**కొత్తపట్నం,మే 17 ప్రభాతవార్త**

కొత్తపట్నం మండలం అల్లూరు గ్రామంలో, వేసవికాలంలో వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించేలా బీట్ ద హీట్ అనే అంశంతో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. శనివారం ఉదయం అల్లూరు గ్రామంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత అల్లూరులో ఏర్పాటు చేసిన చలివేంద్రంను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి వర్మీ కంపోస్ట్ తొట్టెలను, కేంద్రం పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి రోజు డోర్ టు డోర్ చెత్త సేకరణ కార్యక్రమం ఏ విధంగా జరుగుచున్నది,ఎంతమంది సిబ్బంది వున్నారు, సేకరించిన చెత్తను ఏ విధంగా తడి చెత్త,పొడి చెత్తగా వేరుచేస్తున్నారు, తదితర వివరాలను పంచాయతీ కార్యదర్శి, జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా క్లాప్ మిత్రలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నెలకు ఎంత జీతం ఇస్తున్నారు, హెల్త్ కార్డ్స్, ఇన్సూరెన్స్ ఉందా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో జిల్లా కలెక్టర్ మొక్కను నాటడం జరిగింది. అనంతరం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన పశువుల నీటి తొట్టెను, ఏర్పాటుచేసిన కంపోస్ట్ పిట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగం గా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొని మాట్లాడుతూ, వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెలా మూడవ శనివారం ఒక్కొక్క నెల ఒక్కొక్క థీమ్ తో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీట్ ద హీట్ అనే అంశంతో ఈ రోజు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వేసవి కాలంలో వేడి గాలులు వలన ఎవరు వడదెబ్బకు గురి కారాదనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వ బీట్ ద హీట్ అనే అంశంతో ఈ రోజు స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వేసవిలో హీట్ స్టోక్ తగలకుండా ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోవాలన్న విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుచున్నదన్నారు. వైద్యులు సూచించిన విధంగా వేసవిలో హీట్ స్టోక్ తగలకుండా అవసరమైన ముందస్తు చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేసవి ఉష్ణోగ్రతలు తగ్గించేందుకు, ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా నాటి సంరక్షించాలని, అలాగే మహిళలందరూ చిన్న చిన్న మొక్కలతో రూఫ్ టాప్ గార్డెన్లను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రముఖ రద్దీ కూడళ్లలో నీడ సౌకర్యం కోసం షెడ్స్ ఏర్పాటుచేసుకోవాలని, బిల్డింగ్‌లపై చల్లదానికి కూల్ వైట్ పెయింటింగ్ చేసుకోవడం, చలివేంద్రాల ఏర్పాటు చేయడం పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంటలు ఏర్పాటుచేయడం, మొక్కలు నాటడం వంటి ఉష్ణోగ్రతను తగ్గించే కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుచున్నదని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వృద్ధులు,పిల్లలు,బహిరంగ ప్రదేశాల్లో పనిచేస్తున్న కార్మికుల కోసం వైద్యశిబిరాలు ఏర్పాటుచేయడం జరుగుచున్నదని, ప్రజలు ఈ మెడికల్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి గ్రామాన్ని పరిశుభ్రత కలిగిన గ్రామంగా తీర్చిదిద్దేలా డోర్ టు డోర్ చెత్త సేకరణ కార్యక్రమం పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.గ్రామంలో సేకరించిన చెత్తను చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు తరలించి చెత్తను ఎరువుగా మార్చడానికి చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. మండలంలో ఒక గ్రామాన్ని మోడల్ గ్రామంగా ఎంపిక చేసి విజువల్ క్లీన్ విలేజ్ గా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని, అల్లూరు గ్రామాన్ని కూడా విజువల్ క్లీన్ విలేజ్ గా తీర్చి దిద్దేలా గ్రామస్థులు కృషి చేయాలన్నారు. ఈ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద అనేక పనులు చేపట్టడం జరుగుచున్నదని కలెక్టర్ తెలిపారు. ఈ గ్రామంలో ఉన్న నీటి వనరులను పటిష్టంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవడంతో గ్రామంలో ఉన్న చెరువులను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎల్. అంజిరెడ్డి, ఎంపిటిసి శాంతారావు, వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ఉద్దేశ్యాన్ని ,ఆయా శాఖల ద్వారా క్షేత్ర స్థాయిలో జరుగుచున్న కార్యక్రమాల వివరాలను వివరించారు. అనంతరం, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంకు సంబంధించిన ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నంబూరు సూర్య నారాయణ, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిపిఓ వెంకట నాయుడు, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు, తహసీల్దార్ మధుసూదన్ రావు, ఎంపిడిఓ క్రిష్ణ, ఈఓ ఆర్డి, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత

## - ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

## - వేసవి దృష్ట్యా ప్రజలు చల్లని నీరు, మజ్జిగ ఎక్కువగా తాగాలి

## - జరుగుమల్లిలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం

## - మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి



**జరుగుమల్లి, మే 17, ప్రభాతవార్త**

పరిసరాలు పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడు జరుగుమల్లిలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపు, చలివేంద్రంను ప్రారంభించారు. అనంతరం మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ మన చుట్టూ పరిసరాలు మనమే శుభ్రపరుచుకోవాలి, పరిసరాల పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గ్రామంలో సైడు కాలువలు, డ్రైన్లు శానిటేషన్ సిబ్బంది ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు. ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. చెట్లు, అడవులను సంరక్షించాలన్నారు. ప్రస్తుతం వేసవి దృష్ట్యా ప్రజలు చల్లని నీరు, మజ్జిగ ఎక్కువగా తాగాలన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పొలాల్లో నీటి తొట్లు ఏర్పాటు చేసి ప్రభుత్వం పశువులకు నీరందిస్తోందన్నారు. స్వచ్ఛంధ సంస్థలు, ప్రజలు స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చేందుకు ముందుకు రావాలని మంత్రి డోలా పిలుపునిచ్చారు.

# కక్షపూరిత రాజకీయాలు చేయడం సమంజసం కాదు

## - జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, ఎమ్మెల్యే బూచేపల్లి

**ఒంగోలు, ప్రభాతవార్త**

మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్‌రెడ్డి, మాజీ ప్రభుత్వాధికారి కృష్ణమోహన్‌రెడ్డిల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజలకు సేవ చేస్తున్న వారి మీద కక్షరాజకీయాలతో చంద్రబాబు దాడి చేయడం సమంజసం కాదని జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుల, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ అన్నారు. శనివారం ఒంగోలు నగరంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇప్పటికే సర్వీసులో ఉన్న పలువురు ఐపీఎస్‌ల మీద, ఐఏఎస్‌ల మీద చంద్రబాబు ప్రభుత్వం అమలు చేస్తున్న రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని రాష్ట్ర ప్రజలు చూస్తూనే ఉన్నారు, ఇప్పుడు రిటైర్డ్ అధికారుల మీద కూడా కక్ష చూపిస్తున్నారని అన్నారు. చంద్రబాబు చేస్తున్న కక్ష రాజకీయాల వల్ల వ్యవస్థలు దెబ్బతింటున్నాయన్నారు. లిక్కర్ వ్యవహారంలో ఇప్పటి వరకు ఎలాంటి ఆధారాలు చూపడం లేదన్నారు. కానీ బెదిరించి, భయపెట్టి తప్పుడు వాంగ్మూలాలు తీసుకుని అరెస్టులు చేస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో ఖజానా వల్ల నష్టం వచ్చిందన్నారు. మరీ ఈ ప్రభుత్వంలో విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నా ఆదాయాలు ఎందుకు పెరగడం లేదన్నారు. ప్రజల మనసు గెలుచుకుని తిరిగి అధికారంలోకి వస్తానన్న నమ్మకం చంద్రబాబుకి ఎలాగూ లేదు, అందుకే ఆయన అణచివేత అన్న కాన్సెప్ట్‌ను ఎంపిక చేసుకున్నాడు. మద్యం కేసు రాజకీయ దురుద్దేశంతో పెట్టినట్లే ఉందని, రాజకీయ ప్రతీకారంతో కేసులు పెడితే దానికి తగిన పరిణామం ఉంటాయని, కూడా సుప్రీం కోర్టు తీవ్రంగా హెచ్చరించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలన్నారు. సాక్షులుగా పిలిచి వారి దగ్గర నుంచి తప్పుడు స్టేట్‌మెంట్ తీసుకుని, అందులో వచ్చిన వారి పేర్లు ఇరికించి బలవంతంగా సంతకాలు చేయించుకున్న తీరును కూడా కోర్టుల దృష్టిలో ఉన్నాయన్నారు. ఈ కేసులో బెదిరించి, భయటపెట్టిన తీసుకున్న స్టేట్ మెంట్ తప్ప, ఎలాంటి ఆధారాలు లేవు, కాస్త ఆలస్యమైనా ఈ ఆరోపణలన్నీ పటాపంచలైపోతాయన్నారు. ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకరరావు, ఒంగోలు ఇన్‌ఛార్జ్ చుండూరి రవిబాబు తదితులు పాల్గొన్నారు.




# కొండారెడ్డి కాలనీ కొప్పుకొండకు గుండు యంత్రాలతో చదును

## - ఎకరా అర ఎకరా ఆక్రమణలు.. హద్దు రాళ్ళు సైతం ఏర్పాట్లు ..

## - నిమ్మకు నీరెత్తిన చందంగా అధికారుల శైలి



**యర్రగొండపాలెంరూరల్, మే 17 ,ప్రభాతవార్త**

పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించిన కొండల కథలను చదువుతంటే స్ఫూర్తిదాయకంగా ఉంటాయి. ఉదాహరణకు బీహార్‌కు చెందిన మౌంటేన్ మ్యాన్ దశరథ్ మాంజీ 22ఏళ్ళపాటు ఒంటరిగా శ్రమించి తన గ్రామానికి రోడ్డు మార్గాన్ని సృష్టించాడు. ప్రభుత్వం, అధికారుల వలన సాధ్యం కాని పనిని పట్టుదలతో 22ఏళ్ళపాటు శ్రమించి 300అడుగుల ఎత్తైన కొండను నిట్టనిలువుగా చీల్చి పక్క గ్రామానికి మార్గాన్ని వేశాడు. ఇది చరిత్రలో నిలిచి ఎందరికో స్ఫూర్తిదాయకం. కానీ ఇలా కొండలను పగులకొట్టి పొందే మార్గాలు అనేకం ఉంటే ఇక్కడ కొందరు స్వార్థపరులు కొండలను మర మిషనుల ద్వారా తొలచివేస్తూ అదును చూసుకొని చదును చేసుకుంటూ పదిలపడిపోతున్నారు. యర్రగొండపాలెంలో వాగు పోరంబోకు ప్రభుత్వ భూముల ఆక్రమణ పరంపర కొనసాగుతుంది. గత కొన్నేళ్ళుగా యర్రగొండపాలెం పరిసరాలలో ఎక్కడ చూసినా ఆక్రమణలు కనపడుతున్నాయి. రాళ్ళవాగు, కొప్పుకొండ, కొండారెడ్డి కాలనీ, తిరుమలగిరి కాలనీలు ఉన్నాయి. ఇప్పుడు వారి చూపు కొప్పు కొండమీద పడింది. కొప్పు కొండ ప్రాంతంలో ఉన్న ఖాళీ స్థలాలను గిరిజనుల పేరుతో కొందరు ఉద్యోగస్తులు చేరి వారిని ముందు ఉంచి ఒకొక్కరు అర ఎకరా, ఎకరా చొప్పున కొండను తొలిచి చదును చేస్తున్నారు. 538/8 మరియు 539/1 సర్వే నెంబర్లలో ఈ ఆక్రమణలు కొనసాగుతున్నాయి. రోడ్డు పక్కగా ఈ కొండ స్థలాలు ఉండటంతో మంచి డిమాండ్ ఉంది. 20ఏళ్ళ క్రిందట అప్పటి శాసనసభ్యులు కెపి కొండారెడ్డి పేదలకు కొండ క్రిందకు ఇళ్ళపట్టాలు ఇచ్చి యున్నారు. వారిలో పేదలు, దివ్యాంగులు, మానసిక వికలాంగులు ఉన్నారు. అయితే సందులో చిందులాగా భూ ఆక్రమణదారులు వీరిని అడ్డుపెట్టుకొని ఇక్కడి కొండ ఖాళీస్థలాలను ఏకంగా జేసిబిల ద్వారా తొలిచి ఆక్రమణలకు తెగబడుతున్నారు. రెవెన్యూ అధికారులు మాత్రం ఇవేమన్నా మన స్వంత ఆస్థులా ఆక్రమించుకుంటే మనదేం పోయింది అన్న రీతిలో వ్యవహరించడం చూస్తున్నాం, కొప్పుకొండ చుట్టూ లక్షల రూపాయల విలువ చేసే ప్రభుత్వ మిగులు భూములు ఉన్నాయి. సాక్షాత్తు కొండపైన వెంకటేశ్వర స్వామి ఆలయం ఇటీవలే పున: నిర్మాణంగావించారు. గుడికి వెళ్ళే ప్రధాన రహదారి తారు రోడ్డు నిర్మాణం కూడా జరగడంతో ఈ కొండను అక్రమార్కులు అడ్డాగా చేసుకొని కొండను ప్రభుత్వం నుంచి లీజుకు తీసుకున్న చందంగా అవినీతికి పాల్పడుతూ కొండను తొలుస్తూ అక్రమ సేద్యం చేస్తున్నారు. తొలచిన స్థలాన్ని చదును చేసి వారికి వారే కొలతలను పెట్టుకొని హద్దురాళ్ళను పాతుకుంటున్నారు. ప్రతిసారి కొందరు వెనుక ఉండి అధికారులను అడ్డుకునేందుకు మహిళలను ముందుపెట్టి జేసిబిల ద్వారా స్థలాలను చదును చేయించి గిరిజనుల పేరుతో బోర్డును ఏర్పాటు చేసి పట్టాలను పుట్టించి దర్జాగా అమ్మకాలను జరుపుకుంటున్నారు. ఇలా అమ్ముకోవడం కొప్పుకొండ, తిరుమల గిరి కాలనీలలో పరిపాటిగా మారింది. ప్రస్తుతం రెండు రోజులుగా కొండంతా శాంతంగా తొలిచి చదును చేసి రాళ్ళను పాతుకున్నారు. ఈ తతంగం జరుగుతున్నా ఇక్కడి అధికారులు అటువైపు చూడకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడంపట్ల పలు అనుమానాలకు తావిస్తుంది.

### కొప్పుకొండ స్థలాలను పరిశీలించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటాం : తహశీల్దార్ మంజునాధరెడ్డి వివరణ

కొప్పుకొండ ప్రాంతంలో జేసిబి యంత్రాలతో చదునుచేసే విషయంపై నూతనంగా వచ్చిన స్థానిక తహశీల్దార్ మంజునాధరెడ్డిని వివరణ కోరగా ఇక్కడి స్థలాలను పరిశీలిస్తానని, ఎవరైనా రెవెన్యూ స్థలాలను ఆక్రమించుకుంటే ఆక్రమణదారులపై శాఖపరమైన చర్యలు చేపడతామని అన్నారు.



## ముగిసిన మల్లవరం వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



**మద్దిపాడు, మే 17 ప్రభాతవార్త**
మండల పరిధిలోని చిన్నమల్లవరం గ్రామంలో వేచి ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో చివరి అంకంగా స్వామి వారి చక్రస్నానము చక్రతీర్థము కార్యక్రమాన్ని శాస్త్రీయ యుక్తంగా వేద పండితుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయదాతలుగా నారి పెద్ది వరహాల చౌదరి- రాధ దంపతులు వ్యవహారించినారు. శుక్రవారం స్వామివారు అమ్మవార్లకు ఊంజల సేవ, ఏకాంత సేవ నిర్వహించారు. ఏకాంతసేవకు ఉభయదాతలుగా అద్దంకి మండలం దేనువుకొండ గ్రామానికి చెందిన నాగినేని భారతిదేవి వ్యవహారించారు. ఈసేమాలు ఆగమ ప్రవర శ్రీమాన్ దివి వెంకటశేషాచార్యులునిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయకార్యనిర్వహణాధికారిదామా నాగేశ్వరరావు, ప్రధాన అర్చక స్వాములు నారాయణం వెంకటాచార్యులు, రాజశేఖరచార్యులు, లింగా సంజీవరెడ్డి, చల్లంచర్ల కృష్ణారెడ్డి, ఘడియపూడి సత్యం, ఎం.బసవయ్య, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**మద్దిపాడు, మే 17, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పరిసరాలను, ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేషు పేర్కొన్నారు. శనివారం నాడు మండల పరిధిలోని ఏడుగుండ్లపాడు గ్రామ పంచాయతీ నందు వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేషు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ వేస్ట్‌లో భాగంగా ఎలక్ట్రానిక్ వేస్ట్‌ను గ్రామ పంచాయతీలకు అప్పగించాలని, సదరు వ్యర్థాల వలన గాలి, నీరు, భూమి కలుషితమవుతాయని, జీవన వైవిద్యానికి నష్టం వాటిల్లుతుందని ఆయన తెలిపారు. వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ సమృద్ధిగా తాగునీరు, మజ్జిగ, పండ్ల రసాలు, ఓఆర్ఎస్‌లను తప్పక తీసుకోవాలని ఆయన సూచించారు. వేసవి కాలంలో వివిధ పనులపై బయటకు వెళ్లే వ్యక్తులు తలపాగా లేదా టోపీని తప్పక ధరించాలని, ఉదయం 11గంటల లోపు ఇళ్లకు వచ్చే విధంగా చూసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామస్తులచే స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ నారాయణరావు, ఎంపీడీఓ డీఎస్‌వీ ప్రసాద్, తహశీల్దార్ ఎస్.నారాయణరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు మండవ జయంతిబాబు, గ్రామ సర్పంచ్ దాసరి శిల్పా సౌందర్య, టీడీపీ నాయకులు మండవ హరిశ్చంద్ర ప్రసాద్, వైద్య శాఖ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన దామచర్ల సత్య



**జరుగుమల్లి, మే 17, ప్రభాతవార్త**
మండల పరిధిలోని అక్కచెరువు పాలెం గ్రామంలో హరీష్, కావ్యశ్రీల వివాహానికి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించి ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య. ఈ సందర్భంగా వివాహానికి హాజరైన సత్యతో మండలంలోని పలు విషయాలను, అభివృద్ధి కార్యక్రమాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మద్దులూరులో ముమ్మరంగా పారిశుధ్య కార్యక్రమాలు



**సంతనూతలపాడు, మే 17, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం మద్దులూరు గ్రామంలో శనివారం నాడు స్పెషల్ శానిటేషన్ ప్రక్రియలో భాగంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంతనూతలపాడు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు ఆదేశాల మేరకు ముమ్మరంగా శానిటేషన్ కార్యక్రమాలను చేపట్టారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, పంచాయతీ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వేమూరుపాడు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 35 మంది రోగులకు చికిత్సలు అందించి మందులు పంపిణీ చేశారు. మద్దులూరు గ్రామంలో సైడు కాలువలలో పూడిక తీత, మట్టి దిబ్బలను తొలగించే ప్రక్రియను చేపట్టారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మద్దులూరు సర్పంచ్ బి.శైలజ, గ్రామ టీడీపీ అధ్యక్షులు నవ్వల మీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25 వ తేదీ లోపు సబ్సిడీతో కూడిన మైనార్టీ రుణాలకు ఆన్‌లైన్లో లబ్దిదారులు దరఖాస్తులు చేసుకోవాలి



**సంతనూతలపాడు, మే 17, ప్రభాతవార్త**
ఈ నెల 25వ తేదీ లోపు సంతనూతలపాడు మండలానికి సంబంధించి మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు ఆన్‌లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని సంతనూతలపాడు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు ఈ మేరకు ఆయా లబ్దిదారులను కోరారు. సంతనూతలపాడు మండలంలో 17 యూనిట్లు గాను 24 లక్షల 50 వేల రూపాయలను పలు పథకాల బ్యాంకులకు వీటిని మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. సబ్సిడీతో కూడిన ఈ రుణాలను లబ్దిదారులు సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు. సంతనూతలపాడు లోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకుకు సంబంధించి నాలుగు యూనిట్లు, ఐదు లక్షల 50 వేల రూపాయలను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. సంతనూతలపాడులోని కెనరా బ్యాంకుకు 6 యూనిట్స్‌కు 6 లక్షల 50 వేల రూపాయలను అదే విధంగా మైనంపాడు కెనరా బ్యాంకుకు సంబంధించి ఐదు యూనిట్లు పది లక్షల 50 వేల రూపాయలను మండలంలోని చిలకపాడు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు రెండు యూనిట్స్, రెండు లక్షల రూపాయలను ఈ మేరకు మంజూరు చేసినట్లు ఎంపీడీఓ సురేష్‌బాబు వెల్లడించారు. ఈ సబ్సిడీతో కూడిన రుణాలకు ఈ నెల 25వ తేదీ లోపు లబ్దిదారులు ఆన్‌లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీఓ సురేష్‌బాబు కోరారు.

## పరిసరాల పరిశుభ్రతపై దుకాణ దారులకు ఎంపీడీఓ, తహశీల్దార్ బృందం అవగాహన



**సంతనూతలపాడు, మే 17, ప్రభాతవార్త**
స్పెషల్ శానిటేషన్ కార్యక్రమంలో భాగంగా మూడవ శనివారం నాడు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాలమేరకు మండలకేంద్రమైన సంతనూతలపాడులో ముమ్మరశానిటేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సంతనూతలపాడు ఎంపీడీఓ సురేష్‌బాబు, తహశీల్దార్ వేమూరి ఆదిలక్ష్మిలతో కూడిన బృందం పరిసరాల పరిశుభ్రతకు దుకాణదారులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు ఈ సందర్భంగా సూచనలు ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శి ఎన్.ప్రతాప్ కుమార్ పర్యవేక్షణలో పంచాయతీ సిబ్బంది ఈ ముమ్మర శానిటేషన్ ప్రక్రియను చేపట్టారు. రహదారులపై చెత్తను వేయరాదని ప్రజలకు వారు అవగాహన కల్పించారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ నాగమణి




**సంతనూతలపాడు, మే 17, ప్రభాతవార్త**
సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్లో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం నాడు సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటీసీ సభ్యురాలు దుంపా రమణమ్మ, ఎంపీడీఓ డి.సురేష్‌బాబు, తహశీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ఎన్.ప్రతాప్ కుమార్, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, మాజీ జడ్పీటీసీ తన్నీరు శ్రీనివాసరావు, సంతనూతలపాడు జడ్పీటీసీ అధ్యక్షులు బొడ్డు శంకర్‌బాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మార్పుడి జనార్ధన్, టీడీపీ నాయకులు చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, మార్పుడి అంజయ్యలు, పంచాయతీ సిబ్బంది వై.శిఖామణి, పి.బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## దర్శిలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర



**దర్శి, మే 17, ప్రభాతవార్త**
దర్శి నగర పంచాయతీ పరిధిలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల మూడో శనివారం బీట్ ది హీట్ కార్యక్రమంలో భాగంగా తహశీల్దార్ వారి కార్యాలయ ఆవరణలో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, కమీషనర్ వై.మహేశ్వర రావు, తహశీల్దార్ ఎం.శ్రావణ్ కుమార్, ఎస్సై ఎం.మురళి వారి ద్వారా చెట్టు నాటే కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలిసెట్‌లో ర్యాంక్ సాధించిన రూపాదేవికి మంత్రి స్వామి అభినందనలు



**సింగరాయకొండ,మే 17,ప్రభాతవార్త**
మండలంలోని శానంపూడి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు దనేకుల బలరాం కుమార్తె రూపాదేవి 2025 రాష్ట్ర స్థాయి పాలిసెట్ లో 167 ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా శనివారం టంగుటూరు నాయుడుపాలెంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి రూపా దేవిని ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించడం అభినందనీయమని, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ సారద్యంలో విద్యా ప్రమాణాలు మెరుగుపడ్డాయని, నూతన విద్యావిధానం లో రాష్ట్రం అగ్రగామిగా ఉంటుందని తెలియజేసారు. ర్యాంకు సాధించిన రూపాదేవిని పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదులు సన్నిబోయిన శ్రీనివాసులు, పులివర్తి లక్ష్మీ మ్నారాయణ, సన్నిబోయిన వెంకటేశ్వర్లు, నరాల సుధాకర్, ఉపాధ్యాయులు అర్రిబోయిన రాంబాబు, అంబటి బ్రహ్మయ్య, మసనం జాలరత్నం, అంబటి ప్రసాద్ పాల్గొన్నారు. ఫీజికల్ డైరెక్టర్లు ఒగుబోయిన శ్రీనివాస్, పిగిలి శ్రీను, ఎన్. టి. ప్రసాద్, నర్రా కోటేశ్వరరావు, నామా చంద్ర శేఖర్, వి. కోటేశ్వరరావు, వి. వెంకట్రావు, వై. నాగరాజు పాల్గొన్నారు.

## ఫార్మర్ ఐడి ఉంటేనే అన్నదాత సుఖీభవ



**దొనకొండ,మే 17,ప్రభాతవార్త**
వచ్చే జూన్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వబోయే అన్నదాత సుఖీభవ పథకం కి రైతులందరికీ తప్పనిసరిగా ఫార్మర్ ఐడి ఉంటేనే వర్తిస్తుందని తెలియజేశారు. ఈ రోజు రుద్రసముద్రం రైతు సేవా కేంద్రం లో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ ప్రతి రైతు మీ యొక్క ఆధార్ కార్డు, పొలం పాసుబుక్ నకలు, ఆధార్‌తో లింక్ అయిన ఫోన్ నెంబర్ తీస్కొని మీయొక్క గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని కోరారు. ప్రస్తుతం అన్నదాత సుఖీభవ పథకం కోసం గ్రామ స్థాయిలో డేటా వాలిడేషన్ జరుగుతొందని, రైతు సోదరులు ముందుగా మీయొక్క పొలాన్ని వెబలాండ్ లో ఆధార్ తో లింక్ చేయించాకోవాలని, సచివాలయ కుటుంబ సర్వే లో ఆధార్ మాపింగ్ చేయించు కోవాలని తెలిపారు. కుటుంబంలోని పెద్దవారు మరణించినట్టయితే వారి వారసులు పొలాన్ని మ్యుటేషన్ చేయించుకోవాలని తెలిపారు. రైతులకు 50!! రేయితీ పై జనుములు మరియు జీలుగలు అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశం లో గ్రామ రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు నాసర్ వలి పాల్గొన్నారు.

## ఘనంగా స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం



**కనిగిరి, మే17, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని పామూరు మండల అభివృద్ధి కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, కనిగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రమా శ్రీనివాస్, మండల అభివృద్ధి అధికారులు వై.బ్రహ్మయ్య, జి.అరవిందరెడ్డి, బీజేపీ నాయకులు కొండిశెట్టి రమణయ్య, జనసేన నాయకుడు దర్శి ఏడుకొండలు, అలాగే టీడీపీ నాయకులు ఎస్‌డీ అమీర్ బాబు, ఎస్‌కే గౌస్ భాష, ఇర్రి కోటిరెడ్డి, నర్సింగ్ సాంబశివరావు, ఎస్‌కే నాయబ్ రసూల్, పందిలి హరీష్, ఎస్‌కే రసూల్(కావేరి), సోమిశెట్టి శ్రీను, ఎస్‌డీ ఖాదర్ భాష, ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు, పర్యావరణ పరిశుభ్రపై ప్రజల్లో అవగాహన పెంపు, వ్యక్తి గత, సామూహిక భద్రత కోసం శ్రమ చేయాలని పిలుపునిచ్చారు. మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పేర్కొన్నారు.

## దివ్యాంగులకు వీల్ చైర్స్ అందజేత



**చీరాల, మే17, ప్రభాతవార్త**
చీరాల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ సామాజిక భవనం నందు రోటరీ క్లబ్ ఆఫ్ పిడుగురాళ్ళ లైమ్ సిటీ అండ్ రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీ హిల్స్ సంయుక్త సహకారంతో 15 సంవత్సరాల లోపు విద్యార్థులైన నడుము కింద భాగం నుండి నరాల బలహీనత ఉండి కూర్చొనలేని, నిలబడలేని, దివ్యాంగులకు 4 వీల్ చైర్స్ దివ్యాంగుల తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చందులూరి బాల వెంకటేశ్వరరావు, నక్కల సురేష్‌బాబు, పోలుదాసు రామకృష్ణ, మామిదాల శ్రీనివాసరావు, వలివేటి మురళీకృష్ణ, జీవై ప్రసాద్, బి.హేమంత్ కుమార్, జాగర్లమూడి సురేష్, డాక్టర్ బాబురావు, టీఐ ప్రతాప్, డి.హేమంత్ కుమార్, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దివ్యశ్రీకి రూ.25వేల నగదు బహుమతి



**వేటపాలెం, మే17, ప్రభాతవార్త**
ఇటీవల పదో తరగతి ఫలితాల్లో పందిళ్లపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదివి 596 మార్కులతో సంచలనం సృష్టించిన సజ్జా దివ్యశ్రీకి మచిలీపట్నం లోని స్టార్ కాలేజీ వ్యవస్థాపకులు, కృష్ణాజిల్లా మానవతా సంస్థ అధ్యక్షులు పేర్నేటి శ్రీరామ్ ప్రసాద్ రూ.25వేలు నగదు బహుమతి మచిలీపట్నంలోని వారి కాలేజీలో అందజేసి ప్రోత్సహించారు. శ్రీరామ్ దేశాయిపేట వాస్తవ్యులు పేర్నేటి గంగాధరరావు, రిటైర్డ్ హెడ్‌మాస్టర్ కుమారులు, శ్రీరామ్ నిరుపేద విద్యార్థులకు అనేక విధాలుగా సహాయం చేస్తూ వారి యొక్క అభివృద్ధికి పాటుపడడమే కాకుండా, మచిలీపట్నం పరిధిలో అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. వేటపాలెం మండలం రావూరుపేటలోని గుత్తి రవి మచిలీపట్నంలోని స్టార్ కాలేజీలో మ్యాథ్స్ లెక్చరర్‌గా పని చేస్తూ నిరుపేద కుటుంబానికి చెందిన సజ్జా దివ్యశ్రీ సాధించిన మార్కులను, ప్రతిభను శ్రీరామ్‌కు తెలియజేయడంతో మచిలీపట్నంకు ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరామ్ ప్రసాద్ దివ్యశ్రీని ఉద్దేశించి మాట్లాడుతూ ఉన్నత విద్యలో అనేక అవరోధాలు ఏర్పడవచ్చు, నేడు విద్యారంగంలో పోటీ వాతావరణం, అనేక మార్పులు సంభవిస్తున్నాయి. ప్రతిభ కలిగిన పేద విద్యార్థులు ఉన్నత విద్యలో వారికి ఇష్టమైన డిమాండ్ ఉన్న రంగాలను ఎంచుకోవడంలో పేదరికం అడ్డుగా ఉంది. ఇందుకోసం ప్రభుత్వం ఉన్నత విద్యకై ఎడ్యుకేషన్ లోన్లు మంజూరు చేస్తూ ప్రోత్సహిస్తూ ఉంది. వాటిని ఉపయోగించుకుని, ఉన్నత విద్య అభ్యసించడంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించి, నీ భవిష్యత్తుకు సంబంధించి నిపుణులు, విద్యావేత్తల సలహాలు తీసుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని, జీవితంలో స్థిరపడిన తర్వాత నీవు కూడా పేదవారి కోసం పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పందిళ్ళపల్లి హైస్కూల్ ఉపాధ్యాయులు గుంటూరు శివశంకర్, దివ్యశ్రీ తండ్రి రామకృష్ణ, స్టార్ కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## త్రివిధ దళాలకు మద్దతుగా సంఘీభావ ర్యాలీ





**వేటపాలెం, మే 17, ప్రభాతవార్త**
మండలంలోని పందిళ్ళపల్లి గ్రామ పంచాయతీ నందు మూడో శనివారం సందర్భంగా పంచాయతీ కార్యదర్శి టి.మాల్యాద్రి రావు అధ్యక్షతన ఎండ తీవ్రతను ఎదుర్కోవటం ఎలా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామపెద్దలు, హెల్త్ డిపార్టుమెంట్ వైద్యులు, సిబ్బంది, ఉపాధి కూలీలు, డ్వాక్రా గ్రూపు సభ్యులు, సచివాలయ సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మన భారత సైన్యం శత్రుదేశాలను ధీటుగా ఎదుర్కొన్నందుకు గుర్తుగా, త్రివిధ దళాలకు మద్దతుగా సంఘీభావ సింధూర విజయోత్సవ ర్యాలీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెరిశెట్ల బాలచంద్ర, గుత్తి బాలబ్రహ్మం, పోలకం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ప్రోత్సహాకాలు విద్యార్థుల అభివృద్ధికి దోహదం



**చిన్నగంజాం, మే17, ప్రభాతవార్త**
చిన్నగంజాం శాఖా గ్రంధాలయం నందు వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పెయింటింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్‌లో పెయింటింగ్ వాటిల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల విద్యార్థులకు బహుమతి ప్రధాన కార్యక్రమం నిర్వహించడమైంది. ఈ కార్యక్రమంలో బహుమతులు అందజేసినటువంటి వారు రాజు బంగారు పాలెం జడ్పీ హైస్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయులు ఆర్ఎస్‌వీపీ రాజు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే పార్టిసిపేషన్ చేసిన విద్యార్థులందరికి పెన్నులు అందజేసినటువంటి వారు జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు ఎస్.నరసింహారావు అనంతరం బహుమతులు అందజేసిన దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ పాలకులు నరసింహాచార్యులు, రిసోర్స్ పర్సన్ వై.రామాంజనేయులు, శ్రీనివాసరావు, నరసింహారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ శ్యామ్‌ను పరామర్శించిన టీడీపి నాయకులు షేక్ సుభాని



**దొనకొండ,మే 17,ప్రభాతవార్త**
దొనకొండ మండలం ఉదయ్ న్యూస్ చానల్ డివిజనల్ రిపోర్టర్ సీనియర్ జర్నలిస్ట్ శ్యామ్ కన్ను ఆపరేషన్ చేయించుకుని ఇంటికి వచ్చిన తరుణంలో పరామర్శించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ సుభాని, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నూనె దేవదానం, బత్తుల వెలుగొండ యాదవ్ సీనియర్ నాయకులు,

## బొద్దికూరపాడులో రక్తదానం




**తాళ్లూరు, మే17, ప్రభాతవార్త**
మండలంలోని బొద్దికూరపాడు లో సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ 42వ పుట్టిన రోజు సందర్భంగా బీసీ కాలనీ అభిమానుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఒంగోలు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా గ్రామానికి చెందిన సుమారు 37 మంది యువతీ, యువకులు నుండి రక్తం సేకరించి ప్రశంసా పత్రాలు అందించారు. ప్రమాద సమయంలో ఆపద సమయంలో ఒక వ్యక్తి జీవితాన్ని కాపాడేటటువంటి రక్తదానం కార్యక్రమంలో గ్రామంలోని హిందూ, ముస్లిం యువతీ, యువకులు పార్టీలకు, వర్గాలకు, మతాలకు అతీతంగా జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల రక్తదాన శిబిరం నిర్వహించడం పట్ల గ్రామస్తులు నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షులు, ఉప సర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి షేక్ షహనాజ్ బేగం, టీడీపీ నాయకులు పోలంరెడ్డి రమణారెడ్డి, ఉపాధ్యాయులు పోలంరెడ్డి సుబ్బారెడ్డి, చిన్నపరెడ్డి వెంకారెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపు పరిశీలించిన ఎంపీడీఓ సురేష్‌బాబు

**సంతనూతలపాడు, మే 17, ప్రభాతవార్త**
ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో బాగంగా సంతనూతలపాడు రెండవ సచివాలయంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును శనివారం నాడు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు పరిశీలించి వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. ప్రజలు ఈమెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సురేష్‌బాబు కోరారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు ఆరోగ్య కేంద్రం వైద్యులు నాగరాజు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## సింగరబొట్లపాలెంలో బీట్ ద హిట్ కార్యక్రమం

**పొన్నలూరు, మే17, ప్రభాతవార్త**
మండలంలోని సింగరబొట్లపాలెంలో శనివారం ఎంపీడీఓ డాక్టర్ పి.సుజాత ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా బీట్ ది హిట్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా చలివేంద్రాలను సందర్శించడం, మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఎంపీడీఓ డాక్టర్ పి.సుజాత మాట్లాడుతూ వేసవిలో వేడిమిని తట్టుకునేందుకు గ్రామాల్లోని ప్రజలకు తగు సూచనలు ఇవ్వడం జరిగిందని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మూడో శనివారం ఈ కార్యక్రమం డిసెంబర్ వరకు జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ నాగేశ్వరరావు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమాదేవి, మెడికల్ ఆఫీసర్లు, రమణారెడ్డి, గ్రామ నాయకులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మురళినాయక్‌కు ఘన నివాళి



**బల్లికురవ, మే 17, ప్రభాతవార్త**
ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొని పాకిస్థాన్ నుంచి దేశాన్ని రక్షించడంలో అమరులైన వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి తహశీల్దార్ రవినాయక్, ఎంపీడీఓ కుసుమ కుమారిలు ఘనంగా నివాళులర్పించారు. శనివారం ఈ సందర్భంగా నిర్వహించిన తిరంగా ర్యాలీలో తహశీల్దార్ రవి నాయక్ మాట్లాడుతూ పహల్గామ్‌లో హత్యకు గురైన అమాయక భారతీయుల మరణాలకు ప్రతికారం తీర్చుకునేందుకు భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూరం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. మే 7వ తేదీ భారత సాయుధ దళాలు పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్లోను ఏక కాలంలో 9 తీవ్ర వాద సంస్థల ప్రధాన కార్యాలయాలపై దాడులు చేసి 100 మంది ముష్కర, మూకలను మట్టుపెట్టారన్నారు. ఇలాంటి పోరాటంలో అమరుడైన మురళినాయక్ భారతజాతి ముద్దుబిడ్డ అని, ఆంధ్రప్రదేశ్ పౌరుష్యాన్ని, జగద్విదితం చేసి, తీవ్ర వాదుల ఎదుట వెన్ను విరిచి నిలిచిన ధీశాలి అన్నారు. ఎంపీడీఓ కుసుమకుమారి మాట్లాడుతూ భారతీయ పర్యాటకులను హత్య చేసి అదృశ్యమైన ఉగ్రవాదులను వెతికి వేటాడి చంపగలగటం ఆపరేషన్, సింధూర్ ద్వారా సాధ్యమైంది అన్నారు. పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపిన 15 రోజుల్లోనే భారతదేశం సర్వశక్తులను మొహరించి పాకిస్థాన్ దాడులు ప్రారంభించి, భారతీయ సైనిక పాటవానికి తిరుగే లేదని చాటి చెప్పారన్నారు. ఇలాంటి పోరాటంలో అమరుడైన మురళి నాయక్ ధన్యజీవి అన్నారు. ఈ సందర్భంగా భారీ మువ్వన్నెల జెండాను ప్రదర్శిస్తూ తిరంగా ర్యాలీ నిర్వహించారు. భారతమాతాకీ జై.. అమర వీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. సీనియర్ సహాయకులు బుజ్జి, ఎంపీడీఓ ఎమ్మార్వో కార్యాలయాల సిబ్బంది, పలువురు ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ పనితీరుపై విచారణ

**మద్దిపాడు, మే 17, ప్రభాతవార్త**
గత కొంత కాలం నుంచి మండల పరిధిలోని నందిపాడు రేషన్ డీలర్ లబ్దిదారులకు సక్రమంగా నిత్యవసర వస్తువులు పంపిణీ చేయట్లేదని సోమవారం నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణను ఆ గ్రామానికి చెందిన మండవ ప్రతాప్ అనే వ్యక్తి గ్రీవెన్స్ నందు కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ క్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రాజ్యలక్ష్మీ శనివారం నందిపాడు గ్రామం సందర్శించి రేషన్ కార్డు దారులను విచారణ చేశారు. విచారణలో రేషన్ కార్డుదారులు తమ గ్రామానికి చెందినటువంటి రేషన్ డీలర్ అనారోగ్య సమస్యలపై చెన్నై హాస్పిటల్‌కి వెళ్లారని గ్రామస్తులు తెలిపారు. పంపిణీ వాహనదారుడైన కే.కోటి సరుకులను పంపిణీ చేపట్టకుండా రేషన్‌కు బదులుగా డబ్బులు కావాలంటే తీసుకోండి, రేషన్ కావాలంటే బసవన్నపాలెం రేషన్ డీలర్ షాపుకి వెళ్లాలని సూచించారని గ్రామస్తులు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రాజ్యలక్ష్మీ ముందు వాపోయారు. దీనిపై సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు తెలియపరచనున్నట్లు ఎంప్లాయిమెంట్ డీటీ రాజ్యలక్ష్మీ తెలిపారు. ఈ విచారణలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వంశీ కిరణ్ ఉన్నారు.

## 19వ తేదీన జరిగే నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలి

**- సాంబశివరావు**



**పొన్నలూరు, మే 17, ప్రభాతవార్త**
సోమవారం 19వ తేదీన కొండపిలో శ్రీ సాయి సీతారామ కళ్యాణ మండపంలో జరిగే తెలుగుదేశం పార్టీకొండపి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొంటారని కావున మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల టీడీపీ అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## కొండ్రాజువారి వివాహ వేడుకలో పాల్గొన్న దద్దాల



**సీఎస్‌పురం, మే17, ప్రభాతవార్త**
మండలంలోని కొండబోయినపల్లి గ్రామంలో కొండ్రాజు మాల కొండయ్య(లేట్)- ఆదిలక్ష్మమ్మల కుమార్తె కొండ్రాజు మహాలక్ష్మీ కళ్యాణ వేడుకలు శనివారం జరిగాయి. వైసీపీ కనిగిరి ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్, మండల పార్టీ అధ్యక్షులు పాలుగుళ్ళ మల్లిఖార్జునరెడ్డి, జడ్పీటీసీ మేకల శ్రీనివాస్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, మేకల బాలు, బొర్రాజు రమణయ్య, లాయర్ శ్రీనివాసులు, పల్నాటి భాస్కర్‌రెడ్డి, కటికల వెంకటరత్నం, సైకం ఏడుకొండలురెడ్డి తదితరులు పాల్గొని వధువు మహాలక్ష్మీని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# డీజీపేటలో డీఎల్‌పీవో విచారణ



**సీఎస్‌పురం, మే 17, ప్రభాతవార్త**
మండలంలోని డీజీపేట గ్రామంలో కనిగిరి డీఎల్‌పీవో హనుమంతరావు శనివారం విచారణ చేపట్టారు. డీజీపేటలో పంచాయతీ నిధులలో అక్రమాలకు పాల్పడ్డారంటూ గ్రామానికి చెందిన పి.తిరుపతయ్య, వి.ప్రసాద్, జి.తిరుపతయ్య, బి.సుబ్బారావు పలువురు గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై ఫిర్యాదుదారులు, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి తదితరులకు నోటీసులు జారీ చేసి కనిగిరి డీఎల్‌పీఓ హనుమంతరావు శనివారం డీజీపేట సచివాలయంలో విచారణ చేపట్టారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి డ్రా చేసిన నిధులపై విచారణ చేపట్టారు. వర్షం కారణంగా ఫీల్డ్ విజిట్‌ను చేసే అవకాశం లేకపోవడంతో మరోసారి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టనున్నట్లు డీఎల్‌పీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ రమణయ్య, పంచాయతీ కార్యదర్శి రమణ నాయక్, ఫిర్యాదుదారులు పి.తిరుపతయ్య, వి.ప్రసాద్, జి.తిరుపతయ్య, బి.సుబ్బారావు, ఎం.వెంకట కొండయ్య, వి.తిరుపతి, వాసులు, జెమిని తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన నియోజకవర్గ ఇన్‌ఛార్జీ గూడూరి



**పెద్దదోర్నాల, మే17, ప్రభాతవార్త**
పెద్దదోర్నాల మండలం హసనాబాద్ ఎస్సీ పాలెం టీడీపీ నాయకులు ఎలకపాటి దేవయ్య కుమార్తె ప్రియాంక (పింకీ), దర్శనం సురేష్‌ల వివాహ మహోత్సవం శనివారం పెద్దదోర్నాల పట్టణ బొగ్గరపు వారి కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ గూడూరి ఎరిక్షన్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం పాస్టర్ చంద్రశేఖర్ అధ్యక్షతన వివాహం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ ఏరువా మల్లిఖార్జునరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు షేక్ మాబు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడి లక్ష్మయ్య, యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు దొడ్డ శేషాద్రి, పెద్దదోర్నాల మండల జనసేన అధ్యక్షుడు కేతి వెంకట మురళి, పెద్దదోర్నాల సర్పంచ్ చిత్తూరి హారిక, సన్నిధి కిశోర్, కరుణాకర్, డీపీ యేసయ్య, సింగరత్నాకర్, పలువురు టీడీపీ నాయకులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# వేసవి వేడిని ఎదుర్కొనేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**- ఎంపిడిఓ వెంకటరామిరెడ్డి**



**రాచర్ల, మే 17, ప్రభాతవార్త**
వేసవి వేడిని ఎదుర్కొనేందుకు ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి అన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాచర్ల గ్రామ సచివాలయంలో శనివారం ఆయన విద్య, వైద్యశాఖ అధికారులతోపాటు సచివాలయ సిబ్బందితో కలిసి వేడిని ఎలా ఎదుర్కోవాలి (బీట్ ది హీట్) అనే కార్యక్రమం నిర్వహించి వేడిని ఎదుర్కొనే మార్గాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని వారికి సూచించారు. వైద్య సిబ్బంది సహకారంతో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి వేడిని తట్టుకునేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయించారు. వేసవి ఉధృతంగా ఉన్నందున వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ఒకవేళ వడదెబ్బకు గురైతే వెంటనే దాన్ని అధిగమించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ముఖ్యంగా ఉపాధి హామీ కూలీలు బహు జాగ్రత్తలు పాటించాలని ఉదయ కాలంలో పనులకు త్వరగా వెళ్ళి చేపట్టిన పనులు కొలతల ప్రకారం ముగించుకొని ఎండ తన ప్రతాపం చూపకముందే ఇల్లు చేరుకోవాలని అన్నారు. పనుల దగ్గర కూలీలు వడదెబ్బకు గురికాకుండా త్రాగునీరు, మజ్జిగ పౌకర్య కల్పించాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. మండల విస్తరణ అధికారి ఐ వెంకటేష్ మాట్లాడుతూ రద్దీ కూడళ్ళలో నీటి సౌకర్యం కొరకు చలివేంద్రాలు ఏర్పాటు చేసుకుంటే కొంతమేరా కూలీలకు ఇబ్బందులు ఉండవన్నారు. కాబట్టి వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బంగారు బాల్యం జిల్లా నోడల్ అధికారి మరియు రాచర్ల విద్యాశాఖ అధికారి వి గిరిధర్ శర్మ, కార్యాలయం సిబ్బంది స్వామి రాజ్ కుమార్, మాధవి లత, రాచర్ల సచివాలయ కార్యదర్శి ఎం వెంకటేశ్వర నాయక్, సచివాలయ సిబ్బంది, అనుములవీడు పిహెచ్‌సి వైద్య సిబ్బంది రామలక్ష్మమ్మ, షమీమ్ రాచర్ల జడ్‌పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడురామానాయక్, తదితరులుపాల్గొన్నారు.ఈ కార్యక్రమం మండలం లోనిఅన్నిసచివాలయాల్లో ఆయాసచివాలయాల కార్యదర్శులు తమసిబ్బందిఆధ్వర్యంలో నిర్వహించారు.

# ప్రజా ప్రతినిధులు లేని మండల సమావేశం



**కొండపి, మే 17, ప్రభాతవార్త**
ప్రజా సమస్యలపై సమీక్షించాల్సిన మండల సర్వసభ్య సమావేశం ప్రజా ప్రతినిధులు లేకుండానే శనివారం కొండపి మండల కార్యాలయంలో జరిగింది. సహజంగా మండల సర్వసభ్య సమావేశం అధికారులు, ప్రజా ప్రతినిధులతో మండలంలో నిర్వహించే, నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించాల్సి ఉంది. కానీ అందుకు విరుద్ధంగా కొండపి మండల సర్వసభ్య సమావేశం ప్రజా ప్రతినిధులు లేకుండా కేవలం అన్ని శాఖల అధికారులతో మాత్రమే మండల ఎంపిపి కొండసింగు స్వప్నకుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎంపిపి, వైస్ ఎంపిపి, ఒక ఎంపిటిసి మాత్రమే హాజరు కాక కోరం కాకపోయినా అధికారులతోనే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు వారివారి శాఖలకు సంబంధించిన నివేదికలను చదివి వినిపించారు. ఉదయం 11గంటలకు ప్రారంభించవలసిన మండల సర్వసభ్య సమావేశాన్ని మధ్యాహ్నం 12.30గంటలకు ప్రారంభించారు. ఎంపిడిఓ రామాంజనేయులు మాట్లాడుతూ బంగారు బాల్యంలో భాగంగా సున్నా నుంచి ఆరు సంవత్సరాలలోపు బాలబాలికలకు ఆధార్‌కార్డు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో అనకర్లపూడి, వెన్నూరు సచివాలయాల్లో ఆధార్ సేవలు లభిస్తున్నాయని, మరొక ఆధార్ కేంద్రం ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. వర్షాలు పడే సమయంలో విద్యుత్ కోతలు తక్కువగా ఉండే విధంగా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. మండల విద్యాశాఖ అధికారి-2 రామారావు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో గురుకుల పాఠశాలలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు సమయానికి లేకపోవడంతో ఉత్తీర్ణత శాతం తగ్గిందని తెలిపారు. కార్యక్రమంలో తహశిల్దార్ పి మురళి, వైస్ ఎంపిపి రావులపల్లి కోటరాజు, ఈఓఆర్డి అంజలీదేవీ, ఏఓ రామకృష్ణ, ఏపిఓ వెంకటరావు, ఏపిఎం గోపినాధ్, పంచాయితీ రాజ్ ఏఈ ప్రసాదరావు, పంచాయితీ సెక్రటరీలు, తదితర శాఖల అధికారులు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**అధికారుల నిర్లక్ష్యం :**
ఉదయం 11గంటలకు ప్రారంభం కావాల్సిన సర్వసభ్య సమావేశాన్ని కోరం కోసం ఎదురుచూసి మధ్యాహ్నం 12.30గంటలకు ప్రారంభించారు. ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను చదవడం ప్రారంభించారు. కొన్ని శాఖల అధికారులు నివేదికలు చదివిన వెంటనే సమావేశహాలును విడిచి వెళ్ళారు. కొంతమంది అధికారులు రిజిస్టర్‌లో సంతకాలు చేసి వెళ్ళిపోయారు. కొంతమంది పంచాయితీ సెక్రటరీలు సమావేశం ముగిసే సమయానికి కూడా వస్తూనే ఉన్నారు. మండలంలో సమస్యలను చర్చించడానికి ఏర్పాటు చేసే సమావేశానికి కొంతమంది అధికారులు నిర్లక్ష్యం, కొంతమంది అధికారులు సమయపాలన పాటించకపోవడంతో అక్కడ ఉన్న ప్రజలు వీరేమి ప్రజా సమస్యలు తీరుస్తారు అంటూ గుసగుసలాడుకుంటున్నారు.

## పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అక్రమ అరెస్టులు

**- వైఎస్సార్‌సీపీ నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు**

**ఏపీఐఐసీ మాజీ చైర్మన్ మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి**



**మార్కాపురం, మే17, ప్రభాతవార్త**
సీఎం చంద్రబాబుకు పాలన చేతకాక, హామీల అమల్లో తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని వైఎస్సార్‌సీపీ నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు ఏపీఐఐసీ మాజీ చైర్మన్ మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో నియంత పాలన సాగుతోందని ధ్వజమెత్తారు. రెడ్ బుక్ రాజ్యాంగం అమలులో భాగంగా గత ప్రభుత్వంలో పని చేసిన ఐఏఎస్ అధికారులు ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హామీల అమలు విషయంలో అన్ని వర్గాల ప్రజల నుంచి ప్రభుత్వంపై వచ్చిన వ్యతిరేకతను కప్పి పుచ్చుకునేందుకు, ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇలాంటి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా నాయకులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా అవినీతికి ఆస్కారం లేకపోయినా మద్యం స్కామ్ జరిగినట్లు తప్పుడు వాంగ్మూలాలు సృష్టించి ఆయనకు సన్నిహితంగా ఉన్న వారిని అరెస్టు చేస్తున్నారని అన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో బెల్టు షాపులు పూర్తిగా రద్దు చేసి,మద్యం షాపులు తగ్గించి, అమ్మకాలు తగ్గిస్తే స్కాం జరిగిందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న దాదాపు అన్ని డిస్టిలరీలకు కూడా అనుమతివ్వలేదని స్పష్టం చేశారు. గత మా వైఎస్సార్‌సీపీ పాలనలో మద్యం అమ్మకాలను ప్రభుత్వమే నిర్వహిస్తే, కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోంది, వీధివీధినా బెల్టు షాపులు తెరిచి 24 గంటలు ఇష్టారాజ్యంగా మద్యం అమ్మకాలు చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబుకి దమ్ముంటే తన మీద నమోదైన ఇన్నర్ రింగ్ రోడ్డు స్కాం, లిక్కర్ కుంభకోణం, ఏపీ ఫైబర్ నెట్ స్కాం, స్కిల్ డవలప్‌మెంట్ కుంభ కోణాలపై విచారణకు సిద్ధం కావాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రాష్ట్రం తిరోగమనంలో పయనిస్తోందని, ఐఏఎస్, ఐపీఎస్‌లనే కాకుండా పారిశ్రామిక వేత్తలను కూడా బెదిరిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వ వేదింపులతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరు ముందుకు రావడం లేదని అరాచక పాలనతో ఎంతో కాలం ప్రజా చైతన్యాన్ని అడ్డుకోలేరని అన్నారు. రాబోయే రోజుల్లో వైఎస్సార్‌సీపీ నేతృత్వంలో ప్రజా ఉద్యమాలతో కూటమి ప్రభుత్వానికి ఖచ్చితంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# 22న చోళ్ళవీడులో వేమయ్య స్వామి ఆరాధన మహోత్సవం





**రాచర్ల, మే 17 ప్రభాతవార్త**
ఈ నెల 22వ తేదీ గురువారం మండలంలోని చోళ్ళవీడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ వేమయ్య స్వామి 263వ ఆరాధన మహోత్సవ కార్యక్రమం జరుగుతుందని కార్యనిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 03-05-1762న శ్రీ వేమయ్య స్వామివారు సజీవ సమాధిలోనికి ప్రవేశించడం జరిగిందని ఈ సందర్భంగా 21వ తేదీ బుధవారం సాయంత్రం ఐదు గంటలకు స్వామివారి కలశంతో గ్రామోత్సవం నిర్వహించి 22వ తేదీ గురువారం వైశాఖ బహుళ దశమి రోజున స్వామి ఆరాధన మహోత్సవం జరుగుతుందన్నారు. కాబట్టి భక్తులు ఈ ఆరాధన మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు. ఆరాధన మహోత్సవం సందర్భంగా 22వ తేదీ గురువారం న్యూ కేటగిరి విభాగంలో ఎడ్లబండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నామని ఉదయం 9గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని ఈ పోటీల్లో పాల్గొనదలచిన వారు 22వ తేదీ ఉదయం 7గంటలలోపు ప్రవేశ రుసుము రూ.500లు చెల్లించి తమ పేర్లు నమోదు చేసుకుని రశీదు పొందాలన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.50వేలు, రెండవ బహుమతి రూ.40వేలు, మూడవ బహుమతి రూ.30వేలు, నాల్గవ బహుమతి రూ.20వేలు, ఐదవ బహుమతి రూ.10వేలు, ఆరవ బహుమతి రూ.8వేలు, ఏడవ బహుమతి రూ.5వేలు దాతల సహకారంతో విజేతలకు అందజేయడం జరుగుతుందని, వీటితోపాటు కన్సోలేషన్ బహుమతిరూ.3వేలుఅందిస్తామని వారుతెలిపారు. బండపందాలయాంకర్‌గా వీరిశెట్టి రామాంజనేయులు (9154211482) వ్యవహరిస్తారని, పూర్తి వివరాలకు బండపందెం కమిటీ సెల్ నెంబరు (9912995159, 9553754266)లను సంప్రదించాలని వారుకోరారు. ఆరాధన మహోత్సవం సందర్భంగా భక్తులకు పగిడి వారి కుటుంబ సభ్యుల సహకారంతో అన్నదాన కార్యక్రమం ఉంటుందని, భక్తులను ఆహ్లాదపరిచేందుకు సాయంత్రం 5గంటలకు రెండు కోలాట ప్రదర్శనలు రాత్రి 9గంటలకు రెండు పాటకచేరీలు, చెంచు నాటకం ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## వేసవి వినోదం ప్రత్యేక క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- జేవివి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు**




**రాచర్ల, మే 17, ప్రభాతవార్త**
ఈనెల 19వ తేదీ సోమవారం నుండి 24వ తేదీ శనివారం వరకు రాచర్ల స్పందన ఉన్నత పాఠశాలలో నిర్వహించే వేసవి వినోద ప్రత్యేక క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మండ్ల శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జన విజ్ఞాన వేదిక మరియు యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఈ సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నామని, ఈ క్యాంపు ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే మేలు చేకూర్చే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సైన్స్ ప్రయోగాలు, మ్యాజిక్ కథా రచన, హ్యాండ్ రైటింగ్, సరదా గణితం, మెమోరీగేమ్స్, డ్రాయింగ్ డ్యాన్స్‌లు, ఆటలు పాటలు, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు తమ మేదస్సును ఉపయోగించి వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసుకునేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు కొంతవరకు తమలో దాగి ఉన్న ప్రతిభను నిరూపించుకోవచ్చని అన్నారు. కాబట్టి విద్యార్థులు ఈ వేసవి వినోద విజ్ఞాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఆకస్మిక ఈదురు గాలులకు నేలకొరిగిన చెట్లు.. భయాందోళనకు గురైన భక్తులు .. !!

**- సమాచారమందుకున్న వెంటనే సహాయక చర్యలు చేపట్టిన ఎస్సై కోటేశ్వరరావు**





**రాచర్ల, మే 17, ప్రభాతవార్త**
మండలంలో శనివారం సాయంత్రం ఆకస్మికంగా వీచిన ఈదురుగాలుల ధాటికి శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థానంలోని లక్ష్మమ్మ వనం వద్ద చెట్లు నేలకొరిగాయి. మధ్యాహ్నం నాలుగు, ఐదు గంటల సమయంలో ఒక్కసారిగా ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం విజృంభించడంతో ఈ సంఘటన చోటుచేసుకుంది. చెట్లు రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో ఆలయంలోని భక్తుల రాకపోకలకు, వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఈ సంఘటనపై సమాచారం అందురకున్న రాచర్ల ఎస్సై పి కోటేశ్వరరావు తమ సిబ్బందితో హుటాహుటిన రంగస్వామి దేవస్థానానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. జేసిబి యంత్రం సహాయంతో విరిగి పడిన చెట్లను ప్రక్కకు తొలగించి భక్తుల రాకపోకలకు మార్గం సుగుమం చేశారు. దీంతో భక్తులు ఊపిరి పీల్చుకున్నారు. అకస్మాత్తుగా సంభవించిన ఈ పరిస్థితి వలన ఎలాంటి ప్రమాదం, ప్రాణ నష్టం జరగకపోవడం శుభపరిణామమని ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. సంఘటన జరిగిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితి చక్కదిద్దిన ఎస్సై కోటేశ్వరరావును, వారి సిబ్బందిని భక్తులు అభినందించారు.

# వేడుకగా శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతం



**కొనకనమిట్ల, మే 17, ప్రభాతవార్త**
కొనకనమిట్ల, పుట్లూరివారిపల్లె రహదారి కూడలిలో కొలువైన శ్రీరామదూత క్షేత్రంలో శ్రీరామనామ సప్తాహ మహోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీరమా సహిత సత్యనారాయణస్వామి వారి వ్రతం వేడుకగా జరిగింది. వేద పండితులు శ్రీరామ దూత ధార్మిక ట్రస్టు వ్యవస్థాపకులు అకలంకం వెంకట రామకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో మంత్రోచ్ఛరణ నడుమ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉభయ దాతలు దివ్వెల సుబ్రహ్మణ్యం, జ్యోతి, పేరం లక్ష్మీ నారాయణ, కుమారి, బొగ్గవరపు శ్రీనివాసులు, లక్ష్మీ, కొప్పరపు లక్ష్మణ్, శ్రీదేవి, చెక్కా చెన్నకేశవులు, పద్మ, పాలువాది వెంకటేశ్వర్లు, సుజాత, నాగం వెంకటేశ్వర్లు దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## వివిఎన్ అండ్ జిఏఎఫ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు, మే 17,ప్రభాతవార్త**
గిద్దలరు పట్టణం రాచర్ల రోడ్డులోని సెయింట్ పాల్స్ కళాశాల ఆవరణంలో రాచర్ల మండలం పలుగుంటిపల్లి గ్రామానికి చెందిన వెనగండ్ల వీరనారాయణ నూతనంగా ఏర్పాటు చేసిన వివిఎన్ అండ్ జిఏఎఫ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కాంప్లెక్స్‌లో జిమ్ సెంటర్‌ను మరియు స్విమ్మింగ్ పూల్‌లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నేటి పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరికి వ్యాయామం తప్పనిసరిగా అవసరమని నేటి యువతకు అనుగుణంగా ఆధునిక పరికరాలతో జిమ్ సెంటర్ ఏర్పాటు, స్విమ్మింగ్ ఫూల్, వాకింగ్ ట్రాక్, రన్నింగ్ ట్రాక్ వంటి సదుపాయాల కల్పనతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమని మంచి ఆలోచన విధానంతో ప్రారంభించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్ విజయవంతంగా ముందుకు సాగాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ పాల్స్ కళాశాల కరస్పాండెంట్ గోనా రంజిత్, పిఈటి శోభన్, జకరయ్య, సొసైటీ బ్యాంకు ఛైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, నిమ్మకాయల శేఖర్, అబ్బు ఓబయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ ప్రధాని మోదీ బలమైన సంకల్పానికి నిదర్శనము


**- రాష్ట్ర కిసాన్ మోర్చా సభ్యులు పిడతల రమేష్ రెడ్డి**



**గిద్దలూరు, మే 17,ప్రభాతవార్త**
పహల్గామ్ ఉగ్రదాడిలో 26మంది అమాయక పర్యాటకులపై ఉగ్రవాదులు ఘతుకమునకు వ్యతిరేకంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ప్రధానమంత్రి నరేంద్రమోదీ బలమైన సంకల్పానికి నిదర్శనమని రాష్ట్ర కిసాన్ మోర్చా సభ్యులు పిడతల రమేష్ రెడ్డి అన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో భారత వీరజవాన్‌లకు సంఘీభావంగా శనివారం గిద్దలూరు పట్టణంలో భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో తిరంగ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పిడతల రమేష్ రెడ్డి మాట్లాడుతూ దేశములోని అన్ని ప్రతిపక్ష పార్టీలు ప్రధాని మోదీకి ప్రతి నిర్ణయమునకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. ఉగ్రవాదులను పూర్తిగా అంతము చేయడమే లేదా భారత్‌కు అప్పగించడమే పాకిస్థాన్ చేయాలని దీంతోపాటు (పిఓకె) కూడా ఖాళీ చేస్తే అప్పుడు భారతదేశము చర్చలు జరుపుతుందని తెలిపారు. మన ఏజెన్సీల ఖచితత్వము, భారత్ త్రివిధ దళాల అద్భుతమైన స్ట్రైక్ కెపాసిటీ ఎంట్ ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచానికి తెలిసిందన్నారు. ఉగ్రవాదాన్ని రూపుమాపాలనే లక్ష్యంతో పనిచేస్తున్న భారతదేశ రక్షణ కోసం ఆంధ్ర, కర్ణాటకల్లోని సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయాల్లో ఇంద్రకీలాద్రి దుర్గమ్మ, అరసవల్లి, సూర్యనారాయణ స్వామి ఆలయము, మసీదులలో, చర్చిల్లో ప్రార్ధనలు చేపించిన జనసేనాలకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు బిజెపి నాయకులు రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జేవి నారాయణ, పంట శివమల్లారెడ్డి, ప్రకాశం జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా, గిద్దలూరు టౌన్ ఓబిసి మోర్చా అధ్యక్షులు కొప్పుల నరసింహులు, జిల్లా సెల్ కన్వీనర్ ఓబిసి మోర్చా మహేష్, అనూష స్కూల్ యాజమాన్యం స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలో చలివేంద్రం ప్రారంభం

**సింగరాయకొండ, మే 17,ప్రభాతవార్త**
వేసవికాలంలో ప్రజలు దాహార్తిని తీర్చేందుకు పాతసింగరాయకొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో చలివేంద్రాన్ని స్వచ్ఛ భారత్ మండల కో ఆర్డినేటర్ చిమట సుధాకర్ చేతులు మీదుగా ప్రారంభించారు. శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పాత సింగరాయకొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సి.హెచ్ సుధాకర్ మాట్లాడుతూ పంచాయతీ కార్యాలయంనకు వచ్చేప్రజలుదాహార్తిని తీర్చేందు కు చలివేంద్రం ఏర్పాటుచేయడం ఎంతో ఉపయోగకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శితి.శ్రీనివాసరావు,డి,ఏ సోము,అటెండర్ యలమంద,గ్రామస్థులు పాల్గొన్నారు.



# కంటి చూపు లేని వారికి ఆశాజ్యోతి

## - ఉచితంగా మెగా నేత్ర వైద్య శిబిరం





**కనిగిరి, మే 17, ప్రభాతవార్త**
జననీ చారిటబుల్ ట్రస్టు, శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరం శనివారం కనిగిరిలో జరిగింది. ఈ శిబిరానికి ప్రజలు విపరీతంగా స్పందించారు. మొత్తం 292 మంది వైద్య సదుపాయాలను పొందగా, 262 మంది కంటి ఆపరేషన్‌కి ఎంపికయ్యారు. శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలతో పాటు విస్తృత కంటి పరీక్షలు నిర్వహించబడ్డాయి. గతంలో కంటి ఆపరేషన్ చేసుకున్న వారికి కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సందర్శించి హాజరై వారితో మాట్లాడారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి నెల 3వ శనివారం ఇటువంటి కంటి వైద్య శిబిరాలు నిరంతరం నిర్వహిస్తామని ప్రకటించారు. అలాగే వైద్యులు అందించిన సేవలను ప్రత్యేకంగా అభినందించారు. ఆపరేషన్‌కు ఎంపికైన వారిని మే 18, 20, 22వ తేదీల్లో శంకర కంటి ఆసుపత్రికి ప్రత్యేక వాహనాల ద్వారా తరలించనున్నారు. వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన సంస్థలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

# స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## - ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి





**కనిగిరి, మే 17, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. ప్రతి నెల 3వ శనివారం నిర్వహించే ఈ కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదపడే చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. శనివారం కనిగిరి పట్టణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో బీట్ ది హీట్ అంశంపై పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటి, వాటిని సంరక్షించే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే పామూరు బస్టాండ్ సెంటర్ వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ చేసి, వేసవిలో ఉష్ణోగ్రతలను తగ్గించేందుకు ప్రజలందరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ హితంగా వ్యవహారించడం, మొక్కలను నాటి వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. స్వయం సహాయక బృందాల ఆధ్వర్యంలో మహిళలకు పర్యావరణ అనుకూల వస్తువుల వినియోగం, జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరం అని పేర్కొన్నారు. పార్కుల అభివృద్ధి, మొక్కల సంరక్షణలో ప్రజలు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారంతా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ డానియేల్ జోసెఫ్, మున్సిపల్ సభ్యులు, మెప్మా సిబ్బంది, ఐసీడీఎస్ ఆరోగ్యశాఖ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బొట్లగూడూరులో చలివేంద్రం ప్రారంభించిన కోటపాటి జనార్ధన్‌రావు




**కనిగిరి, మే17, ప్రభాతవార్త**
పామూరు మండలంలోని బొట్ల గూడూరు గ్రామంలో శనివారం వేసవి వేడిమి నేపధ్యంలో ప్రజలకు తాగునీరు అందించేందుకు సొంత నిధులతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్‌రావు ప్రారంభించారు. కేజేఆర్ ఫౌండేషన్ సొంత నిధులతో ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడమైంది. ఈ కార్యక్రమంలో పువ్వాడి వెంకటేశ్వర్లు, అడుసుమల్లి ప్రభాకర్, కూటమి నాయకులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన స్థానిక ప్రజలు ఈ విసృత్త కార్యక్రమాన్ని అభినందించారు. ఈ సందర్భంగా కోటపాటి జనార్ధన్‌రావు మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు తాగునీరు అందించేందుకు కేజేఆర్ ఫౌండేషన్ ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఇది పూర్తిగా సేవా దృక్పథంతో చేపట్టిన కార్యక్రమం అని తెలిపారు.

# రంగస్వామి పాకాల గ్రామంలో తాగునీటి బోర్ ప్రారంభించిన కోటపాటి జనార్ధన్



**కనిగిరి, మే 17, ప్రభాతవార్త**
పామూరు మండలంలోని బొట్లగూడూరు పంచాయతీ పరిధిలోని రంగస్వామి పాకాల గ్రామంలో ఇంటింటికి కుళాయి కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన మంచినీటి బోరును తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్‌రావు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ ఇంటింటికీ తాగునీటి సౌకర్యం అందుబాటులోకి రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రజలు మాట్లాడుతూ ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న తాగునీటి సమస్య ఇప్పుడు పరిష్కారమైందంటూ హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి ఈ సందర్భంగా గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని నాయకులు తెలిపారు.

# ప్రజల దాహం తీర్చాడానికి చలివేంద్రాలు



**యర్రగొండపాలెం,మే17,ప్రభాతవార్త**
య ర్రగొండపాలెం పట్టణంలో శనివారం పంచాయతీ కార్యాలయం ఆవరణంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ ఎం.విష్ణువర్ధన్‌రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామాలలో పంచాయతీ కార్యాలయం వద్ద ప్రధానసెంటర్లలో చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం చాలా మంచిదని ఆయన అన్నారు.కార్యాలయం వద్దకు వచ్చేవారు త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా నాయకులు,స్వచ్ఛంద సమస్థలు ఇటు వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం చాల మంచిదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వై.యం.మంత్రునాయక్, చిట్యాల వెంగలరెడ్డి,కందర సత్యనారాయణగౌడ్,అనుమాలశెట్టి సుబ్బారావు,షేక్.మస్తాన్‌వలి, కోత్తమాసు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

## - దర్శి టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



**ముండ్లమూరు, మే 17, ప్రభాతవార్త**
ముండ్లమూరు మండలంలోని ఈదర గ్రామంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన శ్రీఅంకాలమ్మ తిరునాళ్ల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్. ముందుగా అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. తదుపరి బొప్పిడివారిపాలెం, భీమవరం గ్రామ టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ముండ్లమూరు మండల టీడీపీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, మాజీ జడ్పీటీసీ కొక్కెరనాగరాజు,మాజీ జడ్పీటీసీవరగాని పౌలు,ఈదర, బొప్పిడివారి పాలెం, భీమవరం గ్రామటీడీపీ నాయకులు,కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



# నేడు ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీ



**యర్రగొండపాలెం,మే17,ప్రభాతవార్త**
య ర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం నిర్వహించే ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీ ఉదయం 8గంటలకు నిర్వహించడం జరుగుతుందని కావున ప్రజలు నాయకులు అదిక సంఖ్యలో పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేయాలని యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు తెలిపారు.

# ప్రతి భారతీయుడికి గర్వంగా నిలిచిన ఆపరేషన్ సింధూర్

## - దేశ సైనికులకు మద్దతుగా తిరంగా ర్యాలీ

## - నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ





**దర్శి, మే 17, ప్రభాతవార్త**
మహిళల నుదుట సింధూరాన్ని తడిచిన ఉగ్రవాదులకు ఆపరేషన్ సింధూర్‌తో మన భారతి త్రివిధ దళాలు బదులు ఇవ్వడం గర్వకారణం అని దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. వీర సైనికులకు మద్దతుగా మన ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు శనివారం ఉదయం దర్శి పట్టణంలో త్రివర్ణ పతాకాలతో వందేమాతరం నినాదాలతో భారత్ మాతాకీ జై అంటూ తిరంగా ర్యాలీ కురిచేడు రోడ్డు నుండి గడియారస్తంభం వరకు సాగింది. ఈ సందర్భంగా దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ భార్య ముందే భర్తను, కొడుకును, తండ్రిని మతం పేరుతో చంపడం దారునాతి ఘటనలు చూశాం, ఆడ బిడ్డల నుదుట తిలకం తుడిచిన ఉగ్రవాదులు ఈ భూమి మీద ఉండకూడదని ఆపరేషన్ సింధూర్‌కు శ్రీకారం చుట్టారన్నారు. ఈ పోరాటంలో అశువులు బాసిన మురళీనాయక్ కుటుంబానికి జోహార్లు అర్పిద్దాం, మురళి నాయక్ కుటుంబానికి మన కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తూ 50 లక్షల నగదు రివార్డుతో పాటు ఐదు ఎకరాల భూమిని కూడా ప్రకటించింది. తిరంగా ర్యాలీలో డాక్టర్ లక్ష్మీతో పాటు టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, దర్శి మున్సిపల్ కమీషనర్ మహేష్, దర్శి మండల ఎమ్మార్వో శ్రవణ్ కుమార్, సీఐ రామారావు, ఎస్సై మురళి, మాజీ సైనిక ఉద్యోగులు, ఉపాధ్యాయులు, తాళ్లూరు మండల ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు, పిడతల నెమిలయ్య, కూరపాటి శ్రీను, బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, బీజేపీ నాయకులు తిండి నారాయణరెడ్డి, మాడపాకుల శ్రీనివాసరావు, జనసేన నాయకులు పుప్పాల పాపారావు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, డ్వాక్రా సంఘాలు, యువత, మహిళలు కూటమి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపీడీఓని సన్మానించిన ఎంపీటీసీలు



**ముండ్లమూరు, మే 17, ప్రభాతవార్త**
ముండ్లమూరు మండల అభివృద్ధి అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పి.సునీతని శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని ఎంపీటీసీలు, ఎంపీడీఓ పి.సునీతని ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలువేముల జానకి రామయ్య, చింతలపల్లి వెంకటేశ్వర్లు,నాగమల్లి అంకమ్మరావు,పి.సుబ్బారావు,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ

## - పాల్గొన్న ఎమ్మెల్యేలు బీఎన్, మద్దులూరి, మాజీ ఎమ్మెల్యే బాచిన



**నాగులుప్పలపాడు, మే 17, ప్రభాతవార్త**
నాగులుప్పలపాడు మండలం ఈదుమూడి గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్, చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకులు బాచిన గరటయ్య, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ కామేపల్లి సీతారామయ్యలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ అడక స్వాములు, మండల పార్టీ అధ్యక్షులు తెళ్ళ మనోజ్‌కుమార్, మద్దినేని హరిబాబు, క్లస్టర్ ఇన్‌ఛార్జీలు గుమ్మడి సాయిబాబా, కాకర్ల లక్ష్మి వరప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు కుర్ర వీరాంజనేయులు, సీనియర్ కొండ్రగుంట రంగారావు, లంబు నాగేశ్వరరావు, దివి పున్నారావు, ఝాన్సీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు జాన్సన్, సెల్వం, ఉపాధ్యక్షులు పీకా బైరాగి, బీమినేని వెంకటేశ్వర్లు, బాచిన నాగేశ్వరరావు, మండవ తిరుమల బాబు, బంగారు బాబు, కోటయ్య, శ్యామ్, యాకోబు, ఏలీయా, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి





**మార్కాపురం, మే 17, ప్రభాతవార్త**
ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా మార్కాపురాన్నితీర్చిదిద్దాలని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక గడియారస్తంభం సెంటర్లో శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్లాస్టిక్ వినియోగం ద్వారా అనేక రుగ్మతలు ఎదురవుతాయని విషతుల్యంగా మారే ప్లాస్టిక్ రేపటి తరాలా ఎదుగుదలకు అవరోధం కలిగిస్తుందని ప్లాస్టిక్ పట్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను వేయకుండా సూచించిన ప్రాంతాలలోనే చెత్తను పడవేయాలని మార్కాపురంఅభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ముందుగా గాంధీ పార్కులోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికిఆయన పూలమాలలు వేశారు. అనంతరం పక్షుల కొరకు ఏర్పాటు చేసిన నీటి తొట్లెలో నీరు పోసి ప్రజలకు మజ్జిగ ప్యాకెట్లనుపంపిణీ చేశారు.ఈ సందర్భంగా పట్టణపురవీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నారాయణరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎం.వెంకటరెడ్డి, మయూరి కాశీం, బీజేపీ నాయకులు పీవీ కృష్ణారావు, వక్కలగడ్డ సురేష్, తాళ్లపల్లి సత్యనారాయణ,మున్సిపల్ అధికారులు ఆర్పీలు తెలుగుదేశంపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధిపై కళాజాత బృందం అవగాహన



**మార్కాపురం, మే 17, ప్రభాతవార్త**
హ్యాండ్సప్ కంపోషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిపై కళాజాత బృందం స్థానిక గడియారస్తంభం సెంటర్లో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వీధి నాటకం ద్వారా ఏఎస్ వ్యాధి ఎలా వ్యాప్తి చెందుతుందో రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో,వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష కూడదనే అంశాలతో ఆలోచింప ధోరణిలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాజెక్టు డైరక్టర్ డి.ఆనంద్,బెంజిమెన్, పి.కిరణ్, వెంకట్, విజయకుమారి, ఆలియా భాను, షబాను, రేణుకలు పాల్గొన్నారు.

# అమ్మ వృద్ధాశ్రమంలో వైద్యశిబిరం



**మార్టూరు, మే 17, ప్రభాతవార్త**
మార్టూరు ఆయూష్ శాఖ వారి ఆధ్వర్యంలో స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక అమ్మ ఆశ్రమంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. మార్టూరు వైద్య శాఖ అధికారి అంజమ్మ, అసిస్టెంట్ శేషసాయి, తనూజలు వైద్య పరీక్షలు నిర్వహించారు . వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు తెలియపరిచి వారికి తగు మందులు సరఫరా చేశారు. మార్టూరు వైద్య శాఖ అధికారి అంజమ్మ, అసిస్టెంట్ శేషసాయి తనూజ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 35 మంది వృద్ధులు పాల్గొన్నారు. వృద్ధులను పరీక్షించి వారికి తగిన మందులు సరఫరా చేసిన మార్టూరు ఆయూష్ శాఖ వారికి ఆశ్రమ అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలి

## - ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్





**నాగులుప్పలపాడు, మే 17, ప్రభాతవార్త**
నాగులుప్పలపాడు మండలం ఈదుమూడి గ్రామంలోస్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం బీట్ ద హీట్ కార్యక్రమాన్ని నిర్వహించి సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్, చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, మాజీ ఎమ్మెల్యే బాచిన గరటయ్య పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భ:గా ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రతలు తగ్గించేందుకు ఎండ, వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రతిఒక్కరూ మొక్కలను విరివిగా నాటి సంరక్షించాలన్నారు. కిచెన్ గార్డెన్లను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మహిళ లంతా చిన్నచిన్న మొక్కలతో రూఫ్‌టాప్ గార్డెన్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో ప్రజలందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

# పోతురాజు మృతికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బీఎన్



**నాగులుప్పలపాడు, మే 17, ప్రభాతవార్త**
నాగులుప్పలపాడు మండలం ఒమ్మెవరం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన చాట్ల పోతురాజు భౌతికకాయానికి నియోజకవర్గ ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ శనివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు తెళ్ళ మనోజ్‌కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు సురేష్, సర్పంచ్ బాలకోటయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా భాగస్వామ్యంతోనే స్వచ్ఛ దర్శి సాధ్యం

## - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



**దర్శి, మే17, ప్రభాతవార్త**
దర్శి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. దర్శి పౌరులతో మన ఊరు మనమే బాగు చేసుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు .మన కూటమి ప్రభుత్వంలో దర్శి అభివృద్ధిలో మరో ముందడుగు నగర పంచాయతీగా ఉన్న దర్శి గ్రేడ్-2 మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అవ్వడం ఎంతో గర్వకారణం. ఇక దర్శి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుకున్నామన్నారు. ఇది ప్రజల సమిష్టి కృషితోనే సాధ్యమని డాక్టర్ లక్ష్మీ వివరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఎమ్మార్వో శ్రవణ్ కుమార్, సీఐ రామారావు, ఎస్సై మురళి, మున్సిపల్ కమీషనర్ మహేష్, దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారంనాగవేణి - సుబ్బారావు, మండల టీడీపీ అధ్యక్షులు,బీజేపీ నాయకులు నారాయణరెడ్డి, శ్రీనివాసరావు, జనసేననాయకులు పుప్పాలపాపారావు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

18-5Pg5.qxd:18-5Pg5.qxd 01/01/01 6:44 AM Page 1



# గుజరాత్ ఎంఎన్‌రేగాలో భారీ స్కాం

## రూ.250 కోట్లమేర నిధుల మళ్లింపు

## మంత్రి కుమారుడు సహా నిందితుల అరెస్టు



**అహ్మదాబాద్, మే 17:** రూ.71 కోట్ల ఎంఎన్‌రేగా కుంభకోణం గుజరాత్ గ్రామీణాభివృద్ధి వ్యవస్థను కుదిపేసింది, రాష్ట్ర పంచాయతీ మరియు వ్యవసాయ మంత్రి బచు ఖాబాద్ కుమారుడు బల్వంత్ ఖాబాద్ సహా నిందితులను అరెస్టు చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పథకంలో భారీ అవకతవకలకు సంబంధించిన ఈ కుంభకోణం దాహోద్ జిల్లాలోని ధన్‌పూర్ మరియు దేవ్‌గఢ్ బరియా తాలూకాలలో బయటపడింది. అరెస్టును ధృవీకరిస్తూ, దాహోద్ డిప్యూటీ ఎస్పీ జగదీష్ భండారి వివరాలు తెలిపారు. ధన్‌పూర్ మరియు దేవ్‌గఢ్ బరియాలో ఎంఎన్‌రేగా కుంభకోణానికి సంబంధించి బల్వంత్ ఖాబాద్ మరియు అప్పటి తాలూకా అభివృద్ధి అధికారి (టిడిఒ) దర్శన్ పటేల్‌లను అరెస్టు చేశామన్నారు. ఈకేసులో మంత్రి చిన్న కుమారుడు కిరణ్ ఖాబాద్ పరారీలో ఉన్నాడు. ఈ కుంభకోణం మధ్యలో కేవలం కాగితాలపై ఉన్న కల్పిత మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, రోడ్లు, బండ్లు మరియు ఇతర ప్రజా పనుల యొక్క బాగా వ్యవస్థీకృత నెట్‌వర్క్ ఉంది. ఎంఎన్‌రేగా కింద గిరిజన ఉపాధి కోసం ఉద్దేశించిన నిధులను నకిలీ సర్టిఫికెట్లు మరియు నకిలీ ఇన్‌వాయిస్‌ల ద్వారా మళ్లించారని, ఆ డబ్బును మంత్రి కుమారులతో సంబంధం ఉన్న ఏజెన్సీలకు మళ్లించారని ఆరోపణలు ఉన్నాయి. దేవ్‌గఢ్ బరియా మరియు ధన్‌పూర్ తాలూకాలలో ప్రాజెక్టు అమలులో పెద్ద అవకతవకలను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఎ) డైరెక్టర్ బిఎంపటేల్ గుర్తించిఆడిట్‌కు ఆదేశించడంతో మోసం బయటపడింది, బల్వంత్ మరియు కిరణ్ ఖాబాద్ నడుపుతున్న రాజ్ కన్‌స్ట్రక్షన్ మరియు రాజ్ ట్రేడర్స్ అనే సంస్థలు ఈ మోసాలకు పాల్పడ్డాయి. వీరిద్దరూ ముందస్తు బెయిల్ కోరుతూ ముందస్తు ఆధారాలను పొందారు. 2021 మరియు 2025 మధ్య, కువా, రెధానా మరియు సిమామోయి వంటి గ్రామాలను పూర్తయిన ఎంఎన్‌రేగా ప్రాజెక్టుల లబ్ధిదారులుగా తప్పుగా గుర్తించారు. దేవ్‌గఢ్ బరియా నుండి 28 మంది మరియు ధన్‌పూర్ నుండి ఏడుగురు 35 మంది మెటీరియల్ సరఫరాదారులు స్థానిక అధికారుల సహాయంతో నకిలీబిల్లులు సృష్టించినట్లు అధికారులు కనుగొన్నారు. ఆడిట్‌లలో కనిపించని లాగ్‌లు, ఉనికిలో లేని పని ప్రదేశాలు మరియు విస్తృతమైన డాక్యుమెంట్ ఫోర్జరీ బయటపడింది. సుమారు రూ.160 కోట్ల మోసపూరిత క్లెయిమ్‌లు పరిశీలనలో ఉన్నాయి. మరింత లోతుగా ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ఏర్పాటు చేయబడింది. ఇప్పటివరకు, దేవ్‌గఢ్ బరియాలో రూ.60.90 కోట్ల నకిలీ బిల్లులు మరియు ధన్‌పూర్‌లో రూ.10.10 కోట్ల నకిలీ బిల్లులను ట్రాక్ చేశారు. ప్రతిపక్ష నాయకుడు అమిత్ చావ్డా గతంలో ముఖ్యమంత్రికి రాసిన లేఖలో ఈ కుంభకోణం గురించి హెచ్చరించారు, ఈ మోసం దాదాపు రూ.250 కోట్లుగా అంచనా వేశారు. మంత్రి రాజీనామా చేయాలని మరియు రాష్ట్ర స్థాయిలో క్రిమినల్ దర్యాప్తును డిమాండ్ చేశారు. ఒత్తిడి పెరుగుతున్నప్పటికీ, మంత్రి బచు ఖాబాద్ మౌనంగా ఉన్నారు మరియు అధికార బిజెపి నుంచి ఎటువంటి అధికారిక స్పందన లేదు. ప్రతిపక్షాలు మరియు పౌర సమాజం నుండి తీవ్ర విమర్శలు ఎదుర్కొంది. ఒక సాధారణ ఆడిట్‌గా ప్రారంభమైన ఆడిట్ గుజరాత్‌లో అతి పెద్ద సంక్షేమ కుంభకోణాలలో ఒకటిగా పేలిపోయింది, ఇది పాతుకుపోయిన అవినీతిని బహిరంగతం చేసింది మరియు ప్రభుత్వ జవాబుదారీతనంపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసింది.



# సత్తా చాటిన భారత్ వైమానిక రక్షణ వ్యవస్థలు

## 600లకుపైగా పాకిస్థాన్ డ్రోన్ల కూల్చివేత

**న్యూఢిల్లీ, మే 17:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' సైనిక దాడుల్లో భారత వైమానిక రక్షణ వ్యవస్థలు సత్తా చాటాయి. 600కు పైగా పాకిస్థాన్ డ్రోన్లను ఇవి కూల్చివేశాయి. భారత రక్షణ స్థావరాలకు ఎటువంటి నష్టం జరగకుండా కాపాడాయి. మే 7న పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రవాద శిబిరాలను ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ధ్వంసం చేసింది. దీనికి ప్రతిస్పందనగా భారత్ సరిహద్దులోని నగరాలను పాకిస్థాన్ సైన్యం లక్ష్యంగా చేసుకున్నది. భారత సైనిక స్థావరాలపై దాడుల కోసం వందలాది డ్రోన్లు, క్షిపణులను ప్రయోగించింది. కాగా, భారత వైమానిక రక్షణ వ్యవస్థలు సమర్థవంతంగా వాటిని అడ్డుకున్నాయి. 600కు పైగా పాకిస్థాన్ డ్రోన్లను కూల్చడంతోపాటు ధ్వంసం చేశాయి. పాక్ డ్రోన్లను అడ్డుకునేందుకు విస్తృతమైన వైమానిక రక్షణ గొడుగును భారత సైన్యం అమలు చేసింది. నియంత్రణ రేఖ (ఎల్‌ఒసి) నుంచి అంతర్జాతీయ సరిహద్దు (ఐబి) వరకు పలు కీలక ప్రాంతాల్లో వెయ్యికిపైగా ఎయిర్ డిఫెన్స్ గన్స్‌ను మోహరించింది. ఎల్-70 ఎయిర్ డిఫెన్స్ గన్, జు-23 ఎంఎం గన్, శిల్కా గన్ సిస్టమ్ వంటివి ఇందులో ఉన్నాయి. అలాగే పెద్ద వైమానిక ముప్పును ఎదుర్కొనేందుకు 750కు పైగా స్వల్పశ్రేణి ఉపరితలం నుంచి గాలిలోకి ప్రయోగించే క్షిపణి (ఎస్ఎఎం) వ్యవస్థలను కూడా భారత సైన్యం మోహరించింది. మరోవైపు భారత భూభాగంలోకి ప్రవేశించిన ప్రతి వైమానిక లక్ష్యాన్ని పర్యవేక్షించడం, ట్రాక్ చేయడం, ఎయిర్ డిఫెన్స్‌ను యాక్టివేట్ చేయడం కోసం ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ఆకాశ్ తీర్ వ్యవస్థ ఎంతో కీలకంగా వ్యవహరించింది. ఈ ఇంటిగ్రేటెడ్ ఏరియల్ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్ (ఐఎసిసిఎఫ్) ను కొన్ని నెలల కిందటే ఆకాశ్ తీర్ ప్రాజెక్టు కింద వైమానిక దళంలోకి చేర్చినట్లు రక్షణ వర్గాలు వెల్లడించాయి. నిర్దిష్టమైన పనితీరును ప్రదర్శించినట్లు వివరించారు.

# తుర్కియే యాపిల్స్ బ్యాన్ చేయండి

## వాషింగ్టన్ యాపిల్స్‌పై సుంకం రాయితీ వద్దు

## హిమాచల్ యాపిల్ సాగుదారుల డిమాండ్




**చండీఘర్, మే 17:** హిమాచల్‌ప్రదేశ్‌లోని యాపిల్ సాగుదారులు తుర్కియే యాపిళ్లను బ్యాన్‌చేయాలని డిమాండ్ చేసారు. దేశ ఆర్థిక వ్యవస్థలో యాపిల్ సాగుదారులు కీలకంగా ఉన్నారని, ఒక్క హిమాచల్‌నుంచే యాపిల్ ఆర్థికవ్యవస్థకు ఐదువేల కోట్లవరకూ అందిస్తున్నారని, అందువల్ల దేశీయ ఉత్పత్తులను ఆదరించే వీలుగా తుర్కియే యాపిళ్లను పూర్తిగా నిషేదించాలని వారు డిమాండ్‌చేస్తున్నారు. అలాగే వాషింగ్టన్ యాపిల్స్‌పైనా దిగుమతి సుంకాలను తగ్గించాలని, ఎలాంటి మినహాయింపులు ఇవ్వకూడదని వారు కోరుతున్నారు. ఆపరేషన్ సింధూర్‌లో పాక్ సైనిక మద్దతుతోపాటు డ్రోన్లసాయం అందించడంపై ఇప్పటికే తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ బాయ్‌కాట్ తుర్కియే పిలుపునిచ్చిన వర్తక వాణిజ్యసంఘాలకు తోడు ఇపుడు హిమాచల్ యాపిల్ సాగుదారులు కూడా తోడయ్యారు. సంయుక్త కిసాన్‌మంచ్ కన్వీనర్ హరీష్ చౌహాన్ మాట్లాడుతూ తాము త్వరలోనే హిమాచల్ గవర్నర్ శివప్రతాప్ శుక్లానకలిసి చర్చలు జరపనున్నట్లు తెలిపారు. ఈనెల 20వ తేదీ గవర్నర్‌ను కలుస్తామన్నారు. అలాగే ప్రధాని నరేంద్ర మోడీకి కూడా ఒక వినతిపత్రం అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. కేంద్రం టర్కిష్ యాపిల్స్ దిగుమతులను వెంటనే నిలిపివేయాలని కోరతామన్నారు.

ఇరాన్‌నుంచి కూడా యాపిల్ పండ్లను దిగుమతిచేసుకోవద్దని, వాషింగ్టన్ యాపిల్స్‌పైనా దిగుమతిసుంకాలను తగ్గించవద్దని రైతులు డిమాండ్‌చేసారు. వివిధ దేశాలనుంచి దిగుమతి అవుతున్న యాపిల్స్‌పై కనీస దిగుమతిధరలు కిలోకు 100గా ఉన్నాయి. గత ఏడాది కేంద్ర ప్రభుత్వం కిలోకు రూ.50 చొప్పున సుంకం ఛార్జిచేస్తామని ప్రకటించింది. జులై మధ్యస్తం నుంచి హిమాచల్‌లో యాపిల సీజన్‌ప్రారంభం అవుతుంది. ఈ ఏడాది గత ఏడాదికంటే ఎక్కువ రావచ్చని 2.18 కోట్ల బాక్సులు పైబడి ఉంటుందని హరీష్ చౌహాన్ తెలిపారు. తుర్కియే, ఇరాన్‌లనుంచి దిగుమతి చేసుకుంటున్నందున దేశీయ యాపిల్ సాగు దార్లకు విపరీత నష్టం వాటిల్లుతోందని, తుర్కియే యాపిల్ కిలో 60 నుంచి 65కు అమ్ముతుంటే ఇరాన్ యాపిల్స్ కిలో 38 నుంచి 40 కే లభిస్తున్నాయని గుర్తుచేసారు. అదే హిమాచల్ యాపిల్ ఉత్పత్తి వ్యయం కిలోకు 40గా ఉందని, బెస్ట్‌క్వాలిటీ యాపిల్‌ను మార్కెట్‌లో రూ.50 నుంచి 60కి మించకుండా విక్రయిస్తున్నట్లు తెలిపారు.

1.29 మెట్రిక్ టన్నులు తుర్కియేనుంచి దిగుమతి అయ్యాయని గత ఏడాది మాత్రం 1.11 లక్షల మెట్రిక్ టన్నులకు తగ్గినట్లు చౌహాన్ వివరించారు. ఇరాన్‌నుంచి 1.07 లక్షల టన్నులు దిగుమతి అవుతున్నాయన్నారు. ఇప్పటికే తాము కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయల్‌ను కలిసి సమస్యలు వివరించినట్లు హరీష్ చౌహాన్ వెల్లడించారు.

# ముంబయి ఎయిర్‌పోర్టులో ఇద్దరు ఐసిస్ ఉగ్రవాదుల అరెస్టు!



**ముంబయి, మే 17:** ముంబయి విమానాశ్రయంలో ఐసిస్ స్లీపర్ సెల్ మెంబర్స్ అని భావిస్తున్న ఇద్దరిని ఎన్‌ఐఎ అరెస్టు చేసింది. ఇండోనేసియా జకార్తా నుంచి మళ్లీ భారత్‌లోకి ప్రవేశిస్తున్న అబ్దుల్లా ఫయాజ్ షేక్ అలియాస్ డైపర్ వాలా, తల్హాఖాన్‌లను రెండో నంబరు టెర్మినల్ వద్ద ఇమ్మిగ్రేషన్ అధికారులు అడ్డుకున్నారు. అనంతరం ఎన్‌ఐఎ వారిని అరెస్ట్ చేసింది. ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్, సిరియా ఐసిస్ స్లీపర్ సెల్ విభాగంతో వీరికి సంబంధాలు ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. తదుపరి చట్టపరమైన చర్యల కోసం ఇద్దరు నిందితులను ఎన్‌ఐఎ ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరచనున్నారు. ఐసిస్ సానుభూతి పరులైన వీరు 2023లో ఉగ్రవాదుల కోసం పుణేలో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైసెస్ ఐఇడి, ఇతర పేలుడు పదార్థాలు తయారు చేసినట్లు గుర్తించారు. అదే కేసులో 8 మంది ఐసిస్ సానుభూతిపరులను అరెస్టు చేయగా వీరిద్దరు మాత్రం ఎన్‌ఐఎ కళ్లుగప్పి ఇండోనేషియా పారిపోయారు. వీరి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఐఈడీలు తయారుచేసిన ప్రదేశంలోనే బాంబు తయారీ వర్క్‌షాపులు కూడా నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. వారిపై ఎన్‌ఐఎ ప్రత్యేక కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేసింది. వారి సమాచారం ఇస్తే ఒక్కొక్కరికి మూడు లక్షలు ఇస్తామని ఎన్‌ఐఎప్రకటించింది. భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా యుద్ధం చేయడం, హింస, ఉగ్రవాదం ద్వారా దేశంలో ఇస్లామిక్ పాలనను స్థాపించాలన్న ఐసిస్ ఎజెండా కోసం వీరు పనిచేసినట్లు అధికారులు తెలిపారు. భారత్‌లో శాంతి, మత సామరస్యాన్ని దెబ్బతీయాలని కుట్ర పన్నారని వివరించారు అరెస్ట్ చేసిన అనుమానిత ఐసిస్ స్లీపర్ సెల్ సమయంలోనే మరోవైపు, దాదాపు రెండేళ్లుగా పరారీలో ఉన్న వీరు భారత్‌పాకిస్థాన్ మధ్య ఉత్రిక్తల సమయంలోనే ఎందుకు ముంబయి వచ్చారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్‌ఐఎ అధికారులు పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో నిర్మూలించాలనే కేంద్ర ప్రభుత్వం లక్ష్య సాధన కోసం ఎన్‌ఐఎ తీవ్రంగా ప్రయత్నిస్తోందని వెల్లడించారు. కాగా, భారత్ ఐసిస్ కార్యకలాపాలను నిర్వీర్యం చేయడంలో ఈ అరెస్టులు కీలక ముందడుగు అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, పహల్గాం పాశవిక దాడి చేసిన ఉగ్రవాదుల కోసం ఎన్‌ఐఎ బృందాలు జమ్ముకశ్మీర్ అంతటా జల్లెడ పడుతున్నాయి. స్థానిక అధికారులతో కలిసి ఉత్తరకశ్మీర్‌లోని కుప్వారా, శ్రీనగర్, గందేర్‌బాల్, బారాముల్లా వంటి 10 ప్రదేశాల్లో సోదాలు చేపట్టారు.

# న్యాయమూర్తులు సామాజిక వాస్తవాలు విస్మరించకూడదు

## చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్



**న్యూఢిల్లీ, మే 17:** న్యాయమూర్తులు సామాజిక వాస్తవాలను ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించకూడదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) సత్కార కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, సామాజిక వాస్తవాలను అర్థం చేసుకోవడంలో, వాటికి ప్రతిస్పందించడంలో న్యాయమూర్తుల పాత్రను నొక్కి చెప్పారు. ఇటీవలే 52వ చీఫ్‌జస్టిస్‌గా బాధ్యతలు చేపట్టిన బీఆర్ గవాయ్‌ను బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) సత్కరించింది. ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ మానవ అనుభవాల సంక్లిష్టతను విస్మరిస్తూ, నేటి న్యాయవ్యవస్థ చట్టపరమైన విషయాలను కఠినమైన నలుపుతెలుపు పదాలతో చూడకూడదని చెప్పారు. న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టడానికి మొదట్లో నేను చాలా సంకోచించాను. కానీ మా నాన్న ఓ విషయం చెప్పారు. న్యాయవాదిగా ఉండడం వల్ల బాగా డబ్బులు వస్తాయి. కానీ న్యాయమూర్తిగా పనిచేయడం వల్ల సామాజిక, ఆర్థిక న్యాయం పట్ల డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కున్న దార్శనికతను ముందుకు తీసుకెళ్లడానికి వీలు కలుగుతుందని మా తండ్రి నొక్కి చెప్పారు. అందుకే మా నాన్న సలహాకు కట్టుబడి ఉండాలని నిర్ణయించుకున్నానని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. జస్టిస్ బీఆర్ గవాయ్ హైకోర్టు న్యాయమూర్తిగా 22 సంవత్సరాలు, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా 6 సంవత్సరాలు పనిచేశారు. న్యాయవ్యవస్థలో ఉన్నవారు ఒంటరిగా ఉండాలని, ప్రజలతో సంబంధాలు పెట్టుకో కూడదు అనే భావాలను చీఫ్ జస్టిస్ గవాయ్ తోసిపుచ్చారు. న్యాయమూర్తులు అందరితో కలిసి ఉండాలని చెప్పారు. న్యాయ నియామకాల్లో మహిళలకు, అణగారిన వర్గాలకు ప్రాతినిధ్యం పెరగాలని జస్టిస్ గవాయ్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్, వివిధ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు హాజరైన ఓ ముఖ్యమైన సమావేశాన్ని జస్టిస్ గవాయ్ గుర్తు చేసుకున్నారు. ఆ సమావేశంలో ఇప్పటి వరకు న్యాయవ్యవస్థలో ప్రాతినిధ్యం లేని, తక్కువ ప్రాతినిధ్యం ఉన్న వర్గాలకు చెందిన అభ్యర్థులకు సరైన అవకాశం కల్పించాలని జస్టిస్ చంద్రచూడ్ కోరారు. అత్యంత నైపుణ్యం ఉన్న మహిళా న్యాయవాదులను కచ్చితంగా గుర్తించి, ప్రోత్సహించాలని చీఫ్ జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఈ ప్రయత్నం కచ్చితంగా విజయవంతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థలోని ఖాళీల భర్తీ సమస్యను కూడా జస్టిస్ గవాయ్ ప్రస్తావించారు. సరిపడ న్యాయమూర్తులు లేకపోవడం వల్ల పెండింగ్ కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. నియామకాలను వేగం వంతం చేయడంలో సహకార విధానాన్ని అవలంభించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# భారత్ సమాచారాన్ని పాక్‌కు అందించిన విద్యార్థి అరెస్టు!

**న్యూఢిల్లీ, మే 17:** పాకిస్థాన్‌కు గూఢచర్యం చేస్తూ భారత్‌కు చెందిన సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నాడన్న ఆరోపణలపై హర్యానాలో ఓ విద్యార్థిని పోలీసులు అరెస్టు చేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం పటియాలలోని ఖల్సా కళాశాలలో దేవేంద్రసింగ్ ధిల్లాన్ పొలిటికల్ సైన్స్ చదువుతున్నాడు. మే 12న తన ఫేస్‌బుక్ ఖాతాలో గన్, పిస్టోల్ చిత్రాలను పోస్టు చేశాడు. దీంతో పోలీసులు అతడిని అరెస్టు చేశారు. అతడిని విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. గతేడాది నవంబరులో కర్తార్‌పూర్ కారిడార్ ద్వారా పాక్‌కు వెళ్లి అక్కడి ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ అధికారులతో భారత్‌కు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నట్లు అంగీకరించాడు. అందుకు పాక్ అధికారులు పెద్ద మొత్తంలో డబ్బు ముట్టచెప్పినట్లు తెలిపాడు. పటియాలా మిలిటరీ కంటోన్మెంట్‌కు సంబంధించిన చిత్రాలను సైతం అతడు పాక్ అధికారులకు అందించాడు. దేవేంద్రసింగ్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని ఫోరెన్సిక్ దర్యాప్తుకు పంపించాం. డబ్బు లావాదేవీలకు సంబంధించిన సమాచారం సేకరిస్తున్నాం. దీనిపై పూర్తి దర్యాప్తు కొనసాగుతోంది. ఇక ఇటీవల పాకిస్తాన్ ఐఎస్ఐకు గూఢచర్యం చేస్తున్న ఒక వ్యక్తిని సైతం పోలీసులు అరెస్టు చేశారు. ఉత్తరప్రదేశ్‌లో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో మెకానిక్‌గా పని చేస్తున్న రవీంద్రకుమార్ ఓ అమ్మాయి వలపు వలలో చిక్కి భారత సైన్యం ఆయుధాలకు సంబంధించి సున్నితమైన సమాచారాన్ని పాక్ అధికారులకు చేరవేశాడు. దీంతో పాటు గగన్‌యాన్ ప్రాజెక్టు వివరాలను అందించినట్లు విచారణలో తేలింది. పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న ఐఎస్ఐ సభ్యులతోనూ అతడు నేరుగా టచ్‌లో ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడయింది.

# ఇటలీ పిఎం మెలోనికి మోకాలిపై కూర్చొని అల్బేనియా ప్రధాని స్వాగతం



**టిరానా, మే 17:** అల్బేనియా రాజధాని టిరానాలో ఐరోపా రాజకీయ కమ్యూనిటీ సదస్సు జరిగింది. ఈ సమావేశానికి యూరోపియన్ యూనియన్ దేశాల నేతలు హాజరయ్యారు. అయితే, ఈ సదస్సుకు విచ్చేసిన ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీకి అల్బేనియా దేశ ప్రధాని ఎడి రమా స్వాగతం పలికిన తీరు ఆసక్తికరంగా మారింది. మోకాలిపై కూర్చొని ఎడి.. ఆమెను ఆహ్వానించారు. మెలోనీ కారు దిగి వేదిక వద్దకు వస్తుండగా అల్బేనియా ప్రధాన మంత్రి ఎడి మోకాలిపై కూర్చొని చేతులు జోడించి నమస్కారం చెబుతూ స్వాగతం పలికారు. వర్షంలోనూ ఆయన పలికిన ఈ ఆత్మీయ ఆహ్వానానికి మెలోనీ ఫిదా అయ్యారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. కాగా మెలోనీ తన 'ఇటాలియన్ సిస్టర్' అని చెప్పే ఎడి రమా ఆమె ఎప్పుడు కనిపించినా సరే ఇలాగే పలకరిస్తారు. ఈ యేడాది జనవరిలో మెలోనీ పుట్టినరోజు నాడు ఓ సదస్సులో కలిసిన ఎడి.. ఆమెకు మోకాలిపై కూర్చొని స్కార్ఫ్‌ను కానుకగా ఇచ్చారు. ఇటాలిన్ భాషలో ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అప్పుడు కూడా వీరి విడియో నెట్టింట తెగ చక్కర్లు కొట్టింది.


# గడువు దాటితే అమెరికా నుంచి బహిష్కరణ

## కీలక అడ్వైజరీ జారీ చేసిన భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం

**న్యూఢిల్లీ, మే 17:** నిర్దేశిత గడువు దాటి అమెరికాలో ఉంటున్నవారిని ఉద్దేశించి భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం కీలక అడ్వైజరీ జారీ చేసింది. ఈ అంశంలో ఉల్లంఘనకు పాల్పడితే కలిగే తీవ్ర పరిణామాలను స్పష్టంగా వెల్లడించింది. బహిష్కరణ ముప్పు తప్పదని, అదేవిధంగా భవిష్యత్తులో అమెరికాకు ప్రయాణంపై శాశ్వత నిషేధం ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొంది. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఎంబసీ పోస్టు పెట్టింది. పర్యాటక, విద్యార్థి, వర్క్ పర్మిట్స్ సహా వివిధ వీసాలపై అమెరికాలో నివసిస్తోన్న భారతీయులను ఉద్దేశించి ఈ హెచ్చరిక చేసింది. అమెరికా ప్రయాణంపై నిషేధం పడితే భవిష్యత్తులో అక్కడ చదువు, వృత్తి వ్యక్తిగత అవకాశాలపై గణనీయమైన ప్రభావం చూపనుంది. నిర్దేశిత గడువు ముగిసిన తర్వాత ఏవైనా అనుకోని పరిస్థితుల కారణంగా దేశాన్ని వీడటంలో ఇబ్బందులు ఏర్పడితే చట్టపరమైన పరిణామాలు ఎదుర్కోకుండా ఉండేందుకోసం యునైటెడ్ స్టేట్స్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు. కాగా అమెరికాలో గడువుకు మించి ఉంటున్నవారు తక్షణమే దేశాన్ని విడిచి వెళ్లిపోవాలని అక్కడి హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం గతంలో హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. అమెరికాలో 30 రోజులకు నిబంధనలకు మించి నివసిస్తున్న వారు ఖచ్చితంగా ఫెడరల్ గవర్నమెంట్ వద్ద రిజిస్టర్ చేయించుకోవాలి. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే నేరం కింద పరిగణించి అపరాధ రుసుం, జైలు శిక్షలు విధిస్తారు. అందుకే ఇప్పుడే సొంతంగా వెళ్లిపోండి అని గతంలో వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ నిబంధనలు పాటించకపోతే తక్షణమే దేశం నుంచి పంపిచేస్తామని పేర్కొంది. అంతే కాదు ఫైనల్ ఆర్డర్ అందుకొన్న వారు ఒక్కరోజు అధికంగా ఉంటే రోజుకు 998 డాలర్లు ఫైన్, సొంతంగా వెళ్లిపోకపోతే 1,000 నుంచి 5000 డాలర్ల ఫైన్ విధించనున్నారు. జైలు శిక్షను కూడా విధించే అవకాశం ఉందని, వారికి భవిష్యత్తులో చట్టపరమైన మార్గంలో కూడా అమెరికాలోకి ప్రవేశం లభించదని చెప్పింది.

# భారత్ క్షిపణుల దెబ్బ తగిలింది

## పాకిస్థాన్ ప్రధాని షరీఫ్ అంగీకారం



**ఇస్లామాబాద్, మే 17:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'తో దాయాది పాకిస్థాన్ వణికిపోయింది. మన మిలిటరీ దాడులు ఆ దేశ వైమానిక దళాన్ని చావుదెబ్బ కొట్టాయి. శత్రువుల కీలక వైమానిక స్థావరాలను మన క్షిపణులు ధ్వంసం చేశాయి. అయితే, ఈ నష్టంపై ఇన్నాళ్లూ బుకాయిస్తూ వస్తోన్న పాక్ తాజాగా దాన్ని అంగీకరించింది. భారత క్షిపణుల దెబ్బ తమకు తగిలిందని స్వయంగా ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ధ్రువీకరించారు. శుక్రవారం రాత్రి ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ షెహబాజ్ ఈ విషయాన్ని వెల్లడించారు. మే 9-10 మధ్య రాత్రి సమయంలో రావల్పిండిలోని నూర్‌ఖాన్‌సహా ఇతర వైమానిక స్థావరాలపై భారత్ దాడి చేసినట్లు పాక్ ప్రధాని అంగీకరించారు. ఇందుకు సంబంధించిన విడియో ఒకటి ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

**ఆ సమయంలో ఈత కొడుతున్నా: షెహబాజ్**

'ఆ రోజు తెల్లవారుజామున ప్రార్థనలు ముగించుకుని ఈత కొట్టేందుకు వెళ్లా. నా సెక్యూర్డ్ ఫోన్ మాత్రమే తీసుకెళ్లా. రెండుసార్లు మోగింది. ఆర్మీ ఛీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్ లైన్‌లో ఉన్నారు. ఫోన్ ఎత్తగానే భారత్ దాడులు చేస్తున్న విషయాన్ని చెప్పారు. వాటిని ఎదుర్కొనేందుకు వైమానిక దళం స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతోపాటు చైనా యుద్ధ విమానాలను కూడా వినియోగిస్తోందని మునీర్ తెలిపారు' అంటూ షెహబాద్ వివరించారు. అయితే, భారత్‌పై పాక్ ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్లు కూలిపోయిన విషయాన్ని మాత్రం ఆయన చెప్పకపోవడం గమనార్హం. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత సైనిక స్థావరాలు, పౌర నివాసాలను లక్ష్యంగా చేసుకుని పాక్ దాడి చేసింది. దీంతో న్యూఢిల్లీ ప్రతిదాడికి దిగింది. అత్యంత కచ్చితత్వంతో పాక్‌లోని దాదాపు డజను సైనిక స్థావరాలను భారత్ ధ్వంసం చేసింది. ఇందులో ఆ దేశానికి అత్యంత కీలకమైన పాక్ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ ఉన్న చక్లాలలోని నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌తో పాటు సర్గోదా, భోలారీ వైమానిక స్థావరాలున్నాయి. దాడుల్లో ఇవి ధ్వంసమైన తీరు ఉపగ్రహ చిత్రాల్లో బయటికొచ్చింది. పాక్ వాయుసేనకు చెందిన దాదాపు ఐదోవంతు మౌలిక వసతులు, ఫైటర్‌జట్లు భారత్ దాడిలో ధ్వంసమైనట్లు సమాచారం.

# పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచదేశాలకు వివరించేందుకు ఎంపిల బృందం



**న్యూఢిల్లీ, మే 17:** ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నందుకు పాక్‌పై తీసుకుంటున్న దౌత్య చర్యల్లో భాగంగా విదేశాలకు భారత ప్రతినిధి బృందాలను పంపేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచదేశాలకు వివరించడం కోసం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఆ ప్రతినిధుల బృందాలకు నాయకత్వం వహించే ఏడుగురు ఎంపిల పేర్లను శనివారం ప్రకటించింది. వీరిలో కాంగ్రెస్ నుంచి సీనియర్ నాయకుడు శశిథరూర్ ఉన్నారు. ఎంపిలు శశిథరూర్(కాంగ్రెస్), రవిశంకర్ ప్రసాద్ (బిజెపి), బైజయంత్ పాండా (బిజెపి) సంజయ్ కుమార్ ఝా (జెడియు), కనిమొళి (డిఎంకె), సుప్రియా సూలే (ఎన్సీపి, ఎస్పీ), శ్రీకాంత్ శిండే (శివసేన) విదేశాల్లో భారత బృందాలకు నాయకత్వం వహించనున్నట్లు కేంద్రం వెల్లడించింది. వీరి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన మొత్తం ఏడు గ్రూపులు 10 రోజుల వ్యవధిలో అయిదు దేశాలకు వెళతాయి. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం విపక్షాలతో చర్చలు జరిపి బృంద సభ్యులను ఎంపిక చేసింది. వీరు మే 22న విదేశాలకు బయలుదేరి జూన్ మొదటివారంలో తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ ఏ విధంగా మద్దతు పలుకుతోందనే విషయాన్ని ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై భారత్ జరిపిన పోరాటాన్ని పలు ఆధారాల ద్వారా విదేశాలకు వివరించనున్నట్లు సమాచారం. వీరు ముఖ్యంగా అయిదు అంశాలను ప్రపంచ దేశాలకు వివరించనున్నారు. ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి కారణమైన పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలు. పాక్ బెదిరింపులకు దీటుగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ఎలా చేపట్టిందో వివరణ. భవిష్యత్తులో భారత్‌పై ఉగ్రదాడులు జరిగితే ప్రభుత్వం తీసుకునే చర్యలపై స్పష్టత. ఆపరేషన్ సమయంలో ఉగ్రవాద స్థావరాలను మాత్రమే ఖచ్చితంగా లక్ష్యంగా చేసుకుని దాడులు చేశామని, పౌరులకు ఎలాంటి హానీ చేయలేదని స్పష్టతనివ్వడం. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ, ఉగ్రవాదులకు సహకరించడంలో ఎన్నో ఏళ్లుగా పాకిస్తాన్ అనుసరిస్తున్న పాత్రను దానివల్ల ప్రపంచదేశాలకు పొంచిఉన్న ముప్పును వివరించడం. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్, పాక్‌పై అనేక దౌత్య చర్యలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం రద్దు, పాక్ పౌరులను తిరిగి స్వదేశానికి పంపడం, వాణిజ్య సంబంధాలు రద్దు చేసుకోవడం వంటి చర్యలు చేపట్టింది. అనంతరం 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడులు చేసి, ధ్వంసం చేసింది. ఈ క్రమంలోనే ఆపరేషన్ సిందూర్‌పై కేంద్రం విదేశాల రాయబారులు, మంత్రులకు ప్రత్యేక బ్రీఫింగ్ ఇచ్చింది.

# బిన్‌లాడెన్ ఆపరేషన్ తరహాలోనే 'సిందూర్': ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్



**లక్నో, మే 17:** ఆపరేషన్ సిందూర్‌పై భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో ఉగ్రవాది బిన్ లాడెన్‌ను అమెరికా వేటాడి అంతమొందించిన ఘటనతో ఆపరేషన్ సిందూర్‌ను పోల్చారు. భారత్ మునుపెన్నడూ లేని విధంగా పాకిస్థాన్‌లోకి చొచ్చుకొని వెళ్లి మరీ ఉగ్రమూకలను ఏరిపారేసిందని చెప్పారు. 2 మే 2011న అమెరికా దళాలు ఇదే విధంగా వ్యవహరించాయని లాడెన్ పేరు ప్రస్తావించకుండా ధన్‌ఖడ్ మాట్లాడారు. ప్రపంచానికి తెలిసేలా భారత్ చేసి చూపించింది. శాంతియుత వాతావరణానికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ఉగ్రవాదుల్ని తుదముట్టించడం ద్వారా ఒక గ్లోబల్ బెంచ్ మార్క్‌ను సెట్ చేసిందని ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ధన్‌ఖడ్ అన్నారు.

భారత్ ఎంతో కచ్చితత్వంతో దాడులు చేసిందని, ఉగ్ర శిబిరాలకు మాత్రమే నష్టం వాటిల్లిందని చెప్పారు. అమెరికా చరిత్రలో అత్యంత విషాద ఘటనగా మిగిలిన ఘటన వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై 11 సెప్టెంబర్ 2001లో (9/11) అల్‌ఖైదా జరిపిన ఉగ్రదాడి. ఈ దాడిలో దాదాపు మూడువేల మంది ప్రాణాలు కోల్పోయారు.

18-5Pg6exHMNWJQE.qxd:18-5Pg6exHMNWJQE.qxd 01/01/01 7:26 AM Page 1



# వైభవంగా లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం

## - పట్టువస్త్రాలు సమర్పించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



**ఉరవకొండ, మే 17 ప్రభాతవార్త** అనంతపురం జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన ఉరవకొండ మండల పరిధిలోని పెన్నహోబిళ క్షేత్రంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామివార్ల బ్రహ్మ రథోత్సవం స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం వైశాఖ శుద్ధ బహుళ పంచమి శనివారం సాయంత్రం అత్యంత వైభవంగా, నేత్రపర్వంగా జరిగింది. ఈనెల 9వ తేది శుద్ధ ద్వాదశి శుక్రవారం నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం సుప్రభాతం, మహాభిషేకం, అలంకరణ, బలిహరణ, మంగళహారతి కార్యక్రమాల కొనసాగాయి. ఉదయం రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మేళతాళలు మంగళవాయిద్యాల నడుమ రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవారి పట్టువస్త్రాలు సమర్పించారు. ప్రధానాలయంలో లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న మంత్రి పయ్యావుల కేశవ్‌కు ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు పట్టువస్త్రాలతో ఘనంగా సత్కరించి శ్రీవారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేతుడైన నృసింహస్వామివారి ఉత్సవమూర్తులను మంత్రి పయ్యావుల కేశవ్ మోస్తూ మేళతాళాల నడుమ ప్రత్యేకంగా ముస్తాబుచేసిన రథంవద్దకు తీసుకురాగా రథంలో ప్రతిష్టించి బ్రాహ్మణులు మడుగుతేరు కార్యక్రమాన్ని శాస్త్రోత్తంగా నిర్వహించగా మంత్రి పయ్యావుల కేశవ్ రథాన్ని లాగారు. సాయంత్రం రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేలాదిగా తరలివచ్చిన భక్తులు నమో నారసింహ అంటూ బ్రహ్మరథాన్ని (ధూళోత్సవం) నిర్వహించారు. ఉద్భవలక్ష్మి ఆలయంవద్ద నుండి ప్రధాన ఆలయమున్న కొండచుట్టూ రథాన్ని లాగి తిరిగి యథాస్థానానికి చేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమం అరగంటపాటు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు, సీఎఫ్‌వో డి.పాండురంగారెడ్డి, తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, అర్చకులు ద్వారకనాథాచార్యులు, బాలాజీచార్, గుండురావుస్వామి, వాసుస్వామి, వివిధ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ జిల్లా జైలు సూపరింటెండెంట్ హంసా పాల్ బదిలీ

**విజయవాడ,మే17,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలోని జిల్లా జైలు సూపరింటెండెంట్ హంసా పాల్ బదిలీ అయ్యారు. ఆయన్ని రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి బదిలీ చేసారు. దాంతో పాటు నెల్లూరులోని శిక్షణ కేంద్రానికి అటాచ్ చేశారు. జైళ్లశాఖలో డిప్యూటీ సూపరింటెండెంట్లుగా ఉన్న మహ్మద్ ఇర్ఫాన్, కాంతారాజ్, వెంకటరెడ్డిలను అదనపు సూపరింటెండెంట్లుగా పదోన్నతి కల్పించారు. మహ్మద్ ఇర్ఫాన్‌ను విజయవాడ కారాగారానికి, కాంతారాజ్‌ను గుంటూరు, వెంకటరెడ్డిని చిత్తూరు జైలుకు బదిలీ చేస్తూ హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులిచ్చారు. ప్రస్తుతం విజయవాడ జైలు సూపరింటెండెంట్‌గా ఉన్న హంసా పాల్ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి విధేయుడిగా ముద్రపడ్డారు. గతంలో అక్రమాస్తుల కేసులో జగన్ బృందం చంచల్‌గూడ జైలులో శిక్ష అనుభవిస్తున్నప్పుడు పాల్ అక్కడ జైలర్‌గా ఉన్నారు. జగన్ పాలనలో జరిగిన అక్రమాలకు సంబంధించిన కేసుల్లో నిందితులు విజయవాడ జైలులోనే రిమాండ్‌లో ఉన్నారు. దీంతో ఇక్కడి పర్యవేక్షకుడిని బదిలీ చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# పచ్చని చెట్లను పెంచుదాం, ఎండ వేడిమిని అధిగమిద్దాం..

## ఎన్టీఆర్‌జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి

**విజయవాడ,మే17,ప్రభాతవార్త ప్రతినిధి:** స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర విజయవంతంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, పచ్చదనానికి ప్రాధాన్యతానిచ్చి చెట్లను పెంచడం ద్వారా ఎండ వేడిమిని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని భూ పరిపాలన చీఫ్ కమిషనర్ (సీసీఎల్‌ఏ) ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో "బీట్ ద హీట్" నినాదంతో సత్యనారాయణపూరం సర్కిల్ 2 కార్యాలయం వద్ద నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమానికి భూ పరిపాలన చీఫ్ కమిషనర్ (సీసీఎల్‌ఏ) ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి ముఖ్య అతిధిగా హాజరై స్వచ్ఛత కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛత కార్యక్రమాల విజయవంతంలో ప్రజల భాగస్వామ్యం కీలకమన్నారు. ప్రభుత్వ పరంగా చేపట్టిన కార్యక్రమాలపై ప్రజలను చైతన్యవంతులను చేసి వాటిని విజయవంతం చేయడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోగలమన్నారు. ఎండ వేడిని అధికమించేందుకు చెట్లను నాటి సంరక్షించడమే ఏకైక మార్గం అన్నారు. సాధారణంగా పట్టణాలలో ఎక్కువ శాతం భూమి కాంక్రీట్ తో కప్పబడి ఉంటున్న కారణంగా మొక్కలు పెరిగే అవకాశం చాలా తక్కువగా ఉంటుందన్నారు. అందువల్ల పట్టణ ప్రాంతంలోని ప్రజలు అధిక వేడిమి బారిన పడతారన్నారు. దీనిని అధికమించేందుకు ప్రభుత్వ స్థలాలతో పాటు ప్రైవేట్ స్థలాలో కూడా మొక్కలను నాటి సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు.





బీట్ ద హీట్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎన్టీఆర్‌జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి

# సేంద్రియ ఎరువుల గుంతలపై అవగాహన కల్పించండి : కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** పారిశుద్ధం సమస్యకు చెక్ పెట్టేందుకు సేంద్రియ ఎరువుల గుంతల(కంపోస్ట్ పిట్)పై పెద్దఎత్తున ప్రజలకు అవగాహన కల్పించాలని ఎన్టీఆర్ జిల్లాకలెక్టర్ లక్ష్మీశ అన్నారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు దోహదం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో తొలివిడత లక్ష్యమైన 17 వేల గుంతలకు అంచనాలు రూపొందించాలన్నారు. వారం రోజుల్లో పనులు ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. శనివారం జిల్లాలోని జి.కొండూరులో సేంద్రియ ఎరువుల గుంతల తవ్వకం కార్యక్రమాన్ని కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అనుసంధానంతో సేంద్రియ ఎరువుల గుంతలను ప్రజలు ఎలాంటి ఖర్చు లేకుండా ఏర్పాటు చేసుకోవచ్చన్నారుఏ. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెండు రకాల గుంతలు అందుబాటులో ఉన్నాయన్నారు.. టైప్2లో మీటరు వ్యాసంతో 3 అడుగుల లోతుగల గుంతలను రెండింటిని వాటికి తవ్వినమట్టిని ఒక అడుగు వదిలి చుట్టూ గుట్టగా వేయాలన్నారు,. దీనికి రెండు పనిదినాలు కల్పిస్తారు. ఇంటివద్ద వంట గది వ్యర్థాలతో ఇతర ఇంటి వ్యర్థాలతో వీటిని నింపి ఒక గుంత నిండిన తరువాత రెండో గుంత ఉపయోగించడం జరుగుతుంది. టైప్ 1 కంపోస్టు పిట్ పశువులు కలిగిన ఇళ్ల లేదా పశువుల షెడ్ల వద్ద ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. 1.5 మీ. పొడవు, 1.5 మీటర్ల వెడల్పు, 3 అడుగుల ఒకటి లేదా రెండు గుంతలను పశువులు కలిగిన ఇళ్ల వద్ద/పశువుల షెడ్ల వద్ద ఏర్పాటు చేసుకుంటారు వ్యర్థాలను సేంద్రియ ఎరువుగా మార్చేందుకు నిర్మాణం చేయడం జరుగుతుందని, ఒక గుంత నిర్మాణానికి మూడు పనిదినాలు చొప్పున రెండింటికీ ఆరు పనిదినాలు కల్పిస్తారు. ఈ గుంతల ద్వారా పశు వ్యర్థాలను, పశువుల పేడ వంటివాటిని ఇందులో వేసి కంపోస్టుగా మార్చవచ్చు. దీనివల్ల పారిశుద్ధం మెరుగుపడటంతో పాటు దోమలు వ్యాప్తి చెందకుండా ఉంటుందన్నారు. కంపోస్టు పిట్‌లతో సరైన విధానంలో వివిధ వ్యర్థాలు పూర్తిస్థాయి సేంద్రియ ఎరువుగా మారుతుందని, వీటిని మనం రసాయన ఎరువుల జోలికి పోకుండా ఆరోగ్యకరంగా ఎరువును పొలాలకు ఉపయోగించుకోవచ్చని కలెక్టర్ లక్ష్మీశవివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. మిగిలిన వారికీ అవగాహన కల్పించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డీపీవో పి.లావణ్యకుమారి తదితరులు పాల్గొన్నారు. ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన రక్తపోటు శిభిరాన్ని కలెక్టర్ లక్ష్మీశపారంభించి రక్తపోటు పరీక్షలను చేయించుకున్నారు.

# లిక్కర్ స్కామ్ పూర్తిగా రాజకీయ ప్రేరేపితం

## జగన్ అరెస్టే లక్ష్యంగా దీన్ని సృష్టించారు : మాజీ మంత్రి పేర్ని నాని



**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కర్ స్కామ్ పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, జగన్ అరెస్టే లక్ష్యంగా దీన్ని సృష్టించారని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) తెలిపారు. వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పేర్ని మీడియాతో మాట్లాడారు. ఒక్క ఆధారం కూడా లేకుండా సాక్షుల స్టేట్‌మెంట్లతో కేసు నడిపిస్తున్నారని, స్కిల్ స్కామ్ కేసులో జైలుకు పంపారన్న కక్షతోనే చంద్రబాబు కుట్రను నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఎపి లిక్కర్ స్కామ్ రాజకీయ ప్రేరేపితమని అత్యున్నత న్యాయస్థానం బెయిల్ రిజక్టు ఆర్డర్‌లోనే స్పష్టంగా పేర్కొనడం కూటమి కక్షసాధింపులకు నిదర్శనమని తెలిపారు. కృష్ణమోహన్‌రెడ్డి, ధనంజయరెడ్డి బెయిల్ పిటిషన్లను తిరస్కరించిన ఆర్డర్‌లో ప్రస్తావించిన అంశాలను చూస్తే ఈ విషయం తేటతెల్లమవుతోందన్నారు. ఇది పూర్తిగా తప్పుడు కేసని అన్నారు. ధనంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి ఇద్దరూ ఎవరికీ లబ్ధి కలిగించాలని సిఫార్సు చేయలేదని అన్నారు. ఈ కేసులో ఆధారాలు లేవని విచారణ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ తప్పుకున్నారని, ఆనంతరం అనుకూల అధికారిని తీసుకొచ్చారని పేర్కొన్నారు. భారతీ సిమెంట్స్‌ను అమ్మేశారని, అయినా దానితో సంబంధం ఉందని జగన్‌పై ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. తాడేపల్లి వైయస్‌ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రిటైర్డ్ ప్రభుత్వాధికారులు కృష్ణమోహన్‌రెడ్డి, ధనుంజయరెడ్డిల బెయిల్ పిటీషన్లను తిరస్కరిస్తూ సుప్రీంకోర్ట్ ఇచ్చిన ఆర్డర్‌లో ప్రస్తావించిన అంశాలను చూస్తే ఈ విషయం తెట్టతెల్లమవుతోందని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో అడ్డంగా దొరికిపోయి జైలుకు వెళ్ళిన చంద్రబాబు దానికి ప్రతిగా కక్షతోనే ఈ తప్పుడు కేసును సృష్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి తప్పుడు కేసులతో వైయస్ జగన్‌ను భయపెట్టాలని అనుకోవడం వారి అవివేకమని అన్నారు. తాజాగా కృష్ణమోహన్‌రెడ్డి, ధనుంజయరెడ్డిల బెయిల్‌ను సుప్రీంకోర్ట్ తిరస్కరించింది. ఈ సందర్భంగా విడుదల చేసిన ఆర్డర్‌లో ఈ కేసు రాజకీయ ప్రేరేపితంగా కనిపిస్తున్నప్పటికీ ఏపీ ప్రభుత్వ వాదనలు కేసు దర్యాప్తు కీలక దశలో ఉన్నదని పదేపదే చెబుతున్నారు కాబట్టి, న్యాయస్థానాలు పోలీస్ విచారణలో తలదూర్చకూడదనే కారణంతో బెయిల్ ఇవ్వడం లేదని చెప్పారు. అంటే సుదూరంలోని సుప్రీంకోర్ట్ న్యాయస్థానానికి కూడా ఇది రాజకీయ ప్రేరేపిత, కక్షసాధింపు కేసు అని అర్థమయ్యింది. కానీ ఇక్కడ ఉన్న మీడియాకు మాత్రం పొరపాటున ఇది కక్షసాధింపు అని కనిపించదు. ఎందుకంటే రాష్ట్రంలో సర్వం చంద్రబాబు మయం అయిపోయింది. సాధారణంగా ఎక్కడైనా ఒక పిటీషన్ వస్తే దానిపై ఏ విచారణా సంస్థ అయినా ఒక్కో ఆధారాన్ని సేకరిస్తూ, దానిని బట్టి ఎవరి పాత్ర దానిలో ఉందో నిర్ధారించుకుంటూ ముందుకు సాగుతారు. కానీ లిక్కర్ కేసులో వైయస్ జగన్ లక్ష్యంగా కేసును మొదలుపెట్టారు. ఎక్కడా ఒక్క సాక్ష్యం, ఒక్క ఆధారం లేకుండానే ఎవరినో పట్టుకోవడం, వారిని బెదిరించడం వారి వాగ్మూలంతో మరొకరిపై కేసు నమోదు చేయడం చేస్తున్నారు. స్కిల్ స్కామ్‌లో రూ. 370 కోట్ల ప్రజాధనంను లూటీ చేసిన ఘటనలో చంద్రబాబు ఆధారాలతో సహా దొరికిపోయారు. నాడు ఏలేరు స్కామ్ నుంచి నేడు స్కిల్ స్కామ్ వరకు దేనిపైనా విచారణ ముందుకు సాగనివ్వకుండా ఆయన తన పరపతిని, డబ్బును వినియోగించి స్టేలు తెచ్చుకుని కొనసాగుతున్నారు

# రైలు ప్రయాణికుల మొబైల్స్ చోరీలపై ఆర్‌పిఎఫ్ డేగ కన్ను!

## ఆపరేషన్ అమానత్ కింద మొబైల్ రికవరీలు

**గుంతకల్లు రైల్వే,మే 17,ప్రభాతవార్త** రైలు ప్రయాణికుల రక్షణ, భద్రతలపై రైల్వే రక్షకాదళం(ఆర్‌పిఎఫ్) డేగా కళ్లతో ప్రత్యేక దృష్టి సారించింది. దక్షిణ మధ్య రైల్వేలోని రైల్వే రక్షణ దళం ప్రయాణికులకు గణనీయమైన సేవలను అందించే దిశలో భాగంగా ఆపరేషన్ అమానత్ కింద ప్రయాణికులు కోల్పోయిన మొబైల్ ఫోన్లను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శోధించి గుర్తించడం ద్వారా తిరిగి పొందడానికి డిజిటల్ సాధనాలను సమర్థవంతంగా తన ప్రయత్నాలను విస్తృతంగా విస్తరించింది. ఏప్రిల్ 3న సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్(సిఇఐఆర్) పోర్టల్‌కు యాక్సెస్ ఇచ్చిన తర్వాత, ఆర్పీఎఫ్ సైబర్ సెల్ వెంటనే రంగంలోకి దిగింది. తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని స్పష్టమైన ఫలితాలుగా మార్చింది. రైలు మదద్ ద్వారా సంఘటనను నివేదించి నమోదు చేసినప్పుడు మాత్రమే కోల్పోయిన సొత్తును రికవరీ చేయడానికి ఆర్‌పిఎఫ్ అధికారం ఉంది. ఈకేసులో ఫిర్యాదుదారు ఎఫ్‌ఐఆర్ నమోదు చేయలేదు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ అభివృద్ధి చేసిన సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఐఎంఈఐ ఆధారిత ట్రాకింగ్, పోయిన లేదా దొంగలించబడిన పరికరాలను బ్లాక్ చేయడానికి వీలవుతుంది. అయితే ఆర్‌పిఎఫ్ ప్రత్యేక సైబర్ సెల్ జోన్ వ్యాప్తంగా రికవరీ ఆపరేషన్లను నడపిస్తున్నది. విజయవాడ డివిజన్ నుంచి ఏప్రిల్ 13న మొదటి ఫిర్యాదు నమోదైంది. అప్పటి నుంచి ఆర్‌పిఎఫ్ సైబర్ సెల్ దక్షిణ మధ్య రైల్వేలో మొత్తం 123 ఫిర్యాదులను పరిష్కరించింది.



# వ్యక్తిగత లాభం కోసం కాకుండా సమాజోద్ధరణకై విద్యను ఉపయోగించాలి

## ఆవిష్కరణ ఫలాలు అట్టడుగు స్థాయి వరకు చేరాలి

## రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

## ఘనంగా జేఎన్టీయూ 14వ స్నాతకోత్సవం

**అనంతపురం సిటీ, మే 17 ప్రభాతవార్త** విద్యార్థులు తమ విద్యను వ్యక్తిగత లాభం కోసం కాకుండా సమాజోద్ధరణకై ఉపయోగించాలని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ సూచించారు. జేఎన్టీయూ 14వ స్నాతకోత్సవం ఎన్టీఆర్ ఆడిటోరియంలో జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ ప్రొ.హెచ్.సుదర్శనరావు అధ్యక్షతన నిర్వహించారు. జేఎన్టీయూ కులపతి హోదాలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ హాజరుకాగా, ఐఐటి కాన్పూర్ సివిల్ ఇంజనీరింగ్ రిటైర్డ్ ప్రొఫెసర్ ఎంఆర్. మాధవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లారెన్స్ ల్యాబ్స్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డా.సత్యనారాయణ చావకు గౌరవ డాక్టరేట్ ను రాష్ట్ర గవర్నర్ ప్రధానం చేశారు..అదే విధంగా 26 మంది విద్యార్థులకు 41 బంగారు పథకాలను గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా అందజేశారు అన్ని విభాగాలలో ప్రతిభ చూపి పూజిత్ కుమార్ రెడ్డి అత్యధికంగా ఆరు బంగారు పథకాలు, సుప్రజా నాలుగు బంగారు పతకాలను అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ 21వ శతాబ్దపు సవాళ్లు, అవకాశాలకు యువతను సిద్ధం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యా సంస్కరణలకు ప్రాధాన్యతనిస్తోందన్నారు. జాతీయ విద్యా విధానం (వినిశి) 2020 అమలు ద్వారా కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో నాలుగు సంవత్సరాల అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లు, ప్రవేశ నిష్క్రమణ ఎంపికలు, బహుళక్రమశిక్షణా కోర్సులు మరియు ఎంపికఆధారిత క్రెడిట్ వ్యవస్థలను ప్రవేశపెట్టిందన్నారు..రొటీన్ లెర్నింగ్ నుండి నైపుణ్య అభివృద్ధి, విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత ఆవిష్కరణలపై దృష్టి మళ్లిందన్నారు. అనంతపురం జేఎన్టీయూ ఇప్పటికే ఎన్ఈపి 2020 సిఫార్సులను అమలు చేసి దాని ప్రయోజనాలను పొందుతోండటం హర్షించదగ్గ విషయమన్నారు. మీ అభ్యాసం సమాజ భాగస్వామ్యంగా మారనివ్వాలని గ్రామీణ భారతదేశం కోసం స్వచ్ఛందంగా ముందుకు సాగి ఆవిష్కరణలు చేయాలని స్థిరమైన పరిష్కారాలను నిర్మించాలని సూచించారు. ఈ గ్రామాల భూమిలో, మీ ప్రభావం కార్పొరేట్ బోర్డు గదులను దాటి అట్టడుగు స్థాయి వరకు చేరుకోవాలని ఆకాంక్షించారు. "చీమను చూసి క్రమశిక్షణను నేర్చుకో, భూమిని చూసి ఓర్పును నేర్చుకో, చెట్టును చూసి ఎదుగుదల నేర్చుకో, ఉపాధ్యాయుని చూసి సుగుణాలను నేర్చుకో" అని భారత మాజీ రాష్ట్రపతి భరతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ ఒక సందర్భంలో మాట్లాడారని విద్యార్థులకు గుర్తు చేశారు. ప్రపంచం మీ ఆలోచనలు, మీ నాయకత్వం, మీ కరుణ కోసం ఎదురు చూస్తోందని ధైర్యంగా వినయంతో ముందుకు సాగండని సూచించారు. అదే విధంగా జేఎన్టీయూ అనంతపురం వారసత్వాన్ని గర్వంగా ముందుకు తీసుకెళ్లండని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ స్నాతకోత్సవంలో డిగ్రీపట్టాలు అందుకున్న విద్యార్థులు అందరిని గవర్నర్ అభినందనందించారు. ముఖ్యఅతిథిగా హాజరయిన ఐఐటి కాన్పూర్ సివిల్ ఇంజనీరింగ్ రిటైర్డ్ ప్రొఫెసర్ ప్రొ.ఎంఆర్. మాధవ్ మాట్లాడుతూ ఈ కాన్వకేషన్ మీ ప్రయాణానికి ముగింపు కాదని, కొత్త ప్రారంభమని దేశం యొక్క భవిష్యత్తును రూపొందించే అభ్యాసకులు, నాయకులు, సృష్టికర్తలని సూచించారు.

# తిరుమలలో గొల్లశరభయయాదవ్ విగ్రహం ఏర్పాటుచేయాలి

## - సిఎస్‌కు యాదవ సంక్షేమ చైర్మన్ వినతి



**తిరుమల,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కొలువైన ఆలయం తలుపులు తెరిచే సన్నిధిగొల్ల తొలివ్యక్తి శరభైయాదవ్ విగ్రహాన్ని తిరుమలలో ఏర్పాటుచేయాలని రాష్ట్ర యాదవసంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్ జి.నరసింహయాదవ్ కోరారు. నేటికీ ఆ దేవదేవుని ప్రథమదర్శనం సన్నిధిగొల్లలకేనని ,అంతటి ప్రాధాన్యత ఉన్న కులంలో శరభైయాదవ్ తొలిసారిగా స్వామివారు తిరుమలకు వేంచేసిన రోజుల్లో పుట్టలో దాగివున్న సమయంలో తొలుత గుర్తించి గోమాత పాలుఇచ్చేలా ఈయన చేసినసేవలు నిదర్శనమన్నారు. దేశంలో అతిపెద్దకులమైన యాదవకులానికి న్యాయం చేయాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. ప్రథమంగా వేంకటేశ్వరస్వామి దర్శనభాగ్యం కలిగి వున్న యాదవ వంశంలో శరభైయాదవ్ సన్నిధి గొల్లఅని, ఈ మేరకు యాదవసంఘం తొలి సమావేశంలో దీన్ని ప్రతిపాదించి ప్రభుత్వానికి పంపారు. తిరుమలలో తరిగొండ వెంగమాంబ, అనంతాళ్వారు, తిరుమలనంబి, బావాజీ మహంతు స్వామిభక్తులకు మఠాలు, ఉద్యానవనాలు ఉన్నాయని, సన్నిధిగొల్లలకు ఎలాంటి జ్ఞాపకాలు లేవన్నారు. దీన్నిబట్టి తిరుమలలో నిజమైన భక్తుడు శరభైయాదవ్ విగ్రహం ఏర్పాటుకు చూడాలని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలసి తమ విజ్ఞప్తి చేస్తామని నరసింహయాదవ్ తెలిపారు. ఈ విషయంపై యాదవసంఘం నాయకులు ఈతమాకుల హేమంత్‌కుమార్‌యాదవ్, చింతాభరణియాదవ్, మునస్వామి యాదవ్ పాల్గొన్నారు.

# స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్రపై ప్రజలను చైతన్యవంతులను చేద్దాం : డిఎఫ్ఎస్ఒ ఎ.రవీంద్రరావు

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** పరిసరాలను పరిశుభ్రపరచడంతో పాటు ప్రజలను చైతన్యవంతులను చేయడం ద్వారా స్వర్ణాంధ్ర -2047 లక్ష్యాలను చేరుకోగలుగుతామని జిల్లా ఫారెస్ట్ సెటిల్‌మెంట్ అధికారి ఎ.రవీంద్రరావు అన్నారు. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో గల జిల్లా సమాచార, పౌర సంబంధాల కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతా కార్యక్రమంలో డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు, ఫారెస్ట్ సెటిల్‌మెంట్ అధికారి ఎ.రవీంద్రరావు, డా. ఎన్‌టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ జె.సుమన్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల డీసీవో ఎ.మురళీకృష్ణలు, ఇతర అధికారులు, సిబ్బందితో కలిసి స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొన్నారు. బీట్ ది హీట్ ఇతివృత్తంతో ఈ నెల స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని జరుపుతున్న నేపథ్యంలో రవీంద్రరావు.. సహచర అధికారులతో కలిసి కార్యాలయ సందర్శకులకు చల్లని తాగునీరు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవీంద్రరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా పచ్చదనం పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యమిచ్చి, ప్రజా భాగస్వామ్యంతో స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతి మూడో శనివారం ప్రభుత్వ కార్యాలయాలు, ఆవరణల్లో ప్రత్యేకంగా స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రతి అధికారి, సిబ్బంది ఇందులో పాల్గొనడం బాధ్యతగా గుర్తెరగాలని అప్పుడే ప్రజలు చైతన్యవంతులై స్వచ్ఛందంగా స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కాగలుగుతారన్నారు. కార్యాలయానికి వచ్చే సందర్శకులకు పచ్చదనం, పరిశుభ్రత గురించి చాటిచెప్పే విధంగా నినాదాలతో కూడిన స్టిక్కర్లను ప్రదర్శించాలన్నారు.



జిల్లా సమాచార, పౌర సంబంధాల కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతా కార్యక్రమంలో డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు

# అసలైన లిక్కర్ స్కాం కూటమి ప్రభుత్వంలోనే ఉంది

## - వైఎస్సార్సీనేత అనంత వెంకటరామిరెడ్డి




**అనంతపురం, మే 17 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న కక్షసాధింపు రాజకీయాలకు భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజకీయ నాయకులపైనే కాకుండా ఐఏఎస్, ఐపీఎస్‌లపై కూడా అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. కొందరు అధికారులకు పోస్టింగ్స్ కూడా ఇవ్వకుండా వేధిస్తున్నారని మండిపడ్డారు. పక్క రాష్ట్రాల వాళ్లు కూడా విస్తుపోయే పరిస్థితి వచ్చిందన్నారు. గతంలో స్కిల్ స్కాంలో చంద్రబాబును సాక్షాధారాలతో అరెస్ట్ చేశారని, ఈ ప్రభుత్వంలో ఏదో ఒక విధంగా జగన్‌పై తప్పుడు కేసులు పెట్టాలని చూస్తున్నారన్నారు. సర్వీస్‌లో ఉన్న వారినే కాకుండా రిటైర్డ్ అయిన అధికారులను కూడా అరెస్ట్ చేస్తున్నారన్నారు. వైఎస్ జగన్ కార్యదర్శిగా పని చేసిన ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, ఓఎస్డీగా పని చేసిన కృష్ణమోహన్‌రెడ్డిని అరెస్ట్ చేయడం కక్షసాధింపు చర్యల్లో భాగమేనన్నారు. లిక్కర్ వ్యవహారంలో ఆధారాలు లేకపోయినా అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. 2014 నుంచి 2019 వరకు ఏ డిస్టలరీ ద్వారా మద్యం సరఫరా జరిగిందో అవే డిస్టలరీల నుంచే వైఎస్ జగన్ హయాంలోనూ జరిగాయన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో కూడా అవే డిస్టిలరీలు మద్యం సరఫరా చేస్తున్నాయని తెలిపారు. వైసీపీ హయాంలో లిక్కర్ స్కామ్ జరిగిందని ఆరోపిస్తూ ఎలాంటి ఆధారాలు లేకపోయినా..తప్పుడు కేసులు పెడుతూ, అందులో అందరి పేర్లు చేరుస్తూ, తప్పుడు సాక్షాలు సృష్టిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం చర్యల కారణంగా భవిష్యత్‌లో రాష్ట్రంలో ఏ అధికారీ పనిచేయలేని పరిస్థితిని తీసుకొస్తున్నారన్నారు.

# 23లోగా ఆడిట్ రిపోర్ట్స్, నోడ్యూస్ సర్టిఫికెట్లు సమర్పించండి

## - రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లకు ఎన్నికల అధికారుల ఆదేశం

**గుంతకల్లు రైల్వే,మే 17,ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల పరిధిలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని రైల్వే ఇన్‌స్టిట్యూట్ పాలకమండలిలు తమ తమ ఇన్‌స్టిట్యూట్‌లకు సంబంధించిన ఆడిట్ రిపోర్ట్స్, విద్యుత్, వాటర్ బకాయిలకు సంబంధించిన నోడ్యూస్ సర్టిఫికేట్లను ఈ నెల 23లోగా రైల్వే యాజమాన్యానికి సమర్పించాలని సంబంధిత ఉత్తర్వులు జారీ చేశారు. కాలవ్యవధి పూర్తి అయిపోయిన రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లకు త్వరలో ఎన్నికలు నిర్వహించేందుకు డివిజన్ అధికార యంత్రాంగం చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. రాయలసీమ, గుంతకల్లు రైల్వేడివిజన్ పరిధిలో పాకాల, గుత్తి, రేణిగుంట, నందలూరు, కడప, గుంతకల్లు, డోన్, రాయచూరులలో రైల్వే ఇన్‌స్టిట్యూట్‌ల నిర్ణీత కాలవ్యవధి పూర్తై మూడు నెలలు అవుతోంది. కాగా 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన తనిఖీ నివేదికలను (ఆడిట్ రిపోర్ట్స్), విద్యుత్, వాటర్ బకాయిలను సంబంధించిన నోడ్యూస్ పత్రాలను(సర్టిఫికేట్) ఈ నెల 23లోగా సమర్పించాలని, ఎన్నికలు అయి కొత్త కమిటీలు ఏర్పడే వరకు ఎలాంటి ఆర్థిక లావాదేవీలకు పాల్పడరాదని ఎన్నికల అధికారులు తమ ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా రైల్వే యాజమాన్యం జూన్/జూలై మాసాల్లో రైల్వే ఇన్‌స్టిట్యూట్‌ల పాలకమండలిలకు ఎన్నికలు నిర్వహించేందుకు రైల్వే ఎన్నికల అధికార వర్గాలు సన్నాహాలు చేస్తున్నాయి.

# రాకెట్ ప్రయోగాల రాచబాట.. దేశానికి రక్షణకోట



**శ్రీహరికోట (తడ), మే 17 ప్రభాతవార్త** శ్రీహరికోట అనే ఒక దీవి గత ఆరు దశాబ్దాలుగా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు గుండెకాయలా మారింది. రాకెట్ ప్రయోగాల రాచబాటగా ఎంతో గుర్తింపు తెచ్చుకున్న శ్రీహరికోట ప్రస్తుతం దేశ రక్షణకు రక్షణ కోటగా ఎదిగింది. ఆదివారం ఉదయం జరుపుతున్న పిఎస్ఎల్వి-సి61 రాకెట్ ద్వారా రక్షణ రంగానికి సేవలు అందించేందుకు ఇఓఎస్09 అనే ఉపయోగాత్మక ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. ఇటీవల దేశ సరిహద్దుల్లో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితులు, యుద్ధ వాతావరణం నేపథ్యంలో మన రక్షణ రంగానికి సహాయపడే ఉపగ్రహాన్ని ఇక్కడి నుంచి ప్రయోగిస్తున్నారు. ఇప్పటికే వంద రాకెట్లు ప్రయోగించి చరిత్ర సృష్టించిన ఇస్రో ఆదివారం నాటి ఉపగ్రహంతో మరో చరిత్రకు శ్రీకారంచుట్టనుంది. శ్రీహరికోట పేరు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా మార్మోగుతోంది. బుల్లి రాకెట్లతో మొదలై అతిపెద్ద జీఎస్ఎల్వి మార్క్3 రాకెట్ల దాకా ఎదిగిన మన షార్ నేడు అంతరిక్షం నుంచి దేశానికి వివిధ సేవలు అందించే ఉపగ్రహాలతో పాటు ఉగ్రవాదుల కదలికలను ఎప్పటికప్పుడు పసిగట్టే శక్తివంతమైన ఉపగ్రహం ప్రయోగానికి సిద్ధమైంది. ఇఓఎస్09 అనే ఉపగ్రహం రీశాట్ సిరీస్‌లో ఒకటి. సింథటిక్ అపర్చర్ రాడార్ ఇందులో కీలకమైన పరికరం. అత్యంత శక్తివంతమైన అధునాతన కెమెరాలను ఈ ఉపగ్రహంలో ఉంచి ప్రయోగిస్తున్నారు. 2.4 కిలోవాట్ల పవర్ కలిగిన ఈసుమారు 1700 కిలోల ఉపగ్రహం ఐదేళ్ల పాటు అంతరిక్షం నుంచి దేశానికి రక్షణ రంగ సేవలు అందించనుంది. శ్రీహరికోటలో ఇప్పటికే మొదటి, రెండవ ప్రయోగ వేదికలు ఉన్నాయి.

18-5P□g7exHMNWJQE.qxd:18-5P□g7exHMNWJQE.qxd 01/01/01 7:47 AM Page 1



# వీర జవాన్‌లకు ఒక గుర్తింపు ఇవ్వాలి

## - ప్రాణాలు కోల్పోయిన జవాన్‌లకు రూ. 5 కోట్లు ఇవ్వాలి



**కోవూరు (నెల్లూరు), మే 17, ప్రభాతవార్త :** కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాక్ ఉగ్రవాదుల మూలంగా 26 మంది ప్రాణాలు కోల్పోవడం, అందులో పాకిస్తాన్ పాత్ర పూర్తిగా ఉందని తేటతెల్లమైందని మాజీ మంత్రి , రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటువంటి ఉగ్రవాద దాడులకు ప్రధానమంత్రి మోడీ ఆపరేషన్ సింధూర్‌ను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేసి కేవలం 25 నిమిషాల్లోనే ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేయడమే కాకుండా వంద మందిపైగా ఉగ్రవాదులను నాశనం చేశారన్నారు. ఇద్దరు మహిళలు ఈ సైనిక పోరాటానికి సారథ్యం వహించడం మహిళా లోకానికే తలమానికం అన్నారు. యావత్ ప్రపంచం ఈ ఆపరేషన్ సింధూర్ ద్వారా భారతదేశానికి ఒక గుర్తింపు వచ్చిందన్నారు. భారత సైన్యం మట్టుపెట్టిన వంద మంది ఉగ్రవాదుల్లో ఐదు మంది ఉన్నారా లేక పరారీ అయ్యారా అనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం తేటతెల్లం చేయాలన్నారు. భారతదేశంలో యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన సైనికులకు ఒక గుర్తింపు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన పేనర్కొన్నారు. కేవలం 50 లక్షలు ఇచ్చి సరిపెట్టుకోవడం కాదని, కేంద్ర ప్రభుత్వం మూడు కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్లు యుద్ధంలో మరణించిన సైనిక కుటుంబానికి ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన సైనికులకు గుర్తింపు ఇవ్వడమే కాకుండా వారి కుటుంబాలకు ఆసరాగా ఉండాలన్నారు. భారతదేశాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఆపరేషన్ సింధూర్ ద్వారా గుర్తింపు పొందిన ప్రధానమంత్రి మోడీ 20 సంవత్సరాల పాటు ఈ దేశానికి ప్రధానమంత్రిగా ఉండాలని ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని ఈ సందర్భగంత పేర్కొన్నారు. కేవలం 25 నిమిషాల్లోనే ఉగ్రవాదుల స్థావరాలను మట్టుపెట్టడంలో మోడీ చూపిన ముందు చూపు ప్రపంచ దేశాలకు వణుకు పుట్టిస్తుందన్నారు. 2024లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ, వైసీపీతో పొత్తు పెట్టుకోవాలని ఉండిందని అనే సమాచారం తనకు వచ్చిందన్నారు. 2019 నుంచి 24 వరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి బిల్లుకు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి పార్లమెంట్‌లోనూ,

రాజ్యసభలోనూ ఆ బిల్లులు పాసయ్యేలా చర్యలు తీసుకున్నారన్నారు. 2024లో జరిగిన ఎన్నికల్లో బీజేపీతో వైసీపీ పొత్తు పెట్టుకుని ఉంటే పరిస్థితి వేరే విధంగా ఉండేదన్నారు. త్వరలో జరగనున్న జమ్లీ ఎన్నికల్లో గానీ, సాధరణ ఎన్నికల్లో గానీ బీజేపీతో పొత్తు పెట్టుకోవాలని ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని, ఈ విషయాన్ని పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి వద్దకు కూడా తీసుకెళ్తనన్నారు.

# కుప్పంలో 70కోట్లతో ఆధునిక బస్‌స్టేషన్

## - ఆర్టీసి వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం - 15 నూతన బస్సులు ప్రారంభం - త్వరలో ఎలక్ట్రిక్ బస్సులు రాక !



ఆర్టీసీ నూతన బస్సుల్ని ప్రారంభిస్తున్న వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మే 17 ప్రభాత వార్త** కుప్పంలో రూ. 70 కోట్లతో ఆధునిక బస్‌స్టేషన్ నిర్మాణాలకు సిఎం చంద్రబాబునాయుడు ఆదేశించారని, అందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. శనివారం ఆర్టీసీ సంస్థ ద్వారా కుప్పం డిపోకు వచ్చిన 15 నూతన బస్సులను ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్‌తో కలసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా వైస్ ఛైర్మన్ మాట్లాడుతూ కుప్పం డిపోను దేశంలోనే ఆదర్శంగా చేయాలనేది సిఎం చంద్రబాబు కోరిక అన్నారు. అందుకు గాను తగు ప్రణాళికలు రూపొందించామన్నారు. అతిత్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. కుప్పం నుంచి వివిధ నగరాలు, పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాలకు సైతం అవసరమైన చోట్ల ఆర్టీసీ సర్వీసులు నడుపుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ గత వైఎస్సార్సీ హయాంలో కుప్పం డిపో బస్సుల్ని పుంగనూరు, ఇతర ప్రాంతాలకు తరలించి డిపోను భ్రష్టు పట్టించారన్నారు. మరలా సిఎంగా చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టడంతో డిపోకు పూర్వవైభవం వస్తోందన్నారు. కుప్పం డిపోలో ఉన్న డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులో తెచ్చేలా సిఎం చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు. కుప్పం ప్రాంత అభివృద్ధికి పార్టీలకతీతంగా అందరూ సహకరించాలన్నారు. కుప్పంలో అభివృద్ధి అంటే 2024కు ముందు ఆ తర్వాత అని చెప్పేలా సిఎం చంద్రబాబు కుప్పం ప్రాంత అభివృద్ధికోసం మాస్టర్ ప్లాన్‌కు ఆదేశించారన్నారు. అనంతరం వారు స్వయంగా బస్సుల్ని నడిపి ప్రారంభించారు. కార్యక్రమంలో కన్వీనర్ ఆర్.చంద్రశేఖర్, రాష్ట్ర నేతలు డా॥ బిఆర్ సురేష్‌బాబు, గోపీనాథ్, డా॥ వెంకటేష్, కాణిపాకం వెంకటేష్, జిఎం రాజు, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, మండల టిడిపి అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, ఆనందరెడ్డి, మాజీ ఎంపిపి సాంబశివ ం,కార్పోరేషన్ డైరెక్టర్ రాజగోపాల్, కడ సభ్యుడు రామచంద్ర, కౌన్సిలర్లు జిమ్‌దాము, సోమశేఖర్, జాకీర్, సురేష్, వేలు, నేతలు సత్యేంద్రశేఖర్, కన్నన్, మంజు, చెక్కునత్తం మణి, కనకరాజు, డిఎం గోపీనాథ్, జనసేన నరేష్, యూనియన్ల నేతలు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను కాపాడుకోవడం మనందరి బాధ్యత!

## - వైద్య, స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారులపై కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆగ్రహం



కలెక్టర్ సుమిత్‌కుమార్ అధ్యక్షతన జరిగిన పిసిపిఎన్‌డిటి యాక్ట్-1994 జిల్లా స్థాయి అడ్వయిజరీ కమిటీ సమావేశం

**చిత్తూరురూరల్, మే 17 ప్రభాతవార్త:** చిత్తూరు నగర నడిబొడ్డున లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతుంటే ఇటు వైద్యశాఖ, అటు స్త్రీ శిశు సంక్షేమశాఖ, ఇతర శాఖల అధికారులు ఏం చేస్తున్నారు! జిల్లాలో అసలు ఏం జరుగుతుందనే సమాచారం అధికారుల వద్ద వుందా! ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయలోపం స్పష్టంగా కనిపిస్తోందని కలెక్టర్ సుమిత్‌కుమార్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో శనివారం కలెక్టర్ సుమిత్‌కుమార్ అధ్యక్షతన పిసిపిఎన్‌డిటి యాక్ట్-1994 జిల్లా స్థాయి అడ్వయిజరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మొదటి జిల్లా అదనపు జడ్జి ఎస్.రమేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తమిళనాడు, కర్నాటక రాష్ట్ర సరిహద్దులో చిత్తూరు జిల్లా వుండటం, జిల్లా కేంద్రం చిత్తూరులో చాలా కాలంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ ఇందుకు సంబంధించిన సమాచారంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ దృష్టికి రాకపోవడంతో అసలు ఆ శాఖ అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారా! లేదా! అని ప్రశ్నించారు. వైద్య ఆరోగ్యశాఖకు క్షేత్ర స్థాయిలో ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు అందు బాటులో వున్న ప్పటికీ మొది, రెండు సంతానాల్లో ఆడపిల్లలు వుండి మూడవ సారి ఆ మహిళ గర్భం దాల్చితే ఆ విషయంను ఎందుకు తెలుసుకోలేకపోతున్నారని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశుసంక్షేమశాఖలు కలిసి సిడిపిఓలు, మెడికల్ ఆఫీసర్లతో గత పదేళ్ళుగా ఎప్పుడైనా సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించారా! గర్భిణీ స్త్రీలకు అంగన్‌వాడీ కార్యకర్తలు అందించే పౌష్టికాహారంను సైతం వారు వచ్చి తీసుకెళ్ళకుంటే వారి ఆరోగ్య పరిస్థితి తెలుస్తోందని, ఈ విషయంలో రెండు శాఖల మధ్య సమన్వయలోపం స్పష్టంగా కన్పిస్తోందన్నారు. అక్రమ అబార్షన్ల ద్వారా గర్భంలోనే ఆడపిల్లలు మృతి చెందితే సమాజంలో ఆడపిల్లల నిష్పత్తి మరింత తగ్గుతుందన్నారు. జిల్లాలో 2024 జనాభా లెక్కల ప్రకారం ప్రతి వెయ్యి మంది పురుషులకు 947 స్త్రీలు వున్నారని, ఈ నిష్పత్తి ఇతర జిల్లాలతో పోల్చితే చాలా తక్కువగా వుందన్నారు. జిల్లాలో ప్రధానంగా ఇతర రాష్ట్రాలకు సరిహద్దుగా వున్న నగరి, పలమనేరు, పుంగనూరు, వి.కోట మండలాల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో అనుమతి లేకుండా జరుగుతున్న అబార్షన్‌ల శాతం మిగిలిన మండలాలతో పోల్చితే ఎక్కువ వుందన్నారు. డివిజన్ల వారీగా ఆర్ఎంపి డాక్టర్లతో సమావేశాలు నిర్వహించాలని డిఎంహెచ్ఓ డాక్టర్ సుధారాణిని కలెక్టర్ ఆదేశించారు. అలాగే మెడికల్ షాపుల్లో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేనిదే మందులు ఇవ్వరాదని స్పష్టం చేయాలని డ్రగ్ ఇన్స్‌పెక్టర్లను ఆదేశించారు. అలాగే స్కానింగ్ సెంటర్లను అనధికారికంగా నిర్వహిస్తున్న వారిపై నిఘా వుంచాలని, స్కానింగ్ సెంటర్ల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని మహిళా పోలీసులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డాక్టర్ సుధారాణి, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరీ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ హనుమంతరావు, జిల్లా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ ఉషశ్రీ, డ్రగ్ ఇన్స్‌పెక్టర్ కీర్తన, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్, ఎస్ఐ నాగసౌజన్య, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాజధాని అమరావతి పరిధిలో రెండో దశ ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి విస్తరణలో భాగంగా చేపట్టిన రెండోదశ పూలింగు ప్రక్రియను ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఇందుకు సంబంధించి సిఆర్‌డిఏ ఆధ్వర్యంలో గామసభలను అధికారులు పూర్తి చేస్తున్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో గ్రామాల రైతులు స్వల్ప అభ్యంతరాల నడుమ పూలింగుకు అంగీకారం తెలుపుతున్నారు ఎటువంటి అడ్డంకులూ లేకుండా భూసమీకరణ ముందుకు సాగాలంటే గతంలో అనుభవం ఉన్న అధికారులను సిఆర్‌డిఏ జిల్లాల పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉన్నతాధికారులతోపాటు 50 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల(ఎస్‌డిసి) అవసరం ఉందని సీఆర్‌డీఏ తెలిపింది. ఈ విషయంలో సీఆర్‌డిఏ నివేదికను అనుసరించి 30 మంది తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీరే పూలింగు సమయంలో కాంపిటెంట్ అథారిగా వ్యవహరించనున్నారు. తొలిగా గతంలో సిఆర్‌డిఏ భూపరిపాలన విభాగం డైరెక్టర్‌గా విశేష అనుభవం ఉన్న చెన్నకేశవులునుడైరెక్టర్‌గా తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం ఆలోచనల్లో ఉన్నట్లు కొందరు సీఆర్‌డీఏ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే చెన్నకేశవులు సిఆర్‌డిఎలో పూలింగు ప్రక్రియకు సంబంధించి కార్యాచరణలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. త్వరలోనే ఆయన నియామకంపై స్పష్టమైన ప్రకటన రానున్నట్లు తెలిసింది. గతంలో పనిచేసిన సామర్థం, రైతులకు అర్థమయ్యే రీతిలో చెప్పి ఒప్పించగల నేర్పు, ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్‌గా చేసిన అనుభవంఉన్న ఐఏఎస్ అధికారి శ్రీధర్‌ను గుంటూరు జిల్లాకు రప్పించే అవకాశం ఉంది. గతంలో ఆయనకు ల్యాండ్‌పూలింగ్ అనుభవం ఉండటంతో తిరిగి సిఆర్‌డిఏ పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది.

# కుమ్మరకొండూరులో టపాసులు పేలి పూరిల్లు దగ్ధం

**కలిగిరి (నెల్లూరు), మే 17, ప్రభాతవార్త :** కలిగిరి మండలం కుమ్మరకొండూరులో టపాసులు పేలి పూరిల్లు కాలిపోయిన సంఘటను జరిగింది. బాదితుడు నోటిసుబ్బారెడ్డి తెలిపిన వివరాల మేరకు గ్రామంలో శ్రీపోలేరమ్మతల్లి పొంగళ్ల జరిగాయంటున్నారు. ఈక్రమంలో బక్తులు ఎవరో టపాసులు కాలుస్తుండగా పొరపాటున నిప్పుపడి తమపూరిల్లు కాలిపోయిందన్నారు. ఆసమయంలో తాను ఇంటిలో లేనని గ్రామస్తులే అగ్నిమాపక శిబ్బందికి తెలుపగా మంటలను అదుపు చేయడం జరిగిందన్నారు. ఈప్రమాదంలో వరిదాన్యం, మిర్చి సుమారు రు. 5లోలకు పైగా నష్టంవాటిల్లినట్లు బాదితుడు తెలిపారు. ప్రభుత్వం పరిశీలించి తమను ఆదుకోవాలని బాదితుడు తెలిపారు.

# ఆపరేషన్ సిందూర్ విజయం ప్రతి భారతీయుడికి గర్వకారణం

## - టిడిపి జాతీయ కోశాధికారి, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, మే 17, ప్రభాతవార్త :** ఉగ్రవాదులపై కేంద్రప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ దిగ్విజయం కావటం, ప్రపంచ దేశాలకు భారత్ సత్తా తెలియటం ప్రతి భారతీయుడికి గర్వకారణమని తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో శనివారం జరిగిన తిరంగా ర్యాలీలో మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే రాజగోపాల్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో దేశభక్తిని వృద్ధి చేసేందుకు చేపట్టిన ఈ యాత్రకు అద్భుతమైన స్పందన లభిస్తోందన్నారు. దేశభద్రతను త్రివిధ దళాలు కాపాడాయని ఈ విజయం మనందరికి అందించిన సైనికులకు రుణపడ్డామన్నారు. మున్సిపల్ ఛైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారతదేశ కీర్తి మరింతగా విస్తరించిందని, కూటమి ప్రభుత్వం ప్రజల ఆదరాభిమానాలను పొందుతుందని అన్నారు. కార్యక్రమంలో వీరమరణం పొందిన జవానులకు ఘనంగా నివాళులర్పించారు. కాగా కార్యక్రమంలో నేతలు శ్రీరాం ధనుంజయ, నూకల కుమారరాజ, మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధా, ధూళిపాళ లక్ష్మణరావు, కానూరి కిషోర్, బొల్లేపల్లి భోజరాజు, సంగెపు బుజ్జిబాబు, గింజుపల్లి వెంకట్రావు, ఇర్రి నరసింహారావు, నకిరికంటి వెంకట్, కీసర రాంబాబు, మన్నె శ్రీనివాసరావు, మల్లెల కొండ, వేదులాపురి సైదా, కాటగాని నరసింహారావు, రావూరి విశ్వనాథం, కారుపాటి డేవిడ్, రమణ, నాగరాజు, కృష్ణ, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు రాజు, వెంకటేశ్వరరావు, సూర్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో శనివారం జరిగిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ బీట్ ది హీట్ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కూటమి నాయకులు పాల్గొన్నారు. పరిసరాల పరిశుభ్రత, నీటి కొరతను నివారించుకోవటం, పర్యావరణాన్ని కాపాడుకోవటం గురించి ప్రజలకు అవగాహన కలిగిస్తూ మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు.

# జెఎన్‌టియూలో డాక్టరేట్ అందుకున్న లారెస్ ల్యాబ్ అధినేత సత్యనారాయణ చావాకు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు




**అనంతపురం, మే 17 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్న ప్రముఖ పారిశ్రామిక వేత్త, లారస్ ల్యాబ్స్ అధినేత డాక్టర్ సత్యనారాయణ చావాకు అర్బన్ అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం జేఎన్టీయూ 14వ స్నాతకోత్సవానికి ఛాన్సిలర్ హోదాలో గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరయ్యారు. జేఎన్టీయూ స్నాతకోత్సవంలో గవర్నర్ చేతుల మీదుగా లారస్ ల్యాబ్స్ అధినేత డాక్టర్ సత్యనారాయణ చావా డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన్ని ప్రత్యేకంగా కలిశారు. లారస్ ల్యాబ్స్‌తో పాటు పారిశ్రామిక వేత్తగా సత్యనారాయణ చావా అనేక సేవలందించారని కొనియాడారు. ఆయనందించిన సేవలకు అనంతపురం జేఎన్టీయూ తగిన గుర్తింపునిచ్చిందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభిప్రాయపడ్డారు. డాక్టరేట్ అందుకున్న తర్వాత ఆయన్ని కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతపురం వంటి ప్రాంతంలో కూడా మీ సేవల్ని విస్తరించాలని ఎమ్మెల్యే కోరారు. దీనిపై సత్యనారాయణ చావా సానుకూలంగా స్పందించారు.

# దుర్గమ్మ ఆలయంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ

**ఇంద్రకీలాద్రి, మే 17, ప్రభాతవార్త** అమ్మలగన్నమ్మ బెజవాడ కనకదుర్గమ్మవారి ఆలయంలో శనివారం స్వచ్ఛ్ భారత్ స్వచ్ఛ్ ప్రతిజ్ఞ నిర్వహించారు. దుర్గమ్మవారి ఆలయం, ఆలయ పరిసరాలు స్వచ్ఛంగా వుంచేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి దేవస్థానం రాజగోపురం వద్ద స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞను ఆలయ కార్యనిర్వహక ఇంజనీర్ కోటేశ్వరరావు, ఏఇఓ ఎన్ రమేష్ బాబులు ఆలయ ఇతరాధికారులు, సిబ్బందితో చేయించారు. అనంతరం ఆలయంతో పాటు పరిసరాలను శుభ్రం చేశారు. దుర్గమ్మను దర్శించుకోడానికి వచ్చే వివిపి ప్రోటోకాల్ దర్శనాలను క్రమబద్ధీకరిస్తున్నట్లు ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. తాజాగా దేవస్థానం



రూపొందించిన ఫార్మాట్‌లో పూర్తి వివరాలతో ముందుగా దేవస్థానంకు అందిస్తే అధికారులు పరిశీలించి అనుమతిస్తారన్నారు. పూర్తి పారదర్శకత, ఆలయ భద్రత రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నామని, తప్పక అందరూ అమలు చేయాలన్నారు.

# రాపూరులో చిరు వ్యాపారి దారుణ హత్య

**రాపూరు (నెల్లూరు), మే 17, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరు పట్టణంలో చిరు వ్యాపారం చేసుకునే షేక్ షఫి (50),అనే వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన శనివారం జరిగింది. రాపూరులోని ఫీర్లఛావిడి వీదిలో వున్న షేక్ షఫి వృత్తిరిత్యా కూల్ డ్రింక్స్ దుకాణాన్ని నిర్వహిస్తూంటాడు. శుక్రవారం రాత్రి ఆయన రోజులానే దుకాణం మూసుకోని ఇంటికి రాకపోవడంతో వారి కుటుంబసభ్యులు, స్నేహితులు గాలింపు చర్యలు చేపట్టారు. అయితే శనివారం ఉదయం మండలంలోని కండలేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తాతిపల్లి గ్రామ సమీపంలో మృతదేహం వుందన్న సమాచారం అందుకున్న ఎస్ఐ డి.రామకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకోని సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహంపై కత్తి గాట్లు వుండటంతో పాటు, మెడ కోసి వేసి వుండటం చూసి ఎవరో హత్య చేసి ఇక్కడ పడవేసినట్లు పోలిసులు అభిప్రాయ పడుతున్నారు. అయితే మృతుడు రాపూరుకు చెందిన చిరు వ్యాపారి షేక్ షఫి అని గుర్తించిన పోలీసులు వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఆత్మకూరు డిఎస్పీ వేణుగోపాల్,రాపూరు సిఐ సత్యనారాయణలు సంఘటనా స్థలానికి చేరుకోని పరిశీలనలు నిర్వహించారు. పోలీస్ క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు కేసు నమొదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సత్యనారాయణ తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విదంగా ఎటువంటి వివాదాలకు వెల్లకుండా తన పని తాను చూసుకునే షఫిని హత్య చేసారు అని తెలుసుకున్న రాపూరు పట్టణ ప్రజలు భయాందోళనలకు గురైతున్నారు.

# వైద్యఆరోగ్య శాఖ మంత్రి, సత్యకుమార్‌కు నకిలీ ఫేస్‌బుక్ అకౌంట్ బెడద

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ వైద్యరోగ్య శాఖ మంత్రి, బీజేపీ నేత సత్య కుమార్‌ను నకిలీ ఫేస్‌బుక్ అకౌంట్ బెడద వేధిస్తోంది. సత్యకాలం పేరుతో ఎఫ్‌బీ అకౌంట్‌లో అసభ్య పోస్టింగ్‌లు ఉండటంతో మంత్రి కార్యాలయ సిబ్బంది అప్రమత్తమయ్యారు. దీనిపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు విచారించగా ప్రస్తుతం ఆ అకౌంట్ ఇన్ యాక్టివ్‌గా ఉన్నట్లు గుర్తించారు. మంత్రి సత్యకుమార్ పేరుతో కొంత మంది ఫేస్‌బుక్ అకౌంట్‌ను క్రియేట్ చేశారు. ఈ అకౌంట్‌లో గత కొంత కాలంగా బీజేపీకి సంబంధించిన, మంత్రి పాల్గొన్న కార్యక్రమాలకు సంబంధించిన పోస్టింగ్‌లు పెడుతూ వచ్చారు. అయితే ఇప్పుడు మాత్రం అసభ్యకరమైన ఓ ఫోటోను ఆ అకౌంట్‌లో పోస్ట్ చేశారు. దీన్ని గుర్తించిన మంత్రి కార్యాలయం వెంటనే అలెర్ట్ అయ్యింది. ఈ అకౌంట్‌పై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ అకౌంట్‌ను అప్పర్ తిరుపతి నుంచి రన్ చేస్తున్నట్లు అకౌంట్లో పేర్కొన్నారు. ఒక ఫోన్ నెంబర్‌ను కూడా అకౌంట్‌లో ఇవ్వడం జరిగింది. అకౌంట్ విషయంపై మంత్రి కార్యాలయానికి సమాచారం వెళ్లగా.. వెంటనే రీచెక్ చేసుకున్న సిబ్బంది.. అకౌంట్‌పై అప్పటికే ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మంత్రులకు ఉన్న మంచి పేరును డీమోర్‌లైక్ చేయడానికి కొంత మంది ఇలా ఫేస్‌బుక్ అకౌంట్, సోషల్ మీడియా అకౌంట్లను నకిలీవి సృష్టించి వారికి చెడ్డ పేరు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారని పోలీసులు తెలిపారు. అయితే ఈ నకిలీ అకౌంట్ ప్రస్తుతం ఇన్‌యాక్టివేట్‌లో ఉందని సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు. ఇకపై ఎవరైనా ఇలా నకిలీ అకౌంట్ సృష్టించి సమాజంలో గౌరవ ప్రదమైన హోదాలో ఉన్న వారిని ఇబ్బందులు పెట్టకుండా పోలీసులు కూడా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి పేషీ అధికారులు కోరుతున్నారు.

# విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి విమానాశ్రయాల నుండి అంతర్జాతీయ కనెక్టివిటీని పెంచండి

## - ఎపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి విమానాశ్రయాల నుండి అంతర్జాతీయ కనెక్టివిటీని పెంచాలని ఎపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండిస్ట్రీ ఫెడరేషన్ (ఎపి ఛాంబర్స్) కోరింది. ఈ మేరకు కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడుకు ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొట్లూరి భాస్కరరావు, బి రాజశేఖర్ శనివారం లేఖ రాశారు. ఎపిలోని మూడు విమానాశ్రయాల్లో అంతర్జాతీయ హోదా ఉందని, పెద్ద విమానాలు దిగగలిగే సదుపాయాలున్నా వాటికి నేరుగా కనెక్టివిటీ కల్పించలేదని పేర్కొన్నారు. ఎపిలో వేగంగా అభివృద్ధి చెందుతున్న విజయవాడ ఆర్థిక కార్యకలాపాలు, వ్యాపారాలు, పర్యాటక రంగంలో గణనీయమైన అభివృద్ధి సాధిస్తోందని పేర్కొన్నారు. రాజధాని అమరావతి నిర్మాణం మొదలైన నేపథ్యంలో అంతర్జాతీయ ప్రయాణాలు పెరిగాయని పేర్కొన్నారు. దుబారు అన్ని గమ్యస్థానాలకు కేంద్రంగా మారిందని, ఈ నేపథ్యంలో విజయవాడ నుండి దుబారుకు నేరుగా విమాన సర్వీసు ఏర్పాటు చేయాలని కోరారు.



ఎపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండిస్ట్రీ ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొట్లూరి భాస్కరరావు, బి రాజశేఖర్

# మంత్రివర్గ విస్తరణ ముఖ్యమంత్రి అడ్డుకొంటున్నారనడం అవివేకం

## నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త :** బిజెపి శాసనసభ పక్షనేత మహేశ్వర్‌రెడ్డి మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని,ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి, మంత్రులకు మధ్య పూర్తిస్థాయిలో సమన్వయం ఉందని నాగం "కర్నూల్ ఎంపి మల్లు రవి అన్నారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మంత్రి వర్గ విస్తరణను సిఎం అడ్డుకుంటున్నారని అనడం ఆయన అవివేకం అని అభిప్రాయపడ్డారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అద్భుతమైన ప్రగతి తెలంగాణ సాధిస్తుండడం తో వాళ్లకు ఏమి మాట్లాడాలో తెలియక పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. బిజెపి రాష్ట్రాల్లో ఎక్కడైనా మహిళకు ఉచిత బస్ సౌకర్యాలు ఉన్నాయా అని నిలదీశారు. బిజెపి పాలకులు సన్న బియ్యం ఇస్తున్నారా?, ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్నారా?. 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇస్తున్నారా.? 500 రూపాయలకు గ్యాస్ ఇస్తున్నారా? ఇవేమీ ఇవ్వడానికి బీజేపీ నాయకులకు చేతకాదు అని ఆయన నిష్ఠూరాలు పలికారు. రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించి యువత కు ఉద్యోగాలు ఇప్పిస్తున్నాము ఇప్పటికే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చినామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పెడుతున్న, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్న కూడా బీజేపీ నాయకులకు అవన్నీ కనిపించడం లేదని ఆవేదన చెందారు. మంత్రి వర్గం విడిపోతే ఇవన్నీ ఇలా అభివృద్ధి,

సంక్షేమ పథకాలు ఎలా సాధ్యమో బీజేపీ నాయకులు చెప్పగలరా అని సవాల్ విసిరారు. బిజెపి పార్టీ లో తీవ్రమైన వర్గపోరు ఉంది. అందుకే చాలా కాలంగా బిజెపి అధ్యక్షుల ఎంపిక వాయిదా పడుతుంది అని భాష్యంచెప్పారు. రోజు మీడియాలో ఉండాలంటే కాంగ్రెస్ పైన, ప్రభుత్వంపైన ఏదో ఒక అబద్ధాల ప్రచారం చేయాలన్నది బిజెపి ఎత్తుగడ అని మల్లురవి అభిప్రాయం వ్యక్తం చేశారు.. బీజేపీ నాయకులు గోబెల్స్ వారసులన్నారు. వారు కాంగ్రెస్ ప్రభుత్వంపై, మంత్రివర్గంపై ఎన్ని అవాకులు,చెవాకులు మాట్లాడినా ప్రజలు నమ్మరని మల్లు రవి అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అక్రమాలు ఎదుర్కోండి - వైకాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడుతోందని, వైకాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించించారు. ఎన్డీఏ ఇప్పుడు ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటుందన్నారు. దాంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడుతుందని,దొడ్డిద్రోవన గెలిచేందుకు అరాచకాలు చేస్తుందన్నారు. వాటన్నిటినీ ధీటుగా ఎదుర్కోవాలనితెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కార్యాలయం నుంచి ఆయన టెలీ కాన్ఫరెన్స్‌లో అన్ని జిల్లాల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులతో శనివారం మాట్లాడారు. సోమవారం స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు చేసుకోవాలని, పేపర్స్ సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. స్థానిక పరిస్థితులపై సూచనలు, సలహాలపై రీజనల్ కోఆర్డినేటర్లతో సమన్వయం చేసుకోవాలన్నారు.

# ఇటాలియన్ టెన్నిస్ ఫైనల్‌కు సిన్నర్

**న్యూఢిల్లీ:** మూడు నెలల డోపింగ్ నిషేధం తర్వాత తిరిగి వచ్చిన జానిక్ సిన్నర్ తన మొదటి టోర్నమెంట్‌లో ఫైనల్‌కు చేరుకున్నాడు. రోమ్‌లో జరిగిన సెమీఫైనల్లో అగ్రస్థానంలో ఉన్న సిన్నర్ 1-6, 6-0, 6-3 తేడాతో 12వ ర్యాంకర్ టామీ పాల్‌ను ఓడించాడు. 1976లో అడ్రియానో పనాట్టా తర్వాత రోమ్ ట్రోఫీని గెలిచిన తొలి ఇటాలియన్ వ్యక్తిగా నిలిచేందుకు సిన్నర్ ప్రయత్నిస్తున్నాడు.



అంతకుముందు, అల్కరాజ్ 6-3, 7-6(4) తేడాతో లోరెంజో ముసెట్టిని ఓడించి తన తొలి రోమ్ ఫైనల్‌కు చేరుకున్నాడు. ఈ నెల 18న జరిగే ఫైనల్ అక్టోబర్ తర్వాత సిన్నర్ మరియు అల్కరాజ్ మధ్య జరిగిన తొలి మ్యాచ్ అవుతుంది, అల్కరాజ్ చైనా ఓపెన్ ఫైనల్‌ను మూడో సెట్ టైబ్రేకర్‌లో గెలిచాడు. సిన్నర్‌తో తన కెరీర్ సమావేశాల్లో అల్కరాజ్ 6-4 ఆధిక్యంలో ఉన్నాడు. దీంతో తన అతి పెద్ద ప్రత్యర్థిపై వరుసగా మూడు విజయాలు సాధించాడు. కానీ బీజింగ్‌లో అల్కరాజ్ చేతిలో ఓటమి పాలైన తర్వాత సిన్నర్ ఒక్కసారి కూడా ఓడిపోకపోవడం విశేషం. సరికదా వరుసగా 26 మ్యాచ్‌ల విజయాలతో దూసుకుపోతున్నాడు. తొలుత క్వార్టర్ ఫైనల్స్‌లో కాస్పర్ రూడ్‌ను ఓడించి సిన్నర్ తన స్థాయిని దాదాపు పరిపూర్ణతకు చేరుకున్నాడు. పాల్‌తో జరిగిన మ్యాచ్‌లో, సిన్నర్ మొదటి సెట్‌లో అనవసర తప్పిదాలు చేయగా, అతని అమెరికన్ ప్రత్యర్థి లైన్స్‌లో షాట్‌ల తర్వాత షాట్‌లు కొట్టాడు. కానీ సిన్నర్ త్వరగా మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఇక జనవరిలో ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో తన మూడవ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను గెలుచుకున్న తర్వాత సిన్నర్ తన మొదటి టోర్నమెంట్‌ను ఆడుతున్నాడు.

# చెస్ ఛాంపియన్‌గా ప్రజ్ఞానంద్



## టైబ్రేకర్‌లో వాచియర్-లాగ్రేవ్ ఓటమి

**న్యూఢిల్లీ:** గ్రాండ్ చెస్ టూర్ సూపర్‌బెట్ చెస్ క్లాసిక్ 2025 ఛాంపియన్‌గా గ్రాండ్‌మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద్ నిలిచాడు. అతను అద్భుతంగా ప్రదర్శన ఇచ్చి టైబ్రేకర్‌లో వాచియర్‌లాగ్రేవ్‌ను ఓడించాడు. భారత గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద్ అలిరేజా ఫిరోజా మరియు మాక్సిమ్ వాచియర్‌లాగ్రేవ్‌లపై జరిగిన టైబ్రేక్ ప్లేఆఫ్ మ్యాచ్‌లో విజయం సాధించడం ద్వారా సూపర్‌బెట్ చెస్ క్లాసిక్‌ను గెలుచుకున్నాడు. తొమ్మిది రౌండ్ల తర్వాత, ప్రజ్ఞానంద్, వాచియర్‌లాగ్రేవ్ మరియు ఫిరోజా మొత్తం 5.5 స్కోరును సాధించారు. ఫలితంగా, విజేతను టై బ్రేకర్‌లో నిర్ణయించారు. మొదటి రెండు మ్యాచ్‌లు టై బ్రేకర్‌లలో డ్రా అయిన తర్వాత, ప్రజ్ఞానంద మూడవ మ్యాచ్‌లో గెలిచి టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. చివరి రౌండ్ వరకు. పోటీలో ప్రజ్ఞానంద్ చాలా ముందున్నాడు. కానీ లెవాన్ అరోనియన్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను డ్రా చేసుకోవడంతో ఫిరౌజా మరియు వాచియర్‌లాగ్రేవ్‌లు తమ చివరి మ్యాచ్‌లను గెలిచి సమం చేశారు. టైబ్రేక్‌లోని మొదటి రెండు మ్యాచ్‌లు (ప్రజ్ఞానానంద్-ఫిరోజ్జా మరియు వాచియర్ లాగ్రేవ్-ఫిరోజ్జా) డ్రాగా ముగిశాయి. మూడో గేమ్ గెలిచింది. ప్రజ్ఞానంద అద్భుతంగా రాణించి వాచియర్‌లాగ్రేవ్‌ను ఓడించాడు. విజయం తర్వాత, ప్రజ్ఞానంద తన భావాలను వ్యక్తం చేస్తూ, "అద్భుతమైన అనుభవం, బుకారెస్ట్‌లో జరిగిన సూపర్‌బెట్ చెస్ క్లాసిక్ టోర్నమెంట్‌ను ఇప్పుడే గెలుచుకుంది. నిరంతర ప్రోత్సాహానికి నా బృందం మరియు సహచరులకు ధన్యవాదాలు" అని అన్నాడు. కాగా భారత ప్రపంచ ఛాంపియన్ డి గుకేష్ నాలుగు పాయింట్లతో తొమ్మిదో స్థానంలో నిలిచాడు. ఇప్పుడు తదుపరి గ్రాండ్ చెస్ టూర్ టోర్నమెంట్, సూపర్ యునైటెడ్ రాపిడ్ అండ్ బ్లిట్జ్, జూలై 1 నుండి క్రొయేషియాలో జరుగుతుంది.

ఆట

# వన్డేల్లో నో ఔట్

## ముగ్గురి రూటే సెపరేట్

### టీమిండియా సౌరభ్, ఫజల్, భరత్

**న్యూఢిల్లీ:** వన్డే ఫార్మాట్‌లో ఎన్నో అరుదైన రికార్డులు ఉన్నాయి. కొత్తగా కొన్ని నమోదవుతుంటే, ఇప్పటికే ఉన్న వాటిలో కొన్ని బ్రేక్ అవుతున్నాయి. క్రికెట్ చరిత్రలో పరుగులు, సెంచరీల వర్షం కురిపించిన బ్యాట్స్‌మెన్లు చాలా మందే ఉన్నారు. కానీ, వన్డే క్రికెట్‌లో ఏ బౌలర్ చేతిలోనూ అవుట్ కాని బ్యాట్స్‌మెన్లు ఉన్నారు. ప్రపంచంలో ఏ బౌలర్ కూడా వన్డే క్రికెట్‌లో వీరిని అవుట్ చేయలేకపోయారు. ఈ లిస్ట్‌లో కేవలం కొందరికే ఛాన్స్ దక్కింది. ఇందులో ముగ్గురు టీమిండియా ప్లేయర్లు ఈ అరుదైన రికార్డును సాధించారు. ఈ ముగ్గురు బ్యాట్స్‌మన్స్ వన్డేలో ఎప్పుడూ ఏ బౌలర్ చేతిలోనూ అవుట్ కాకపోవడం విశేషం. ఈ జాబితాలోని సౌరభ్ తివారీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టినప్పుడు, అతన్ని ధోని జిరాక్స్ అని పిలిచేవారు. సౌరభ్ పొడవాటి జుట్టు చూసి, ప్రజలు అతన్ని ధోనితో పోల్చేవారు. ఐపీఎల్‌లో అద్భుతంగా రాణించడం ద్వారా అతడు టీమ్ ఇండియాలో చోటు సంపాదించుకున్నాడు. సౌరభ్ 2010లో ఆస్ట్రేలియాపై వన్డే అరంగేట్రం చేశాడు. టీమ్ ఇండియా తరపున కేవలం మూడు వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. అందులో అతను రెండు ఇన్నింగ్స్‌లలో మాత్రమే బ్యాటింగ్ చేయగలిగాడు. ఈ రెండు ఇన్నింగ్స్‌లలోనూ సౌరభ్ తివారీ నాటౌట్‌గా నిలిచాడు. ఆ తరువాత అతన్ని జట్టు నుంచి తప్పించారు. అలాగే ఫైజ్ ఫజల్ దేశీయ క్రికెట్‌లో తన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. అందుకే అతనికి టీం ఇండియాలో కూడా అవకాశం లభించింది. కానీ, ఈ ఆటగాడు టీం ఇండియా తరపున ఒకే ఒక వన్డే మ్యాచ్ ఆడాడు. 2016లో జరిగిన ఈ వన్డే మ్యాచ్‌లో ఫైజ్ ఫజల్ జింబాబ్వేపై 55 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ అద్భుతమైన అర్ధ సెంచరీ తర్వాత కూడా అతన్ని జట్టు నుంచి తొలగించారు. ఇక నేటి యువతకు భరత్‌రెడ్డి పేరు తెలియకపోవచ్చు. కానీ, ఈ ఆటగాడికి కూడా భారతదేశం తరపున కేవలం మూడు వన్డేలు మాత్రమే ఆడే అదృష్టం కలిగింది. భరత్ రెడ్డి 1978 నుంచి 1981 వరకు భారతదేశం తరపున మూడు వన్డేలు ఆడాడు. అందులో అతనికి రెండుసార్లు బ్యాటింగ్ చేసే అవకాశం లభించింది. రెండు సార్లు అజేయంగా నిలిచాడు. ఆ తరువాత, భరత్ రెడ్డిని కూడా టీం ఇండియా నుంచి తొలగించారు. అతని కెరీర్ కూడా విషాదకరమైన ముగింపునకు చేరుకుంది.



# ఇంగ్లండ్ టెస్ట్‌కు భారత్ టీం

## కెప్టెన్‌గా ఈశ్వరన్.. శ్రేయాస్‌కు దక్కని ప్లేస్

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ టూర్‌కు భారత్ ఎ జట్టు సిద్ధమైంది. ఇండియా ఎ జట్టు ఇంగ్లండ్ లయన్స్‌తో రెండు అనధికారిక టెస్టు మ్యాచ్‌లు ఆడనుంది. ఈ మ్యాచ్‌లు ఈ నెల 30 నుండి జూన్ 9వ వరకూ జరగనున్నాయి. ఈ పర్యటనకు గాను నిమించిన భారత్ జట్టుకు కెప్టెన్‌గా అభిమన్యు ఈశ్వరన్‌ను నియమిస్తూ సెలక్టర్లు నిర్ణయించారు. ఈ మేరకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డ్ 18 మందితో కూడిన భారత్ జట్టును ప్రకటించింది. ఇంగ్లండ్ టూర్‌లో ఈశ్వరన్‌కు డిప్యూటీగా వికెట్ కీపర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ వ్యవహరించనున్నాడు. ఇక ఇండియా ఎ జట్టుకు చాలాకాలం తర్వాత వెటరన్ క్రికెటర్ కరుణ్ నాయర్ ఎంపికయ్యాడు. కరుణ్ 8 ఏళ్ల తర్వాత ఇండియా సీనియర్ టెస్టు జట్టులోకి సైతం రీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. కరుణ్‌తో పాటు, ఇషాన్ కిషన్‌కు కూడా భారత్ ఎ జట్టులో చోటు దక్కింది. అయితే ఆశ్చర్యకంగా శ్రేయాస్ అయ్యర్‌ను సెలక్టర్లు పక్కన పెట్టారు. దీంతో అయ్యర్ ఇంగ్లండ్‌తో టెస్టులకు ప్రధాన భారత్ జట్టులో ఉంటాడనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ జట్టులో భారత్ ఓపెనర్ యశస్వి జైస్వాల్, నితీష్ కుమార్, తనుష్ కోటియన్, ముఖేష్ కుమార్, ఆకాశ్ దీప్ కూడా ఉన్నారు. క్రికెట్ బోర్డు వారిని ప్రాక్టీస్ కోసం ముందుగా ఇంగ్లండ్‌కు పంపింది. అదే విధంగా ప్రస్తుత ఇండియన్ నప్రీమియర్ లీగ్ ప్లే ఆఫ్స్ తర్వాత శుభమన్ గిల్, సాయి సుదర్శన్‌లు ఇండియా ఎ జట్టుతో కలవనున్నారు. కాగా ఈ ఏడాది రంజీ ట్రోఫీ సీజన్‌లో అత్యధిక వికెట్లు తీసిన స్పిన్నర్ హర్ష్ దుబే కూడా భారత్ ఎ జట్టులో భాగమయ్యాడు. ఈ విదర్భ స్పిన్నర్ 10 మ్యాచ్‌ల్లో 17 సగటుతో 69 వికెట్లు పడగొట్టాడు. మరో ఎడమ చేతి వాటం స్పిన్నర్ మానవ్ సుతార్ జట్టులో చోటు దక్కించుకున్నాడు. భారత్ ఎ జట్టులో అభిమన్యు ఈశ్వరన్ (కెప్టెన్), ధృవ్ జురెల్ (వైస్ కెప్టెన్) యశస్వి జైస్వాల్, కరుణ్ నాయర్, ధృవ్ జురెల్, నితీష్ కుమార్, శార్దూల్ ఠాకూర్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), మానవ్ సుతార్, తనుష్ కోటియన్, ముఖేశ్ కుమార్, ఆకాశ్ దీప్, హర్షిత్ రాణా, అన్షుల్ కాంబోజ్, ఖలీల్ అహ్మద్, రుతురాజ్ గైక్వాడ్, సర్ఫరాజ్ ఖాన్, తుషార్ దేశ్‌పాండే, హర్ష్ దూబే ఉన్నారు.



# ప్రో కబడ్డీ లీగ్ వేలం

## ముంబయిలో పాల్గొననున్న 12 ఫ్రాంచైజీలు

**న్యూఢిల్లీ:** ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్‌కు ముందు ఆటగాళ్ల వేలం ప్రక్రియకు సమయం దగ్గర పడుతోంది. ఈ నెల 31, జూన్ 1వ తేదీల్లో ఈ వేలాన్ని నిర్వహించేందుకు నిర్వహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ముంబైలో నిర్వహించే ఈ వేలానికి సంబంధించి 12 ఫ్రాంచైజీలు పాల్గొంటున్నాయి. ఈ వేలానికి ముందే ప్రో కబడ్డీ లీగ్ ఎలైట్ రిటైన్డ్ ప్లేయర్లు, రిటైన్డ్ యంగ్ ప్లేయర్ల, న్యూ యంగ్ ప్లేయర్ల జాబితాను ప్రకటించింది. ఫ్రాంచైజీలు ఇప్పటికే 83 మంది ఆటగాళ్లను నిలుపుకొన్నాయి. ఇందులో ఎలైట్ రిటైండ్ ప్లేయర్స్ విభాగంలో 25 మంది, రిటైన్డ్ యంగ్ ప్లేయర్ల విభాగంలో 23 మంది, న్యూ యంగ్ ప్లేయర్స్ విభాగంలో 35 మంది ఉన్నట్లు ప్రకటించింది. మొత్తం ప్లేయర్లను 4 వర్గాలుగా విభజించారు. ఎ కేటగిరి ప్లేయర్లకు రూ.30 లక్షలు, బి లో ఉన్న వారికి రూ.20 లక్షలు, సి లోని వారికి 13 లక్షలు, డి కేటగిరిలో ఉన్న ప్లేయర్ల కనీస వేలం ధర 9 లక్షల రూపాయలుగా వర్గీకరించారు. ప్లేయర్ల కొనుగోలు నిమిత్తం ఒక్కో ఫ్రాంచైజీ 5 కోట్ల రూపాయల మేర పర్స్ కలిగి ఉంటుంది. బెంగాల్ వారియర్జ్, బెంగుళూరు బుల్స్, దబాంగ్ ఢిల్లీ కెసి, గుజరాత్ జెయింట్స్, హర్యానా స్టీలర్స్, జైపూర్ పింక్ పాంథర్స్, పాట్నా పైరేట్స్, పుణేరి పల్టన్, తమిళ తైలవులు, తెలుగు టైటాన్స్, యు ముంబా, యుపి యోధా ఫ్రాంచైజీలు ఈ వేలంలో పాల్గొంటున్నాయి. కాగా 2014 నుండి ఇప్పటి వరకూ జరిగిన 11 సీజన్లలో 8 వేర్వేరు జట్లు టైటిల్స్ గెలుపొందాయి. ఈ నేపథ్యంలో ప్రతీ జట్టూ టైటిల్ కోసం పోరాడుతునే ఉంది.

# ఆర్‌బిఐ వద్ద 879.59 టన్నుల బంగారం

**న్యూఢిల్లీ, మే 17:** భారతదేశంలో పెట్టుబడి పరంగా బంగారానికి చాలా ప్రాముఖ్యత ఉంది. బంగారం వందల సంవత్సరాలుగా దాని విలువ, ప్రాముఖ్యతను నిలుపుకుంది. దీనిని ఆభరణాలుగా మాత్రమే కాకుండా పారిశ్రామిక అవసరాలకు కూడా ఉపయోగిస్తారు. భారతదేశంలోని చాలా మంది ఆర్థిక సలహాదారులు ప్రజలు తమ ఆస్తులలో కొంత బంగారం రూపంలో ఉంచుకోవాలని సలహా ఇస్తుంటారు. భారతదేశ కేంద్ర బ్యాంకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవలి సంవత్సరాలలో బంగారం కొనుగోళ్లను పెంచింది. 2021 నుండి ఇప్పటి వరకు, ఆర్‌బిఐ తన ఫారెక్స్ నిల్వలలో బంగారం వాటాను 25 పెంచింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కేంద్ర బ్యాంకులు కూడా బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయి. గత 3 సంవత్సరాలలో కేంద్ర బ్యాంకులు తమ నిల్వలకు 1,000 టన్నులకు పైగా బంగారాన్ని జోడించాయి. 2024లోనే ఆర్బీఐ 57.5 టన్నుల బంగారాన్ని కొనుగోలుచేసింది. మార్చి 2025 నాటికి ఆర్‌బిఐ వద్ద మొత్తం 879.59టన్నుల బంగారం ఉంది. అందులో 511.99 టన్నులు భారత దేశంలో, మిగిలినవి ఇంగ్లాండ్, ఇతర ప్రదేశాలలో భద్రంగా ఉంది. ఆర్బీఐ డేటా ప్రకారం.. భారతదేశ విదేశీ మారక నిల్వలలో (డాలర్లలో) బంగారం వాటా మార్చి 2021లో 5.87గా ఉంది. ఇది మార్చి 2025లో 11.7కి పెరిగింది. కేవలం నాలుగు సంవత్సరాలలో బంగారు ఆస్తులలో



ఆర్బీఐ పెట్టుబడి రెట్టింపు అయింది. మే 9 నాటికి ఆర్బీఐ విదేశీ మారక నిల్వలు 690 బిలియన్లు, అందులో బంగారం విలువ 86 బిలియన్లు. దీని అర్థం భారతదేశ విదేశీ మారక నిల్వలలో దాదాపు 12.46 బంగారంలో ఉన్నాయి.

# యుఎస్‌కు భారత్ జీరో టారిఫ్ ఆఫర్: ట్రంప్

**న్యూఢిల్లీ, మే 17:** జీరో టారిఫ్‌ల విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రస్తావించారు. అమెరికా నుంచి దిగుమతి చేసు కొనే చాలారకాల వస్తువులపై భారత్ జీరో టారిఫ్‌లను ఆఫర్ చేసిందని మరోసారి పునరుద్ఘాటిం చారు. భారత్‌అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్న సమయంలో ట్రంప్ నుంచి పదేపదే ఈ వ్యాఖ్యలు రావడం ప్రాధాన్యం సంతరించు కుంటున్నాయి. భారత్‌ను లక్ష్యంగా చేసుకొని మాట్లాడారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటి అని మరోమారు వ్యాఖ్యానించారు. తమ దేశం నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై సుంకాల్ని 100 శాతం తగ్గించడానికి భారత్ అంగీకరించిందన్నా రు. ఇక భారత్‌తో వాణిజ్య ఒప్పందం గురించి తొందరలేదని.. తమతో ఒప్పందం కుదుర్చుకొనేందుకు అందరూ ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ఇదిలా ఉండగా ఇప్పటికే ట్రంప్ వ్యాఖ్యలపై జైశంకర్ స్పందిం చారు. రెండు దేశాల మధ్య చర్చలు జరుగుతున్నాయి. అవి సంక్లిష్ట చర్చలు. ప్రతి అంశంపై నిర్ణయం తీసుకునేవరకు అవి కొనసాగుతూనే ఉంటాయి.



వాణిజ్య ఒప్పందం పరస్పరం ప్రయోజనకరంగా ఉండాలి. అది జరిగే వరకు దాని గురించి ప్రకటన చేయడం తొందర పాటే అవుతుం ది అని ట్రంప్ ప్రస్తావన లేకుండా మంత్రి మాట్లాడిన విషయం తెలిసిందే.

# వాణిజ్యం

# తగ్గనున్న రెపో రేట్లు..!

**న్యూఢిల్లీ, మే 17:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి రెపో రేటులో పెద్ద కోతను పరిశీలిస్తోంది. ఈ సంవత్సరం జూన్ నుండి దీపావళి వరకు రిజర్వ్ బ్యాంక్ మూడు ద్రవ్య విధాన కమిటీ సమావేశాలు జరగనున్నాయి, ఈ తరుణంలో రెపో రేటును తగ్గించవచ్చు. ఈ కోత 0.50 నుండి 0.75 శాతం వరకు ఉండవచ్చని నివేదికలలో పేర్కొన్నాయి. రెపో రేటులో ఇంత తగ్గింపు ఉంటే సామాన్యులకు పెద్ద రిలీఫ్ లభిస్తుంది. మీడియా నివేదికల ప్రకారం ఆర్‌బిఐ ద్రవ్యవిధాన కమిటీ వచ్చే సమావేశం జూన్ 46 వరకు జరగనుంది, ఈ సమావేశం లో సామాన్యులకు ఉపశమనం కలిగించడానికి పెద్ద నిర్ణయాలు తీసుకోవచ్చు అలాగే రెపో రేటును దాదాపు 0.25 తగ్గించవచ్చు. దీని తరువాత ఆగస్టు 5 నుండి 7 వరకు లేదా సెప్టెంబర్ 29 నుండి అక్టోబర్ 1 వరకు జరిగే సమావేశంలో 0.25 శాతం నుండి 0.50 శాతం వరకు కోత ఉంటుందని భావిస్తున్నా రు. సమాచారం ప్రకారం ఫిబ్రవరి నుండి ఆర్‌బిఐ రెపో రేటును తగ్గించడం ప్రారంభించింది. అప్పటి నుండి రెండు సమావేశాలలో 0.50 కోత వచ్చింది. ఈకారణంగా రెపో రేటు 6కి తగ్గింది. ఈసారి దీపావళికి ముందు సామాన్యులకు పెద్ద ఉపశమనం లభిస్తుందని, ఆర్‌బిఐ రెపో రేటు 0.75 వరకు తగ్గించవచ్చని చెబుతున్నారు. ప్రస్తుతం రెపో రేటు 6 వద్ద ఉంది. దీపావళి నాటికి ఇది 5.25కి తగ్గవచ్చు. సింపుల్‌గా అర్థం చేసుకోవాలంటే రెపోరేటు అంటే ఆర్‌బిఐబ్యాంకులకు రుణాలిచ్చే వడ్డీరేటు, తరువాత బ్యాంకులు కొంత వడ్డీని కలపడం ద్వారా కస్టమర్లకు లైన్స్ ఇస్తాయి. ఇలాంటి పరిస్థితిలో రెపో రేటు తగ్గితే మీ లోన్ కూడా తగ్గుతుంది ఇంకా మీ హోమ్‌లోన్ అండ్ కారు లోన్ చౌకగా మారుతుంది. ఆర్‌బిఐ సెక్యూరిటీస్ డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ సన్నీ అగర్వాల్ ప్రకారం, అన్ని అంశాలు రేటు తగ్గింపు వైపు చూపిస్తున్నాయి. ఇంకా పరిస్థితులు కూడా సాధారణంగానే ఉంటాయని భావిస్తున్నారు.

# అంబానీ, అదానీలకు కలిసొచ్చిన కాల్పుల విరమణ

**ముంబై, మే 17:** భారత్-పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ తర్వాత, ఆసియాలోని ఇద్దరు ధనవంతులైన వ్యాపారవేత్తలు ముఖేష్ అంబానీ, గౌతమ్ అదానీల అదృష్టం మారిపోయినట్లు కనిపిస్తోంది. ప్రత్యేకత ఏమిటంటే ముఖేష్ అంబానీ రూ.100 బిలియన్లు లేదా అంతకంటే ఎక్కువ సంపద కలిగిన బిలియనీర్ల గుంపులో చేరారు. మరోవైపు ప్రపంచంలోని టాప్ 20 ధనవంతుల జాబితాలో గౌతమ్ అదానీ చోటు దక్కించుకున్నారు. బ్లూమ్‌బెర్గ్ డేటాను పరిశీలిస్తే, ఆసియాలోని అత్యంత ధనవంతుడైన వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ నికర విలువ 5 రోజుల్లో 6 బిలియన్ డాలర్లు పెరిగింది. ఆసియాలో రెండవ అత్యంత ధనవంతుడైన వ్యాపార వేత్త గౌతమ్ అదానీ నికర విలువ 9.2 బిలియన్లు పెరిగింది. ముఖేష్ అంబానీ మొత్తం నికర విలువ మే 9న 99 బిలియన్లు కాగా, మే 16న అది 105 బిలియన్లకు పెరిగింది. అంటే 6 బిలియన్లకు పైగా అంటే రూ.51 వేల కోట్లకు పైగా పెరిగింది. గౌతమ్‌అదానీ నికర విలువ మే 9న 74.4బిలియన్లు కాగా, మే 16న అది83.6 బిలియన్లకు పెరిగింది. అంటే గౌతమ్ అదానీనికరవిలువ 9.2 బిలియన్లు అంటే దాదాపు రూ.79 వేల కోట్లు పెరిగింది.

# రాబడుల్లో పెద్ద కంపెనీలతో పతంజలి పోటీ!

**ముంబై, మే 17:** భారతీయ ఎఫ్‌ఎంసిజి కంపెనీ పతంజలి ఫుడ్స్ ఆదాయం, లాభం నిరంతరం పెరుగుతోంది. బాబా రామ్‌దేవ్ కంపెనీ ప్రపంచంలోని పెద్ద నీలీదిబి కంపెనీలతో పోటీ పడటానికి ఇదే కారణం. నాల్గవ త్రైమాసిక లాభం, ఆదాయంలో పెరుగుదల: గత ఆర్థిక సంవత్సరం జనవరి మార్చి త్రైమాసికంలో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ నికర లాభం స్వతంత్ర ప్రాతిపదికన 74 శాతం పెరిగి రూ.358.53 కోట్లకు చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరం 2023-24 ఇదే త్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.206.31 కోట్లుగా ఉంది. మరోవైపు పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ గురువారం స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు ఒక ప్రకటనలో తన మొత్తం ఆదాయం 202324 ఇదే త్రైమాసికంలో రూ.8,348.02 కోట్ల నుండి రూ.9,744.73 కోట్లకు చేరుకుందని తెలిపింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ లాభం అపారమైన పెరుగుదల ఉంది. గణాంకాలను పరిశీలిస్తే, కంపెనీ నికర లాభం రూ.1,301.34 కోట్లకు పెరిగింది. ఇది 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.765.15 కోట్లు. ఇక కంపెనీ మొత్తం



గణాంకాలను పరిశీలిస్తే, కంపెనీ లాభంలో 74 శాతం పెరుగుదల కనిపించింది. కాగా కంపెనీ ఆదాయం కూడా పెరిగింది. ప్రత్యేకత ఏమిటంటే కంపెనీ నాల్గవ త్రైమాసికానికి సంబంధించిన గణాంకాలను మాత్రమే విడుదల చేయలేదు. మొత్తం ఆర్థిక సంవత్సరం డేటాను కూడా విడుదల చేసింది. దీనిలో పెరుగుదల కనిపించింది. అంతకుముందు కంపెనీ షేర్లు దాదాపు ఒకటిన్నర శాతం పెరిగాయి. పతంజలి ఫుడ్స్ నుండి త్రైమాసిక ఫలితాల్లో ఎలాంటి గణాంకాలు వచ్చాయో తెలుసుకుందాం. నాల్గవ త్రైమాసికంలో ఆదాయం 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.34,289.40 కోట్లకు పెరిగింది. ఇది 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.31,961.62 కోట్లు. గురువారం స్టాక్ మార్కెట్లో పతంజలి షేర్లలో పెరుగుదల కనిపించింది. కంపెనీ స్టాక్ 1.41 శాతం లాభంతో రూ.1811.35 వద్ద ముగిసింది. అంటే ఒక్కో షేరుకు రూ.25.20. కంపెనీ షేరు రోజు గరిష్ట స్థాయి రూ.1824 కి చేరుకుంది. అయితే కంపెనీ షేరు రూ.1795.95 వద్ద ప్రారంభమైంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps